Vol. I
No. 2

26th February, 1964
(Wednesday)
7th Phalgun, 1885 S E

ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

CONTENTS

		Pages.
Oral Answers to Questions	..	55
Written Answer to Question	..	87
Statement of Dr N Sanjiva Reddy, Chief Minister, regarding his resignation of Chief Ministership	..	88
Announcement		
re : The Arrest and Release of Twelve Members of the Assembly.	.	119
Obituary— Condolence Resolution		
re : The Demise of Dr. R Atchyutaramaiah	..	120
Business of the House	..	124
General Discussion on the Annual Financial Statement (Budget) for the year 1964—65	..	124-157

PRINTED BY DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH, AT GOVERNMENT TELUGU PRESS, AMIRPET, HYDERABAD-16.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Twenty ninth day of the Third Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 26th February, 1964

THE HOUSE MET AT HALF PAST EIGHT OF THE CLOCK.

(Mr Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

RESERVATION OF GRAZING LANDS

743—

* 2385 Q —*Sri Ramachandra Rao Deshpande [Put by Sri P Rajagopala Naidu (Tavanampalle)]* —Will the hon Minister for Revenue be pleased to state

(*a*) whether the Government is aware of the fact that due to the recent orders of the Government cancelling compulsory reservation of 10% of the total cultivable lands of a village for the purposes of grazing of the cattle of the village, the poorer section of the cultivators are unable to maintain their cattle and agricultural Bullocks, and

(*b*) if so, do the Government propose to revise its policy and restore the previous position ?

The Minister for Revenue (Sri N Ramachandra Reddy) —

(*a*) No such difficulty was reported by any of the Collectors in Telangana area so far

(*b*) Dose not arise

శ్రీ ఎ వెంకటేశ్వరరావు (నరసంపేట) — తెలంగాణా రీజినల్ కమిటీ ఒక రెజల్యూషన్ ద్వారా 10% ను 5% కు తగ్గించాలని కోరింది ప్రభుత్వంవారు accept చేస్తారా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి — లేదు

శ్రీ పి రాజగోపాలనాయుడు — ఈ విధంగా ప్రశ్నించిన భూమి ఒకటే ఇదివరకే కొందరు రైతులు, వ్యవసాయ కూలీలు ఆక్రమించుకొని ఉన్నారనే విషయం ప్రభుత్వానికి తెలుసునా? ఆక్రమించుకుంటే వారి పట్టాలు ఇస్తారా?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి — ఆక్రమించుకుంటే encroachments అవుతాయి

శ్రీ పి సుందరయ్య (గన్నవరం) — రెండు సంవత్సరాలనాడు ఈ విషయం గురించి మంత్రిగారి దృష్టికి తెచ్చినప్పుడు - అప్పుడు సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగాను రంగారెడ్డిగారు రెవెన్యూ మంత్రిగాను ఉన్నారు - ఒంటెలను సాగు చేస్తున్న గైరాన్ భూమి తక్కువగా ఉన్న పట్టాలు వారికి ఇవ్వడానికి ఆలోచిస్తామని, అదేరీతిగా 10% కాకుండా 5% ఉంచడానికి పరిశీలిస్తామని ప్రభుత్వం తరఫున చెప్పడం జరిగింది దానిని గురించి ప్రభుత్వం ఎంతవరకు పరిశీలన చేసినదో చెబుతారా?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి — రీజియనల్ కమిటీవారుకూడా 10% నుంచి 5% కు తగ్గించాలని సిఫార్సు చేసారు ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని పరిశీలన చేసినతరువాతనే పశువులు వగైరా ఉంటాయి కాబట్టి 10% ఉంటేనే బాగుంటుందని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నారు

శ్రీ పి సుందరయ్య — ఆంధ్రప్రాంతంలో ఆ రకంగా లేనప్పుడు

మిస్టర్ స్పీకర్ — సభ్యులు ఇక్కడ న్యూస్ పేపర్లు చదవరాదు

శ్రీ పి సుందరయ్య — ఆంధ్ర ప్రాంతంలో 10% ఉండనవసరం లేదు అటువంటపుడు తెలంగాణా ప్రాంతంలో ఈ రీతిగా ఎందుకు ఉండాలి? రెండు సంవత్సరాలనాడు ముఖ్యమంత్రిగారు సూచించిన ప్రకారం - దాదాపు అంగీకరించారు, క్యాబినెట్‌లో పెట్టాలని అన్నారు - ఇది న్యాయమైన కోరిక అని అంగీకరించడం జరిగినప్పుడు దానినుండి వెనుకకు పోవాలని ఎందుకు అనుకుంటున్నారు?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి — ప్రభుత్వం అన్నీ పరిశీలన చేసినతరువాతనే నిర్ణయానికి వచ్చారు తగ్గిస్తే ఇబ్బందులు వస్తాయని దృష్టిలో ఉంచుకొనే నిర్ణయం చేసారు

శ్రీ పి సుందరయ్య — పశువులమేత ప్రధానమా, పేద ప్రజలకు తిండి గింజలు ప్రధానమా - ప్రభుత్వ దృష్టిలో ఏది ప్రధానము?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి — ఏది ప్రధానమో నేను చెప్పవలసిన అగత్యం కనిపించడం లేదు కాని పశువులుకూడా సక్రమంగా ఉంటేనే ప్రజలకైనా సక్రమమైన భోజనం దొరకడానికి అవకాశం ఉంటుంది

శ్రీ కె యల్ నరసింహారావు (యల్లందు) — 10% నుంచి 5% తగ్గించాలని రీజియనల్ కమిటీ unanimousగా తీర్మానం చేసినది ప్రభుత్వం

దానిని reject చేసినదని అంటున్నారు దానిని గవర్నరు opinion కు పంపారా? పంపితే గవర్నరుగారి అభిప్రాయం ఏమిటి ?

శ్రీ ఎన్ రామచంద్రా రెడ్డి —10 % ను తగ్గించడానికి ఇదివరకే అవకాశం ఉంది ఒక తేదీకంటే పూర్వంనుంచి సేద్యంలో ఉంటే assign చేయవచ్చును Wet cultivation ఎరుపులున్నా చేయవచ్చును దానిని అనుసరించే మనవి చేస్తున్నాను

శ్రీ పి గున్నయ్య (కొత్తూరు) —ఆంధ్రలో నాలుగైదు సంవత్సరాల నుంచి సాగుచేస్తున్న పెదవారున్నారు శిస్తు కట్టుకుంటున్నారు అటువంటి వారికి తప్పనిసరిగా పట్టాలు ఇవ్వడానికి ఆలోచిస్తారా ?

శ్రీ ఎన్ రామచంద్రా రెడ్డి — Unobjectionable అయితే పట్టాలు తప్పకుండా ఇస్తారు Objectionable అయితేమాత్రం చిక్కులున్నాయి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) — Constitutional provision ప్రకారం రీజియనల్ కమిటీకి, గవర్నమెంటుకు difference వుంటే గవర్నరు దానిపై నిర్ణయం చేయాలి ఆ విధంగా గవర్నరుకు పంపారా, లేదా ?

శ్రీ ఎన్ రామచంద్రా రెడ్డి —I have to verify, Sir

శ్రీ టి కె ఆర్ శర్మ (కర్నూలు) —10 % రిజర్వేషన్ ఉండాలనే నియమం ఆంధ్రలో లేదు తెలంగాణాలో మాత్రం అటువంటి నిబంధన ఎందుకని సుందరయ్యగారు అడిగారు దానికి జవాబు ఇవ్వలేదు రెండు రీజియన్స్‌లోను ఈ విషమైన తేడా ఎందుకు ?

శ్రీ ఎన్ రామచంద్రా రెడ్డి —ఇక్కడ సౌకర్యం ఉండని ప్రభుత్వం భావిస్తోంది దానిని తగ్గిస్తే అసౌకర్యం కలుగుతుందనే ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది

శ్రీ ఎ రామచంద్రా రెడ్డి —(భోనగిరి) 10 % నుంచి 5 % కు తగ్గించడంవల్ల అనేక లాభాలున్నాయి పశుగ్రాసం వస్తుంది రైతు ఈ భూమిలో వ్యవసాయం చేయడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది తిండి గింజలు ఎక్కువగా లభిస్తాయి ఇవన్నీ దృష్టిలో ఉంచుకునే తెలంగాణా రీజియనల్ కమిటీ తీర్మానం చేసినది ఆ విధంగా పట్టాలు ఇవ్వడానికి ఎందుకుపూనుకోవడం లేదు?

శ్రీ ఎన్ రామచంద్రా రెడ్డి —ఇదివరకే మనవి చేసాను ఇప్పుడే ఆంధ్ర ప్రాంతంలో తెలంగాణాలోకంటే హెచ్చుగా జనాభా ఉంది తాత్కాలికంగా గౌరవ సభ్యులకు ఇట్లా కనిపిస్తోందేమో కాని కొన్ని సంవత్సరాల తరువాత ఆంధ్రప్రాంతంలో ఇండ్లువేసుకోడానికికూడా స్థలంలేని పరిస్థితి ఉంది, ఇప్పుడే చెరువుగట్లపైన రైల్వేలైను వెంబడి ఇండ్లువేసుకుంటున్నారు ఇవన్నీ దృష్టిలో ఉంచుకునే దూరదృష్టితో తెలంగాణా విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది

శ్రీ జి బాపనయ్య (నిడుమోలు) — తెలంగాణా ప్రాంతంలో 10% గైరాను ఎన్నిగ్రామాలలో ఉంది? ఏ గ్రామాలలో లేదో అక్కడ సాగులోని భూమిని తీసుకొని గైరాన్‌గా ప్రకటిస్తారా?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి — ఉన్న గ్రామాలలోనైనా లాభంగా ఉన్నపుడు ఉంచడం మంచిదే కదా! లేనిచోట వర్తింపు చేయడం న్యాయమని భావించడంలేదు

శ్రీ జి వెంకన్న (ఉరవకొండ) — మంత్రిగారు సమాధానం చెబుతూ శిస్తులు కట్టే భూమిని పట్టాలకు ఇస్తామన్నారు అందుకు ఎమర్జెన్సీ అడ్డంరాదా?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి — శిస్తుల కట్టకం కాకుండా unobjectionable అయివుండాలని చెప్పానుకదా!

శ్రీ వి శ్రీకృష్ణ (మంగళగిరి) — పశుగ్రాసం కోసం ఉండాలన్నారు పేదవారిపై అంతసానుభూతి ఉంటే, ఎక్కువ భూములున్నవారు ఇందులోనికి రాకుండా prohibition పెట్టి ఆ భూములు పేదవారే ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకునే పద్ధతి పెడతారా?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి — తప్పకుండా చేస్తాము

శ్రీ కె వి నారాయణరెడ్డి (కమలాపూర్) — 10% ప్రకారం తెలంగాణాలో సాగుకు పనికి వచ్చేది ఎంత ఉన్నదో సర్వే చేశారా?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి — లేదు ప్రత్యేకంగా సర్వేలేదు

శ్రీ ఎ సర్వేశ్వరరావు (పలూరు) — ఈ విషయంలో మనుష్యుల గ్రాసానికి పశువులగ్రాసానికి పోటీకనిపిస్తోంది, దానికి Bureau of Economics నుంచి statistics తీసుకుని ఏదో ratio సిద్ధంచేస్తే బాగుంటుందేమో ఆలోచిస్తారా?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి — Ratio fix up చేయడం ఏమీలేదు, దేశం మొత్తంలోని మంచి చెడ్డలను దృష్టిలో పెట్టుకొని చేయవలసి ఉంటుంది పర్సెంటేజి ఎట్లా కేటాయిస్తాం

శ్రీ పి సుందరయ్య — ఈ 10% రిజర్వేషన్ పశువుల కోసమని అన్నారు మధ్యలో ఒక సప్లిమెంటరీకి సమాధానం చెబుతూ ఆంధ్రలో ఇండ్లు కట్టుకోవడానికి స్థలంలేదు, జనాభా పెరుగుతోంది, భవిష్యత్తులో తెలంగాణాలో ఆ ప్రకారం జరుగకుండా చేస్తున్నామన్నారు పరస్పర విరుద్ధమైన ఈ సమాధానం ఎందువల్ల చెప్పవలసివచ్చింది? తెలంగాణాలో అందరికి ఇండ్లువున్నాయని మంత్రిగారి వాదనా? లేనివారిని చూపిస్తే ఇండ్లు సప్లైచేస్తారా?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి — పరస్పర విరుద్ధం ఏమిలేదు, ఉన్న పరిస్థితి చెప్పాను పశువులకు కేటాయించాము ఎమర్జెన్సీ ఏదైనావస్తే ఆలోచించవచ్చు Rigid గా ఉండవలసిన అవసరం లేదు అటువంటి చిక్కువచ్చినపుడుకూడా ఆలోచించడానికి అవకాశం ఉంటుందనే మనవిచేసాను

EVICTION OF HARIJANS FROM THE LANDS IN MAREDUPALLI VILLAGE

74 —

1 53 Q — *Sri Vavilala Gopalakrishnayya* —Will the hon Minister for Revenue be pleased to state

(*a*) whether a petition dated 14-7-1962 from Sri Bogula Pochiah and others from Maredupalli, Armoor Taluk Nizamabad District was received relating to the eviction of Harijans from the lands, and

(*b*) if so, what was the action taken so far ?

Sri N Ramachandra Reddy —

(*a*) A petition from Shri Bogula Pochiah and other residents of Maredupalli was received by the Collector of Nizamabad on 15-7-1962 stating that the lands which have been in their possession since 1950 are now being assigned to political sufferers It is not stated in the petition that they are being evicted from the lands

(*b*) The Collector of Nizamabad proposes to hear the parties and dispose of the petition

శ్రీ వ విలాల గోపాలకృష్ణయ్య —ఇదివరకున్న పాలసీ ఎవరైతే ఆక్రమణలో ఉన్నారో ఆ భూమిని ఇంకొకరికి ఇవ్వకూడదని ఉంది ఆ భూమి ఆక్రమణలో ఉందని వారు చెప్పిన దానివల్ల రుజువవుతుంది ఉన్నవారిని కదలించకుండా ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —అది కలెక్టరు పరిశీలనలో ఉంది హియరింగుకి డేటు పెట్టినారు బహుశా కలెక్టరు యివన్నీ దృష్టిలోకి తీసుకున్న తరువాతనే పరిష్కారం చేస్తారు

శ్రీ వి శ్రీకృష్ణ —అధ్యక్షా, ప్రభుత్వానికి రివిన్యూ డిపార్టుమెంటునుంచి వచ్చిన సమాధానంలో పేదల ఆక్రమణ క్రింద ఉన్నదని వచ్చింది ఆలస్యానికి కారణం ఏమిటి? వెంటనే పట్టాలుయిచ్చి రాజకియ బాధితులకు యిచ్చిన అసైనుమెంటును రద్దుచేయవచ్చుకదా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —అది కలెక్టరు పరిశీలనలో ఉంది Collector is the authority for sanctioning అహశీల్దారు రికమెండేషను వేరు విధముగా చేసినారు కనుక అపీలు వచ్చినది దానికి హియరింగు తేదీ పెట్టినారు ఆ రోజున సాక్ష్యం, రికార్డు చూసిన తరువాత న్యాయంగా పరిష్కారం చేస్తారు

శ్రీ ఎ రామచంద్రారెడ్డి —14-7-62 తేదీనుంచి అనగా 18 మాసాల క్రితం పెట్టిన అపీలు విచారించడానికి కలెక్టరు ఏమి చేస్తున్నట్లు ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —జాప్యం జరిగితే జరిగి ఉండవచ్చు త్వరితగతిని చేయించడానికి ఉత్తరువులు యిస్తాము

శ్రీ ఎం పిచ్చయ్య (పాయకరావుపేట) —రాజకీయ బాధితులు భూముల కోసం దరఖాస్తులు పెట్టుకోగా వారికి భూములు మంజూరు

చేసేటప్పుడు ఏ పరిస్థితులలోనూ కూడా సాగుదారుల క్రింద ఉన్న భూములను రాజకీయ బాధితులకు కేటాయించకూడదని ఒకవేళ పోతే [illegible] గా పెట్టుకొని ఆక్రమణలో లేని భూములను మాత్రమే రాజకీయ బాధితులకు ఇవ్వ ఒట్లు ఉత్తరువులను జారీ చేస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి — ఇప్పుడు [illegible] అవసరం [illegible] ఇదివరకే ఆ ఉత్తరువులు ఉన్నాయి

శ్రీ పి. రాజగోపాలనాయుడు — ఆ భూములు రాజకీయ బాధితులకు ఎప్పుడు చేశారా ? ఎప్పుడు చేశారు ? [illegible] హరిజనుల [illegible] ఆ భూములున్నవని కలెక్టరుకు తెలియదా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి — [illegible] ప్రయోజనం [illegible] అది తప్పుగా [illegible] అది కలెక్టరు పరిశీలనలో ఉంది

శ్రీ ఎన్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం) — అధ్యక్షా, Ban issue [illegible] 1962 నవంబరులో ఎవరైతే సాగు చేస్తున్నారో వారిని మాత్రం [illegible] తొలగించకుండా ఉండవలసినది ఇప్పుడు సాగుదారులను తొలగించి రాజకీయ బాధితులకు ఇవ్వవలెనని instructions ఇచ్చినారా? ఇవ్వకపోతే [illegible] ఉండగా సాగుదారులను తొలగించి రాజకీయ బాధితులకు ఇవ్వడం ఎట్లా సంభవించింది ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి — సంభవించలేదు [illegible] చేశారు ఎవిక్షను జరుగలేదు ఎవిక్షను చేస్తారని అప్లికేషను పెట్టుకొన్నప్పుడు అది పరిశీలనలో ఉంది

INCLUSION OF WASTE LAND IN THE RESERVE FOREST

745—

* 1895 Q.—*Sri P Bapiah (Tiruvur)* —Will the hon. Minister for Revenue be pleased to state

(*a*) whether the Government are aware of the fact that an extent of 53 acres 87 cents of waste (Gayali) land bearing Survey No 398 (for which the Revenue assessment has been paid, in Thummagudem village, Thiruvur taluk, Krishna District, has been merged in the Forest by the Forest Demarcation Authorities , and

(*b*) whether the Government will be pleased to consider to assign the said land to the Harijans of that village for the purpose of collective farming ?

Sri N Ramachandra Reddy —

(*a*) It has been reported that R S No 398 of Thummagudem village, has been included in Reserve Forest by the Forest Demarcation Authorities But as this R S No stands classified in the account as assessed waste, there is no question of its merger in the forest.

The Collector has been requested to examine the matter in consultation with the Forest authorities

(b) In view of the general ban on assignment of lands the land in question cannot be assigned for the present

శ్రీ పి జాంపయ్య — సెటిల్మెంటులో రిజర్వు ఫారెస్టు క్రింద తీసుకున్నారు తరువాత దానిలోకి హరిజనులను వెళ్లనీయడంలేదు ఇదివరకు ఏ హరిజనులయితే స్వాధీనం చేసుకున్నారో 'బి' ఫారం క్రింద వ్యవసాయం చేసుకుంటున్నారో వారికి యిచ్చిననాడు సమిష్టి వ్యవసాయం క్రింద తీసుకొని రావడానికి ఎందుకు ఆలోచించకూడదు?

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి — కలెక్టరుకు వ్రాసినాము assessed waste గా ఉంది కనుక ఫారెస్టులో చేర్చడానికి వీలులేదు డిస్ట్రిక్టు ఫారెస్టు అథారిటీస్‌ను కన్సల్టుచేసి assign చేయడానికి పరిశీలనచేయవలసినదిగా ఉత్తరువులు చేయబడ్డాయి ప్రస్తుతం హరిజనుల స్వాధీనంలో లేదు 1371, 1372, 1373 ఫసలీలలో అనగా మూడు సంవత్సరాలనుంచి కొంత భూమి అయిదుగురు వ్యక్తుల స్వాధీనంలో ఉన్నట్లు సమాచారం ఉంది

శ్రీ పి వెంకటరెడ్డి (ఉదయగిరి) — నెల్లూరుజిల్లాలో కనిగిరి, ఉదయగిరి మొదలగు చోట్ల ఓవరు ఎస్టేట్లకు సంబంధించిన గ్రామాలలో కొంతకాల సంవత్సరాల నుంచి సాగుచేస్తున్న అనాధీన భూములు ఫారెస్టులో కలిసిపోయాయి కొన్ని వేల ఎకరాల రైతులు యిబ్బందిపడుతున్నారు ఆ భూములను ఫారెస్టునుంచి విడగొట్టడానికి ప్రయత్నంచేస్తారా ?

Mr Speaker —Please put a separate question

శ్రీ వి శ్రీకృష్ణ — మంత్రిగారి సమాధానంలో మొదట assignment కి అభ్యంతరాలు ఉన్నాయి కనుక చేయరన్నారు రెండవ ప్రశ్నలో assignment కి ఆలోచించవలసినదిగా కలెక్టరుకు ఉత్తరువులు పంపినట్లు చెప్పారు రెండింటిలో ఏది యదార్థం ?

శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి — ఇప్పుడు వేరే యితరుల స్వాధీనంలో ఉన్నాయి రివిన్యూ అకౌంట్సులో assessed waste అని ఉంది డిస్ట్రిక్టు ఫారెస్టు అథారిటీస్ ఫారెస్టులో కలుపుకొన్నారు అకౌంట్సులో ఉన్నప్రకారం డిస్ట్రిక్టు ఫారెస్టు అథారిటీస్‌ను కన్సల్టుచేసి ఫారెస్టునుంచి తీసివేసి assessed waste గా ఉంచితేనే దానిని assign చేయడానికి అవకాశం ఉంటుంది కాబట్టి పరిశీలించవలసినదిగా చెప్పాము

శ్రీ వి విశ్వేశ్వరరావు (మైలవరం) — అది assessed waste అని మంత్రిగారు ఒప్పుకున్నారు మూడు ఫసలీలనుంచి అయిదుగురి స్వాధీనంలో ఉందన్నారు లోగడ ఎవరిస్వాధీనంలో ఆ భూమి ఉన్నదో వారి స్వాధీనం చేయడానికి పూనుకుంటారా ?

శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి — లోగడ అంటే ఎప్పుడు ?

శ్రీ వి. విశ్వేశ్వరరావు — ఆ ఐదుమంది ఫ్యామిలీలో అయిదుగురి స్వాధీనంలో కొంతభూమి ఉందని చెప్పారు మంత్రిగారు. వారికైనా వారికే భూమిని restore చేసే ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి — Assignment కి ఇచ్చినప్పుడు ఈ అయిదుమంది eligible అవునా కాదా అని చూడవలసి వుంటుంది. వారు పెద్దపట్టాదారులైతే evict చేసి భూమిలేనివారికి యివ్వవలసి ఉంటుంది. వారే eligible అయితే యివ్వడం జరుగుతుంది.

శ్రీ పి. గున్నయ్య — అధ్యక్షా, ఈ ప్రశ్న హరిజనులకోసమని తయారైనది. కాని పూజ్యులైన మంత్రిగారు హరిజనులు కాని వారు దున్నుతున్నారన్నారు. అందుచేత ఆ 53 ఎకరాలభూమిని హరిజనులకు తిరిగి యివ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి — అదే మనవిచేశాను. శ్రీ విశ్వేశ్వరరావుగారి ప్రశ్నకు సమాధానం చెబుతూ అయిదుగురి ఆక్యుపేషన్‌లో కొంత భూమిమాత్రం ఉంది. వారు eligible అయితే యివ్వడం జరుగుతుంది. Unoccupied భూమి హరిజనులకు యివ్వడానికి అభ్యంతరం లేదు. తప్పకుండా యివ్వడం జరుగుతుంది.

శ్రీ సి. బాలిరెడ్డి (పులివెండ్ల) — ఆ భూమి వ్యవసాయానికి పనికి వస్తుందా? ఇండ్లు కట్టుకోడానికి పనికివస్తుందా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి — అయిదుగురి స్వాధీనంలో ఉంది. వ్యవసాయం చేస్తున్నారని సమాచారం ఉంది. కనుక వ్యవసాయం చేస్తున్నారనుకోవచ్చు.

శ్రీ ఎస్. వేమయ్య — అధ్యక్షా, రివిన్యూ లెక్కలలో assessed wasteగా ఉంది. అంటే రివిన్యూ డిపార్టుమెంటు కంట్రోలులో ఉంటుంది. కాని ఫారెస్టు డిపార్టుమెంటుకి సంబంధం లేదు. ఫారెస్టు పోరంబోకు అయితేనే ఫారెస్టు డిపార్టుమెంటు పిక్చరులోకి రావాలి. ఫారెస్టు డిపార్టుమెంటుకి రివిన్యూ డిపార్టుమెంటుకి పరస్పర విరుద్ధం ఎందుకు సంభవించింది? రివిన్యూ డిపార్టుమెంటువారే నేరుగా యివ్వవచ్చునుకదా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి — వారు స్వాధీనం చేసుకొన్నారు. కనుక వారి కన్సల్టేషను అవసరం ఉంటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — రివిన్యూ డిపార్టుమెంటుక్రింద ఉన్న దానిని ఫారెస్టు డిపార్టుమెంటువారు స్వాధీనపరచుకున్నందుకు వారిపై క్రిమినల్ కేసు పెట్టారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి — సర్వేనంబరు 399 రిజర్వుఫారెస్టుగా ఉంది. దాని ప్రక్కనే సర్వే నంబరు 369 భూమి ఉన్నది. Boundaries సక్రమంగా లేకపోతే ఆ విధముగా జరిగియుండవచ్చు. దానిని సరిచేసుకోడానికి అవకాశం ఉంది.

శ్రీ జి సి వెంకన్న — Unassessed waste land ను ఫారెస్టులోకి తీసుకోవటం ఆపడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి — జనరలుగా భూములన్నిటినీ ఫారెస్టులోకి తీసుకోవాలని ప్రయత్నంచేయడంలేదు ఎక్కడయినా అవసరమైతే, gaps ఉంటే, రిజర్వు ఫారెస్టుకి తప్పకుండా అవసరమైతే తీసుకుంటారు కాని మొత్తం తీసుకోవడం అనే ప్రశ్న ఉద్భవించదు

ISSUE OF PATTAS TO LANDS UNDER KRISHNA BARRAGE

746—

*1555 Q—*Sri M Pitchiah* —Will the hon Minister for Revenue be pleased to state

the extent of the land and the number of persons to whom pattas have been issued for the land under Krishna Barrage by charging market rate from October, 1962 to the end of July, 1963?

Sri N Ramachandra Reddy —Nil

శ్రీ ఎం పిచ్చయ్య — కృష్ణాబారేజి భూములను నామినలు మార్కెట్టు రేటుకి సాగుదార్లకు యిస్తారని ప్రకటించి సంవత్సరంనరకాలమైనది వేల ఎకరాల సంఖ్యలో ఉన్న ఆ భూములను ఈ రోజువరకు ఒకరికి కూడా పట్టా యివ్వలేదు అంటే ప్రభుత్వానికి అసలు భూములను సాగుదారులకు యివ్వడానికి యిష్టం ఉన్నదా లేదా? లేకపోతే ప్రకటనలు చేస్తూ ప్రభుత్వం కొన్నాళ్లు బ్రతుకవచ్చునని, ప్రజలను మభ్యపెట్టడానికి ప్రకటించారా ఆ విషయం స్పష్టంగా చెబుతారా?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి,—స్పష్టంగానే ఉన్నది జి ఓ మభ్య పెట్ట వలసిన అవసరం లేదు ఈ మధ్య రెండు వారాల క్రితం కలెక్టర్లకు వ్రాసి పంపించడం జరిగింది జాప్యం లేకుండా త్వరగా చర్యలు గైకొనవలసినదని ఉత్తరువులు జారీచేయబడ్డాయి

శ్రీ పి రాజగోపాలనాయుడు — అధ్యక్షా, కృష్ణా బారేజి క్రింద పట్టాలు ఇవ్వతగిన భూమి ఎంత వుంది? ఇంతవరకు సాగుచేస్తున్నవారు ఎంత మంది వున్నారు?

Sri N Ramachandra Reddy — Separate question may be put, sir

శ్రీ జి బాపనయ్య — అధ్యక్షా, 1962 అక్టోబరు తరువాత పట్టాలు ఇవ్వలేదని చెప్పారు అంతకుముందు ఏమైన ఇచ్చారా? ఇచ్చివుంటే ఎంత మందికి ఇచ్చారు?

Sri N Ramachandra Reddy —I have got that information but I have not got it at present If the hon Member desires, I will place it on the Table of the House

శ్రీ వి విశ్వేశ్వరరావు —1962 తరువాత ఇవ్వలేదని చెప్పారు అంతకు ముందు ఇచ్చే process లో వుండగా ఎందుకు ఆగిపోయింది శలవిస్తారా?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి —General ban వచ్చిన తరువాత ఆపు చేయబడినదని మనవిచేశాను

శ్రీ ఎం. పిచ్చయ్య —అధ్యక్ష మహాశయా, పట్టాలు ఇచ్చే విషయము కలెక్టర్లకు వ్రాశామని అన్నారు కలెక్టర్లకు, హెడ్క్వార్టర్లకు ఉన్న work ని దృష్టిలో పెట్టుకొన్నపుడు ఈ distribution కావి పని కాని చరిత్ర చేర్చిన పారము అందువల్ల 1, 2 సంవత్సరాల టైము ను పెట్టి ప్రత్యేక సిబ్బంది ద్వారా distribute చేయడానికి ఆలోచన చేస్తారా?

Sri N Ramachandra Reddy —I have no objection to put a target date

ASSIGNMENT OF LANDS TO POLITICAL SUFFERERS IN VAIVAKA VILLAGE

747—

*1745 Q —*Sri Pet Bapaiah* —Will the hon Minister for Revenue be pleased to state

(*a*) the number of political sufferers to whom land has been assigned in Vaivaka Village, Kaikalur Taluk, Krishna District,

(*b*) the number of them carrying on cultivation in those lands at present, and

(*c*) whether there is any proposal before the Government to allot lands elsewhere, to such of the political sufferers whose lands are submerged due to the canal constructed recently in the said village?

Sri N Ramachandra Reddy —

(*a*) 160 Political Sufferers, were assigned lands covering an extent of Ac 620-96 cents in Vaivaka Village of Kaikalur Taluk.

(*b*) Only 12 Political Sufferers, are reported to have been carrying on cultivation in those lands, and most of the remaining have sold away the lands assigned to them

(*c*) No

శ్రీ పేట బాపయ్య —అధ్యక్షా, (సి)కి జవాబు తెలుపుతూ లేదని చెప్పారు 1952 లో రాజకీయ బాధితులకు భూములు ఇవ్వబడినవి అక్కడున్న భూములకు నీరు సప్లయి చేయడానికి డ్రైనేజ్ ఛానల్ అని ఒక ఛానల్ ను త్రవ్వారు ఆ ఛానల్ క్రింద కొంతమంది రాజకీయ బాధితుల భూములు మునిగిపోయినవి. వారికి వేరేచోట భూములకు పట్టాలు యిప్పించవలసినదిగా కలెక్టరు దగ్గర, తహశీలుదారుదగ్గర దరఖాస్తులు పెట్టుకొన్నప్పటికి వీరి మొర ఆలకించలేదు అందువల్ల ఇటువంటివారికి ఇంకొకచోట ఇవ్వడానికి ఆర్డరు జారీచేస్తారా?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి —వారి భూములు తీసుకొన్నట్లయితే cash compensation అయినా ఇవ్వవచ్చు లేక ఎక్కడైన భూములు లభ్యమైతే భూములు యివ్వవచ్చు

(a) whether it is a fact that the Government of Andhra Pradesh allotted altogether one crore of Rupees to the Pochampad Project in the current year ,

(b) whether it is a fact that the Government incurred an expenditure of Rs 1 25 crores for this Project last year ,

(c) whether it is also a fact that the Government of India have not yet accorded technical clearance to the Pochampad Project, though the foundation stone was laid by the Prime Minister , and

(d) if so, the reasons therefor and the steps taken by the Government to get the technical clearance?

The Minister for Public Works (Sri A C Subba Reddy) —

(a) Yes, Sir

(b) No, Sir

(c) Yes, Sir

(d) Certain comments were made by the Central Water and Power Commission on the modified Pochampad Project estimate They have been replied to in January 1964 The technical clearance for the Project is awaited from the Government of India

శ్రీ ఎ సర్వేశ్వరరావు —కేంద్రంవారు సూచించిన మార్పులు లేక కామెంట్స్ ఏమిటో వివరిస్తారా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —పెద్దకాలువ ఎందుకు, చిన్న కాలువ త్రవ్వ కూడదా అని

శ్రీ ఎ రామచంద్రారెడ్డి —గత సంవత్సరము, అంతకు పూర్వము కోటి 50 లక్షల రూపాయలు శాంక్షన్ అయ్యాయి కాని టెక్నికల్ శాంక్షన్, ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ దొరకకపోవటం వల్ల మాన్యుయల్ లేబర్‌తోనే పనులు చేయించటం జరుగుతున్నది మెషినరి కొనటానికి వీలులేకుండా వుంది అందు వల్ల డబ్బు లాప్స్ అయినదని తెలుస్తున్నది అది వాస్తవమా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —డబ్బు లాప్స్ కాలేదు

శ్రీ వి సత్యనారాయణ —కేంద్రప్రభుత్వం పంపిన సూచనపై మన ప్రభుత్వం యొక్క ఉద్దేశం ఏమిటి ? వారు చెప్పిన దానిని ఆమోదించారా లేక మన ఉద్దేశం తెలిపారా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —అది ఆలోచనలో వుంది వెడల్పు అంతే వుండాలని మన చీఫ్ ఇంజనీర్స్ చెప్పారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —టెక్నికల్ శాంక్షన్ వచ్చిందని పత్రికలలో చూశాము మంత్రిగారు రాలేదని చెబుతున్నారు టెక్నికల్ శాంక్షన్ ఇచ్చారా లేదా యివ్వకుండానే పని ప్రారంభించామా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —టెక్నికల్ శాంక్షన్ ఇవ్వలేదని చెప్పాను దానిలో సందేహంలేదు.

శ్రీ ఎ సర్వేశ్వరరావు —రాష్ట్ర ఇంజనీర్లు పెద్ద కాలువ కావాలని కేంద్ర ఇంజనీర్లు చిన్న కాలువకావాలని అంటున్నారుకదా, ఎవరి ప్రకారం నడుస్తుంది ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —ఇద్దరు కలసి సంప్రదించుకొన్న తరువాత ఎవరి మాట ప్రకారం నడుస్తుందో ఆలోచిద్దాము

శ్రీ కె వి నారాయణరెడ్డి —కాలువ పెద్దది వద్దని కేంద్ర ప్రభుత్వం వారు అన్నారా సి డబ్లియు పి సి వారు అన్నారా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —టెక్నికల్‌గా చెప్పింది సి డబ్లియు పి సి వారు సి డబ్లియు పి సి అంటే కేంద్ర ప్రభుత్వమే

శ్రీ యం రాంగోపాలరెడ్డి (మైదారం) —కావలసిన సిబ్బందిని యివ్వవలసిందని ఎన్నిసార్లు అడిగినా ప్రభుత్వం శాంక్షన్ చేయని మాట నిజమా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —శాంక్షన్ చేసింది 13 లక్షలు ఈ లక్షలు సిబ్బంది కోసం ఖర్చు పెట్టమంటే నాకు అభ్యంతరంలేదు

AREAS TO BE SUBMERGED IN ADILABAD AND NIZAMABAD UNDER POCHAMPAD

753—

* 1388 Q—*Sri P Narsa Reddy (Nirmal)* — Will the hon Minister for Public Works be pleased to state

(*a*) the villages which are likely to be submerged in Nizamabad and Adilabad Districts under Pochampad Project ,

(*b*) whether the Government propose to award compensation and alternative sites for them well in advance , and

(*c*) if so, the steps that have been taken in this regard ?

Sri A C Subba Reddy —

(*a*) A statement showing the names of the villages which are likely to be submerged is laid on the Table of the House

(*b*) Yes, Sir.

(*c*) A detailed programme to carry out rehabilitation work is being drawn up

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE

Sl No	Villages which come under complete submersion		Villages which come under partial submersion		Villages whose Sivars will be affected
	I NIZAMABAD DISTRICT ARMOUR TALUK				
1	Ratnapur	1	Nallure	1	Mupkal
2	Sangam	2	Nikalpur	2	Nagapur
3	Jalalpur	3	Siddapur	3	Amdalapad
4	Keshapur	4	Talleda	4	Murumpalli
5	Kottur			5	Khanapur
6	Birdipur			6	Soanpet
7	Srirampur				
8	Kushtapur				
9	Muthpalli				
10.	Magdi				
11	Ganga Sharam				
12	Gadepalli				
13.	Nurkude				
14	Sirpuram				
15	Annaram				
16.	Dungashram				
17.	Nikalpur (only main village)				
18	Kumanapalli				
19	Vanil				
20	Badgon				
21	Kondur				
22	Umre				
	NIZAMABAD TALUK				
1.	Naleswar	1	Tungri	1	Bamola
	Total 23 villages		Total 5 villages		Total 7 villages
	II ADILABAD DISTRICT NIRMAL TALUK				
1.	Pochampad	1	Donger goan	1	Gundarpalli
2	Lolum	2	Sanvargoan	2	Posethyalli
3	Bohparam			3	Gadchanda
4	Yelmal			4	Chakpalli
5	Sidhankunta			5	Manmulta
6	Mujga				
7	Potpalli				
8	Mallapur				

(1)	(2)	(3)	(4)
9	Duba Sangan		
10.	Sangvi		
11	Khanjar		
12	Banaspalli		
13	Kottur		
14	Kandla Buzurg (Ratnapur)		
15	Samudrapalli		
16	Kandli Khurd (Raipur)		
17	Tamburni		
18	Narsapur		
19	Rajura		
20	Bhamni		
21	Pipri		
22	Ghorsara		
23	Morram (Lahu'a)		
24	Lingarpalli		
25	Angila Buzurg		
26	Panchguda		
27	Watoli		
28	Potpalli Buzurg		
29	Yadadur		
	MADHOL TALUK		
1	Kankapur		1 Kowtha
2	Addulapur		
3	Ashta		
4	Bhadrusara		
5	Surili		
	Total 34 villages	To al 2 villages	Total 6 villages

శ్రీ పి నర్సారెడ్డి —ఆల్టర్నేటివ్ సైట్స్ ఏర్పాటు చేసి కాంపెన్సేషన్ ఎమౌంట్ వెకేట్ చేయకవుందే ఇచ్చే ఏర్పాటు చెస్తారా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —కాంపెన్సేషన్ ఎమౌంట్ వెకేట్ చేయక ముందే ఇస్తారు ఆల్టర్నేటివ్ సైట్స్ ఎక్కడ వున్నాయి అనే విషయాలు ఆలోచించాలి

శ్రీ ఎస్ వేమయ్య —ఎన్ని families affect అవుతాయి? Rehabilitation కు ఎంత డబ్బు అవుతుందని forecast చేయబడుతున్నది ?

Sri A C Subba Reddy —Separate question, sir.

STOPPAGE OF WORK IN RIGHT CANAL OF N S DAM

754—

* 2365 Q —*Sri Vavilala Gopalakrishnayya* —Will the hon Minister for Public Works be pleased to state

(*a*) whether the work in Blocks 9 & 10 of the Right Side Canal of Nagarjunasagar Project was stopped or slowed down recently, and

(*b*) if so, why?

Sri A C Subba Reddy —

(*a*) The work in Blocks 9 & 10 of Nagarjunasagar Right Canal was not stopped, but it was slowed down recently

(*b*) The existing funds for the Nagarjunasagar Project during the III Five Year Plan period, are not adequate to meet the complete expenditure for the works in Blocks 8, 9 & 10 of the Nagarjunasagar Right Canal, and it has therefore been proposed to concentrate the available funds in the execution of the Canal and distributaries from the head works upto Block No 7 so as to take the best advantage in realising early benefits

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —8, 9, 10 లో పదిని ఎగ్జిక్యూట్ చేస్తున్నారు 8, 9 వదిలివేయబడినందువల్ల కంటిన్యూటి దెబ్బతింటుందని ప్రభుత్వం గమనించిందా?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —10 లో మేసన్రి వర్క్సు కొన్ని కట్టాలి అది ఇప్పటినుంచి చేస్తే కాని 8, 9 అయ్యేలోపున పూర్తి కాదని చేస్తున్నారు

శ్రీ వి విశ్వేశ్వరరావు —స్లో డౌన్ అయిన మాట నిజమేనని మంత్రి గారు అన్నారు గత మూడు నెలలలో నాగార్జునసాగర్‌కు ఎంత కేటాయించారు ఎంత ఖర్చు పెట్టారు?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —ఎది కోట్లు కేటాయించబడింది తరువాత ఇంకో కోటి కేటాయించబడింది ఇటీవల కేంద్రప్రభుత్వం 50 లక్షలు ఇచ్చింది రాష్ట్రప్రభుత్వం 50 లక్షలు ఇచ్చింది నిన్ననో, మొన్ననో పత్రికలలో చూసి వుంటారు, కేంద్రప్రభుత్వం 1 79 కోట్లు అదనంగా ఇచ్చారు

శ్రీ వి సత్యనారాయణ —డబ్బు కొరత వల్ల ఈ ప్రాజెక్టు పని చాల నెమ్మదిగా నడుస్తోందనే అభిప్రాయం అందరకూ వుంది మంత్రిగారి కృషి వల్ల కేంద్రప్రభుత్వం దీనిని జాతీయ ప్రాజెక్టుగా తీసుకొంటుందనే వార్త ప్రెస్‌లో వచ్చింది ఆ ప్రయత్నం ఎంతవరకు సఫలీకృతం అవుతున్నది?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి — ప్రయత్నం చేస్తున్నాము, ఎంతవరకు సఫలీకృతం అవుతుందో చెప్పలేము

శ్రీ ఎన్ సంజీవరెడ్డి —కేంద్రప్రభుత్వం తీసుకొన్నా నాలుగవ ప్రణాళికలో కాని ఈ ప్లానులో తీసుకోవటం జరుగదు. ఈ సంవత్సరం అదనంగా మొత్తం 2 79 కోట్లు ఇచ్చాము కేంద్రప్రభుత్వం 50 లక్షలు, రాష్ట్రప్రభుత్వం

50 లక్షలు గాక కేంద్రప్రభుత్వం మరో 1 79 కోట్లు ఇవ్వాలని నిర్ణయం తీసికొన్నది వచ్చే రెండు సంవత్సరాలలో కేంద్రప్రభుత్వం కంప్లీట్‌గా తీసుకొంటుందనే ఆశ తక్కువగా వున్నా ఔట్ సైడ్ ది ప్లాన్ అదనంగా కొంత డబ్బు ఇస్తే అప్పుడు నాల్గవ ప్లానులో తీసుకొన్నా సరిపోతుంది రాష్ట్రప్రభుత్వం సంతోషిస్తుంది

శ్రీ వి శ్రీకృష్ణ —నాగార్జునసాగర్ ఫస్ట్ స్టేజ్ యొక్క ఖర్చు 91 నుండి 137 కోట్లకు పెరిగిందని కేంద్రమంత్రి కె ఎల్ రావుగారు చెప్పారు ఇంకా పోయిన కొద్దీ పెరిగే అవకాశం వుందేమో పరిశీలన చేశారా? ఎప్పటికి పూర్తి అవుతుందో అవన్నీ ఆలోచించారా?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —డబ్బు త్వరగా వస్తే త్వరగా పూర్తి అవుతుంది డిలే అయిన కొద్దీ ఎక్కువ ఖర్చు అవుతుంది కాస్ట్ ఆఫ్ సిమెంట్, కాస్ట్ ఆఫ్ లేబర్, ఇవన్నీ ఎక్కువ అవుతాయి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —పదవ బ్లాకులో మేసన్రి వర్కు మాత్రమే చేస్తున్నట్లు మంత్రిగారు చెప్పారు మట్టి పని కూడాం బాగానే చేస్తున్నారు కాలువలు త్రవ్వుతున్నారు 8, 9 వ బ్లాకుల్లో ఏమీ పని చేయటం లేదు దానికి పోలిటికల్ రీజన్స్ వున్నాయా?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —పోలిటికల్ రీజన్స్ ఏమీ లేవు అంతా మన ప్రజలే కాని సుంపు ఇది చేయవిదే అక్కడకు పోవటానికి వీలులేదుకదా

శ్రీ ఎస్ వేమయ్య —అధ్యక్షా స్లో డౌన్ అయిందనేమో ఒప్పుకున్నారు మరి డెడ్ స్లో డౌన్ చేసినట్లైనా, లేకపోతే అక్కడ ఉన్నటువంటి స్టాఫ్ అంతాకూడా ఈ వర్కు లేకపోయినందువల్ల వృధాగా ఉంటారుకదా? వాళ్లను ఏ విధముగా 'ఉపయోగించుకొంటున్నారో' మంత్రిగారు ఏమైనా తెలియజేస్తారా?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —వర్కు స్లో డౌన్ అయినది నిజమే ఆ స్టాఫ్ 10 కోట్లు ఖర్చుపెడుతున్నాము దానికి కావాలి 15 కోట్లు ఖర్చు పెట్టినా ఇంతకు ఇంకో రెండు కోట్లు జాస్తి ఖర్చు పెట్టినా ఆ స్టాఫే సరిపోతుంది, అందువల్ల 10 కోట్లకు అక్కడ జాస్తి స్టాఫ్ ఏమీ పెట్టలేదు

శ్రీ వి శ్రీకృష్ణ —ఇప్పుడు ఈ పెరగడంలో ముఖ్యమైన 'కారణాలలో మామూలుగా లేబర్ ఛార్జెస్' ఇవన్నీ పెరిగినాయన్నారు వాటికన్నా ప్రధానమైనది మనకు interest charges పెరగడం ఒకటిని మనము మొత్తము ఎస్టాబ్లిష్‌మెంటును స్టాఫ్ అంతను పెట్టిన తర్వాత 12 నెలలు పని మామూలుగా సాగటానికి సరిపోయినటువంటి ఫండ్సు లేకపోవడంవల్ల ఊరికే స్టాఫ్‌మీద ఓవర్ హెడ్ ఛార్జెస్ ఎక్కువ అవుతున్నాయని, అందులో ఆభాగం ఎక్కువ భాగం అనేది పరిశీలించి ఏమైనా దానిని గురించి ప్రభుత్వం ఆలోచిస్తుదాండి? ఫండ్సు ఎక్కువ చేయడమో లేక సరియైన పద్ధతిలో దానిని చేయడమో

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి — ఫండ్సు ఎక్కువ ఇవ్వాలనేనండి 10 కోట్లకు పైన ప్రొవిన్సియల్ గవర్నమెంటు అలాట్ చేయడానికి వీలు లేదండి అందువల్ల

interest charges అన్నీ పెట్టుకోవలసినదే Interest Charges కూడా మొట్ట మొదట ఎస్టిమేట్ వేసేటప్పుడుకూడ ఇవన్నీ కాలిక్యులేట్‌చేసి వేస్తారు, వేయ కుండాపోరు అయినా దానివల్ల లేట్ అయిన దానివల్ల ఎస్టిమేట్స్ చాల పెర గడం తటస్థించినది ఒకటి, రెండు సంవత్సరాల లోపల లేబర్ కాని, సిమెంటు కాని ఇవన్నీ డబుల్‌గా అయిపోయినాయి కాబట్టి జాస్తి అయినది

శ్రీ వి విశ్వేశ్వరరావు —మంత్రిగారు సెలవిస్తూ ఈ సంవత్సరం అదనంగా 279 కోర్సు వచ్చినదని చెప్పారు 3 50 కోట్లు interest క్రింద అడ్జెస్టు చేయడంవల్ల 10 కోట్లలో 3 5 కోట్లు interest క్రింద కావడంవల్ల-దానిమీద ఖర్చుపెట్టవలసిన 10 కోట్లు రాలేదని చెప్పేవని, తక్కువని చెప్పేవని చెప్పుకోవడం జరుగుతున్నది అది కూడ పత్రికలలో పడింది ఇది యదార్థమేనాండి ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —Interest కు దీనికి సంబంధంలేదండి 10 కోట్ల రూపాయల ప్రతి సంవత్సరం మనం ఖర్చు పెట్టాలనుకున్నది ఖర్చు పెడుతూనే ఉన్నాము దానితో interest తగ్గించి 7 కోట్లో 6 కోట్లో ఖర్చు పెట్టు కొంటున్నారు అనుకోవడం పొరపాటు 10 కోట్లు అవుతూనే ఉన్నాయి ప్రతి సంవత్సరమూ అయ్యేటటువంటి interest ఇప్పుడు పే చేయలేము, ఇప్పుడు పే చేయడానికి వీలులేదు, ఇంకా నీళ్లుమాకు స్వాధీనంకాలేదు, ఇంకా కాలువలోకి రాలేదు అనేటటువంటి వేరే వాదము క్రింద ప్రభుత్వం దగ్గర ఉన్నది రెవిజన్ ఆఫ్ ఎస్టిమేట్స్‌కూడ 91 కోర్సు 139 కోర్సు అండ్ ఆడ్ అయినది సిమెంటు, రివిజన్ ఆఫ్ ఎస్టిమేట్స్, లేబర్ ఛార్జెస్, నేనది తమకు బడ్జెట్ స్పీచ్‌లో చెప్పాను

అధ్యక్షా, ఇంకొక స్మాల్ ఇన్‌ఫర్‌మేషన్ 50 లక్షలు సెంట్రల్ గవర్న మెంట్ ఇచ్చారని చెప్పాము ఒక 50 లక్షలు స్టేటు ఫైనాన్సెస్ నుంచి రావాలని అనుకున్నాము, ఇంకా ఇతర ప్రాజెక్టులకు పెట్టినటు వంటిది దీనికి అవసరం వస్తుందేమోనని, బహుశః అది అవసరం రాకపోవచ్చు ఎందుకంటే 1 79 ఇప్పుడు అదనంగా వచ్చింది 50 వచ్చింది అంటే ఏమిటన్న మాట ? 2 3 క్రోర్సు ఎక్స్ట్రా, ఓవర్ అండ్ ఎబవ్ 10 క్రోర్సు వచ్చినది కాబట్టి స్టేటుకు ఇస్తామన్నటువంటి 50 లక్షలు దీనికి ఉపయోగపడవలసిన అవసరం ఉండ దేమో అని ఆలోచనకూడ ఉన్నది

Inclusion of Markapur in I Phase of N S Project

755—

*2186 Q —*Sri P Subbaiah* (*Put by Sri A Venkateswara Rao*) —Will the hon Minister for Public Works be pleased to state

(*a*) whether Markapur Taluk is included in the first phase of Nagarjunasagar Project, and

(*b*) when the first phase is going to be completed?

Sri A C Subba Reddy —

(*a*) Yes, Sir

(*b*) The First Phase of the Project is expected to be completed by 1970-71 on the basis of the present yearly outlay on the Project.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఫస్ట్ ఫేజ్ అన్నారు అది ఎంత వరకు పోతుందని అనుకొంటున్నారండి? ఆ ఏరియా ఎంతవరకు పోతుందండి? ఇప్పుడు కాలవ ఎంతవరకు త్రవ్వుతున్నారు?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి — ఫస్ట్ ఫేజ్ అంటే నెల్లూరు జిల్లాలో దర్శి తాలూకావరకు పోతుందండి

Technical Training Centre at Nagarjunasagar

756—

*1627 Q — *Sri P Rajagopal Naidu* — Will the hon Minister for Public Works be pleased to state

(*a*) the number of students undergoing training during the year 1963-64 in the Technical Training Centre of the Nagarjunasagar Project, and

(*b*) the number of trainees who came on deputation from other States ?

Sri A C Subba Reddy —

(*a*) 60 (sixty) (*b*) 11 (Eleven)

శ్రీ కె వి నారాయణరెడ్డి — దీనిలో మనరాష్ట్రంనుండి ఎందరు ఉన్నారో చెప్పగలరా?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి — బయటనుండి ఉండేవాళ్లు 11 అంటే 60 లో కొదమఅంతా మన రాష్ట్రంనుండేనండి

Ayacut under Bandar Canal

757—

643 Q —*Sri Peta Bapayya* — Will the hon Minister for Public Works be pleased to state

(*a*) the extent of permanent ayacut under the Bandar Canal (East bank canal) in Krishna Delta ,

(*b*) the extent of ayacut under cultivation through the pumping schemes from the said canal, and

(*c*) the reasons for not letting out the water except in the month of August for the cultivation through the pumping scheme ?

Sri A C Subba Reddy —

(*a*) The ultimate ayacut fixed under K E B canal including G.M.F and Krishna Barrage schemes is 1,25,500 acres

(*b*) 502 68 acres

(*c*) The ayacut under the pumping installations is being treated on a par with the ayacut under G M F Schemes and water is supplied from 15th of July or after 80% of the regular ayacut is transplanted whichever is later and upto 15th November The reason for not allowing water to pumping installations earlier is with a view to ensure that transplantation in permanent ayacut is not affected

శ్రీ పేట బాపయ్య —అధ్యక్షా, ఊడ్పులు ఆలశ్యం అయినకొద్ది పంట తగ్గుతుందనే విషయం మంత్రిగారికికూడ తెలుసును అటువంటప్పుడు కృష్ణలో నిండుగా పుష్కలంగా నీరు ఉండి, కాలువలకు పుష్కలంగా నీరు వదలు తున్నపుడు ఈ కొద్ది ఆయకట్టు కలిగినటువంటి ఈ పంపింగు స్కీమ్స్ క్రింద ఉన్నటువంటి భూములకు కూడాను మొట్టమొదటనే నీరు ఇచ్చినంతమాత్రంచేత తతిమ్మా ఆయకట్టుకు ఏమి దెబ్బతగులుతుందండి అటువంటి దెబ్బ తగలదు అటువంటప్పుడు దీనికికూడ ఇవ్వడానికి మంత్రిగారు ఆలోచిస్తారా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —ఆలోచించాము ఆలోచించె ఈ ఉత్తర్వులు చేసినాము కొనవుండే రైతులకు తెలుస్తుంది ఈ పంపింగ్ స్కీమ్స్ దెబ్బ వెంటనే ఆ కొనకుపోయే నీరు అక్కడ ఉండే వ్యవసాయం సాంగంగా జరుగునంతవరకు ఈ పంపింగ్ స్కీమ్స్‌కు water allow చేయడం మంచిదికాదు, శ్రేయస్సుకాదు అని నా అభిప్రాయం

RESERVOIR ACROSS SUDDAVAGU

758—

* 457 (4848) Q —*Sri P Subbaiah* (*Put by Sri A Venkateswara Rao*) —Will the hon Minister for Public Works be pleased to state

(a) at what stage the forming of a Reservoir across Suddavagu near Akkapalem, Markapur taluk, Kurnool district stands ,

(b) is the scheme a very remunerative , and

(c) if so, why its execution was postponed ?

Sri A C Subba Reddy —

(a) Administrative sanction has been accorded to the scheme

(b) It is expected to yield a return of 2 3%

(c) It will be taken up for execution shortly

THERMAL STATION AT PALVANCHA

759—

* 1540 Q —*Sri P Satyanarayana* (*Palavancha*) — Will the hon. Minister for Public Works be pleased to state

(a) whether a time schedule has been drawn for the various phases of work of Thermal Station at Palvancha ,

(b) whether the plant will be commissioned by the end of 31st March, 1966 as originally planned , and

(c) what is the amount spent on this project so far ?

Sri A C Subba Reddy —

The matter relates to the Andhra Pradesh State Electricity Board As ascertained from them the reply is as follows

(a) Yes, Sir

(b) The first unit will be commissioned by 31—3—1966 and the second unit in June, 1966

(c) Rs 73 lakhs till the end of January 1964.

SUPPLY OF ELECTRICITY TO WELLS IN KOLANUPAKA VILLAGE

760—

* 216 (3389) Q —*Sri A Ramachandra Reddy* — Will the hon Minister for Public Works be pleased to state

(*a*) whether it is a fact that applications have been sent by the ryots of Kolanupaka Village in Bhongir taluk, Nalgonda District during 1962 to the Divisional Engineer, Irrigation and Power, Warangal district for the supply of electricity for 17 additional wells, and

(*b*) if so, the action taken thereon ?

Sri A C. Subba Reddy —

(*a*) Yes

(*b*) The scheme did not work out to be remunerative

శ్రీ ఎ రామచంద్రారెడ్డి —అధ్యక్షా, ఆ గ్రామములో వంద బావులకు సాంక్షను అయిపోయింది ప్రక్కనే ఉన్నటువంటి ఈ 17 బావులకు అదనముగా అప్లికేషన్సు దాదాపు 8 మాసములక్రిందట పెట్టారు 100 బావులకు రెమ్యునరేటివ్ అవడం ఎట్లా, ఈ 17 బావులకు కాకపోవడం ఎట్లా అండి ? ఇంతవరకు అక్కడ వందబావులకు శాంక్షను అయినది, మోటార్లు నడుస్తున్నాయి 17 బావులకు అదనముగా ఇస్తే మొత్తంగ్రామానికి ఇవ్వడంజరుగుతుంది

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —ఇది కొత్త రూల్ వచ్చింది, 12 పర్సంటు అనేది దానిక్రింద రెమ్యునరేటివ్ కాలేదండి అందువల్ల ఇవ్వలేదు.

శ్రీ పి రాజగోపాలనాయుడు — ఈ 12 పర్సంటు 10 పర్సంటు అయినా చేస్తారాండి ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —చేయడానికి వీలు లేదండి

శ్రీ జి సి వెంకన్న —మంత్రిగారు ఎప్పుడూ రెమ్యునరేటివ్ కాదని చెబుతూ ఉంటారు కరువుప్రాంతాలకు ఈ రెమ్యునరేటివ్ క్వశ్చన్ తీసివేయడానికి ప్రయత్నంచేస్తారా ?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి —వీలులేదండి, డిస్క్రిమినేషన్ అవుతుంది

LICENCES FOR TOURING CINEMAS IN VILLAGES

761—

* 2194 Q —*Sri V Ramaswamy Reddy* (*Punganur*) — Will the hon Minister for Home be pleased to state

(*a*) whether the Government propose to give powers to the Samithis and Zilla Parishads to grant licences to the touring cinemas in villages, and

(*b*) whether the Government are also aware of the fact that lot of inconveniences and delays are being caused every year in the grant of licences due to the present system ?

The Minister for Home (Sri Mir Ahmed Ali Khan) —

(*a*) The answer is in the negative

(*b*) The answer is in the negative

Sri A Vasudeva Rao (Nuzvinagar) — When panchayats are expected to get the major revenues from the touring cinemas, I do not see the reason why the licencing system is not handed over to the samithis and zilla parishads ?

Sri Mir Ahmed Ali Khan — The Collectors are empowered to give licences and there is no complaint about any delays Therefore, the Government do not see any necessity to give those powers to samithis and zilla parishads

Sri A Sarveswara Rao — These touring cinemas have naturally galleries, and we know what happened to the gallery for the Russian Circus at Hyderabad the other day, it collapsed simply because of the indifference of the engineers, so, who will look to the condition of the galleries in the touring cinemas in the mofussil areas before giving licences ?

Sri Mir Ahmed Ali Khan — The Collectors after satisfying themselves will give licences to the touring cinemas

Mr Speaker — The question is, what precautions are taken for the fit condition of the galleries of touring cinemas in the mofussil areas before giving licences ?

Sri Mir Ahmed Ali Khan —The Government have appointed a Committee to further examine the present rules They will be considered by the Government The rules are under examination now

శ్రీ జె వెంగళరావు (వేమ్సూరు) —సినిమాలలో గ్యాలరీలు ఉండవు అనే విషయం మంత్రిగారికి తెలుసునా ?

(No answer)

GRAPE CULTIVATION IN CHITTOOR DISTRICT

762—

*1568 Q —*Sri P. Rajagopal Naidu* — Will the hon Minister for Agriculture be pleased to state

(*a*) the number of acres under grape cultivation in Chittoor District at present, and

(*b*) whether any assistance was given by the Government to the producers of grapes in this District ?

The Minister for Agriculture (Sri A Balarami Reddy) —

(*a*) About 30 acres including the house compounds and back yards

(*b*) Yes, Technical assistance is given by the Agriculture Department

శ్రీ పి రాజగోపాలనాయుడు —ఏయే రకాలు పండిస్తున్నారు అందులో ఏది successful గా వచ్చింది ?

శ్రీ ఎ బలరామిరెడ్డి —ఒకటి బెంగుళూరు variety, ఇంకొకటి అనబి షాహి, ఈ రెండు రకాలు అక్కడ వేశారు ఈ రెండు బాగా వచ్చినట్లు కాగితాలవల్ల తెలుస్తున్నది

శ్రీ వి విశ్వేశ్వరరావు —హైదరాబాదు సిటీలో అనబిషాహి ద్రాక్షతోటలకు కొంత subsidy ఇస్తుంది అదేవిధంగా చిత్తూరు జిల్లాలోకూడా ఇవ్వడానికి పూనుకుంటారా ?

శ్రీ ఎ బలరామిరెడ్డి —అది హైదరాబాదులోని సూర్యాపేట నిమిత్తం అయిఉన్నది కాని చిత్తూరు జిల్లాలోకూడా అలాంటి కార్యక్రమాలు అదే మాదిరిగా స్కీము ఒకటి ప్రవేశపెట్టి దానికి ఎక్కువగా ప్రోత్సహించే అక్కడ కూడా దీనిని popularise చేయాలనేది ఉద్దేశంలో ఉన్నది కాని అది ఇంకా మంజూరు కాలేదు

శ్రీ ఎం పిచ్చయ్య —మన రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్ని ఎకరాలు ద్రాక్ష తోటలు ఉన్నాయో చెప్పగలరా ?

శ్రీ ఎ బలరామిరెడ్డి —ఇది separate question కాని మన హైదరాబాదులోనే కొన్ని వేల ఎకరాలు ఉన్నట్లు లెక్కలవల్ల తెలుస్తున్నది

శ్రీ ఎస్ వేమయ్య —ఈ assistance దానికి ఎన్ని రూపాయలని ఉన్నవి తరువాత ఆయా తాలూకాలకు పెద్ద రైతులకు ప్రత్యేకంగా grants గాని subsidies గాని ఇస్తున్నారా?

శ్రీ ఎ బలరామిరెడ్డి —ఇది ఎకరాలపైన ఇవ్వడం లేదు. చిన్న growers కు అంటే two vines వేసుకొన్న వాళ్లకు 20 రూ లు ఇస్తున్నారు పెద్దపెద్ద తోటలు వేసుకొన్న వారికి 250 మొదలు 500 రూ వరకు subsidies ఇస్తున్నాము

శ్రీ ఎ రాజగోపాల నాయుడు —ఈ grapes ఉత్పత్తి చేయడంలో, రాష్ట్రంలో ఇంకా ఎక్కడెక్కడ అవకాశాలు ఉన్నాయి, soil conditions, climatic conditions బట్టి అనే విషయం పరిశీలన జరిగిందా?

శ్రీ ఎ బలరామిరెడ్డి —రాజేంద్రనగర్‌లో ఒక Research station ఉన్నదండి అక్కడ ప్రత్యేకంగా ఈ అనబిషాను గురించి research చేస్తున్నారు soil condition గురించి, వాటికి వచ్చే వ్యాధులు గురించి

శ్రీ వి శ్రీకృష్ణ —రాష్ట్రంలో ఎక్కడైనా, జిల్లాలలోగాని ఎక్కడైనా సరే, ఈ grape growing కు soil conditions గాని climatic conditions గాని అనుకూలంగా ఉన్నాయని, ఎక్కడెక్కడ grow చేయడానికి అవకాశాలు ఉన్నాయని పరిశీలించారా?

శ్రీ ఎ బలరామిరెడ్డి—రాజేంద్రనగర్‌లో ఒక Research station ఉన్నది వాళ్లు అక్కడ పరిశోధన చెస్తున్నారు ఆయా జిల్లాలలో ఎక్కడైన గాని రైతులు కావాలంటే అక్కడ వారికి technical assistance ఇవ్వడానికి ఇక్కడ training పొందినవారిని అక్కడికి పంపుతున్నాము, వారు కోరినట్లయితే

శ్రీ ఎ వెంకటేశ్వరరావు—grape cultivation కు ఒక ఎకరాకు ఎంత cost అవుతుందండి! ప్రభుత్వము 20 రూ లు ఇస్తామని చెపుతున్నారు

శ్రీ ఎ బలరామిరెడ్డి—అది ఎకరాకు 20 రూపాయలు అని కాదండి Two vines ఉండే వాళ్లకు 20 రూ లు subsidy ఇస్తున్నామని చెప్పాను పెద్దపెద్ద తోటలు వేసుకొన్నవారికి 250-500 వరకు ఇస్తున్నాము మరి cost of cultivation అంటే, ఎకరాకు 5 వేలు 6 వేలు, 7 వేలు వరకు అవుతుంది, ఆ రైతును బట్టి, ఆ పొలాన్నిబట్టి, ప్రదేశాన్ని బట్టి ఉంటుంది

శ్రీ ఎం పిచ్చయ్య — మన రాష్ట్రంలో పండేటటువంటి ద్రాక్ష విదేశాలకు ఎగుమతి ఏమైనా చేయబడుతుందా? దానివల్ల వచ్చేటటువంటి విదేశ మారక ద్రవ్యం ఎంత ఉంటుంది?

శ్రీ ఎ బలరామిరెడ్డి — విదేశాలకు పంపించడానికి చాలా ఇబ్బందులు ఉన్నాయి దానిని విమానాలలోనే పంపించవలసి యుంటుంది గాని రైళ్లలో పంపించడానికి వీలులేదు కనుక Indian Air Lines Corporation వారితో సంప్రదించినాము Air International వారికి కూడా వ్రాసినాము దీనిని విదేశాలకు పంపించడానికి కొన్ని concessions ఇవ్వమని వ్రాసినాము కాని అదంతా ఇంకా పరిశీలనలో ఉన్నది ప్రస్తుతము ఒక నిర్ణయము ఏమీ తీసుకొన్నట్లు చెప్పలేను

శ్రీ వి సత్యనారాయణ — రాజేంద్రనగర్‌లో research జరుగుతున్నది, అక్కడ soil conditions గురించి వగైరా research చేస్తున్నారని చెప్పుతున్నారు కాని ఈ research కంటె ప్రధానంగా ఇప్పుడు West Godavari లో చింతలపూడిలో ఈ అనబిషాహిని వేయడానికి ప్రయత్నం చేశారు ఈ సంవత్సరం చాలా successful గా crop కాసింది వారు assistance కోసం, స్థలాల కోసం ప్రభుత్వాన్ని అడుగుతూ ఉంటె, వారు ఏమీ సమాధానం ఇవ్వడంలేదు కాబట్టి ఆ విధంగా రైతులు స్వంతంగా దానిని develop చెస్తున్నటువంటి వాటికి ప్రభుత్వము సహకారం ఇవ్వడానికి ఆలోచిస్తుందా?

శ్రీ ఎ బలరామిరెడ్డి — అటువంటి కోరిక ప్రభుత్వానికి వచ్చినట్లు information లేదు కాని ఎవరైన progressive రైతులు ముందుకు వస్తే తప్పకుండా వారికి సహాయం ఇస్తుంది అక్కడికి ఉద్యోగస్తులను పంపించి ప్రత్యేకంగా వారికి technical assistance మాత్రం తప్పకుండా ఇస్తుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — గుంటూరు జిల్లాలో, కర్నూలు జిల్లాలో అట్లాగె కొంతవరకు కృషి చేస్తున్నారు గవర్నమెంటు వారికి aid ఏమీ ఇవ్వడం లేదు బొత్తిగా ఏ శ్రద్ధ తీసుకోవడం లేదు. తరువాత ఇక్కడ ఏదో distilleries పెట్టి wines తయారు చేస్తున్నారని అంటున్నారు అది ఏ stage లో ఉన్నదో చెప్పుతారా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి — గుంటూరు జిల్లాలో అంత ఎక్కువగా లేదు కాని కర్నూలు జిల్లాలో చాలా విస్తారంగా తోటలు వేసినట్లు ప్రభుత్వానికి తెలుసు కనుక అక్కడ వారికి ఎక్కువగా సహాయం ఇస్తున్నాము అక్కడ జిల్లాపరిషత్తువారు కూడా దానిని అభివృద్ధి చేయడానికి స్వయంగా కృషి చేస్తున్నారు కాని గుంటూరుజిల్లాలో ఒక్కటిగా ప్రయత్నం జరుగుతున్నది కాని distilleries విషయం గురించి నాకు తెలియదు అది Prohibition Minister గారిని అడిగితే సమాధానం చెప్పుతారు

శ్రీ ఎస్. వేమయ్య — ముఖ్యంగా రాజేంద్రనగర్ లో research ఉన్నదని చెప్పారు కాని రాజేంద్రనగర్ లో ఒకచోటే కాకుండా, mobile van ఏర్పాటుచేసి, రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఏయే ప్రదేశాలలో దాని cultivation కు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయి, ఎక్కడెక్కడ అవకాశం ఉన్నదని తెలుసుకోడానికి mobile van లో ఆయా చోట్లకు వెళ్ళి research చేస్తారా, లేక ఆయాచోట్ల రైతులే, అక్కడ ఉన్న soil ను research కొరకు రాజేంద్రనగర్ కు test చేయడానికి పంపించేటట్లు చేస్తారా, మరి ఏ విధానం అవలంబిస్తారు? ఆ విధంగా ఎక్కడెక్కడ ద్రాక్ష ఎక్కువగా పండించడానికి వీలు అవుతుందో తెలుసుకోడానికి ప్రయత్నంచేస్తారా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి — Mobile van లో వెళ్ళి research చేయడానికి వీలులేదండి అక్కడక్కడ స్థానికంగా చాలా చెట్లు పెంచాలి. ఏయే పరిస్థితులలో ఏవిధంగా వస్తుందో చూడవలసి యుంటుంది. అందువల్ల mobile van లో చేయడం అనేది సాధ్యంకాదు, కాని, అక్కడక్కడ జిల్లాలలో Soil Testing Laboratories ఉన్నాయి వాటిని యింకా హెచ్చుగా పెట్టడానికి ఈ సంవత్సరం ప్రయత్నం చేస్తారు అందువల్ల ఆ Soil Testing Laboratories కి దీనికి సంబంధం లేదు కాని ఆయా జిల్లాలలో ఎక్కడైనా వాటి Technical assistance కావాలంటె, అది ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది

శ్రీ కె. అప్పారావు (కైకలూరు) — ఈ ద్రాక్ష పెంచే విషయంలో ఒకే కేంద్రంకంటె ప్రతిజిల్లాలోను Seeds Research Farms ఉన్నాయిగదా వాటిలో కూడా Technical people ఉంటారు కాబట్టి ప్రతి జిల్లాలోను ఆ farms ఉన్నచోట ఒక centre పెట్టి అక్కడ research చేయించి రైతులను ఆవిధంగా కొంచెం encourage చేయడానికి ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి — మనకు ఉండేటటువంటి Seed Farms అన్నింటిలోను ఇవి పెంచడానికి వీలులేదండి అక్కడివారు వేరే training పొంది

ఉంటారు కాని grape cultivation లో training అయినవాళ్లె దానికి , పోయ వడవలసి యుంటుంది కనుక ప్రతి seed farm లోను ఇది ప్రవేశ పెట్టడానికి వీలుండదు కాని ఇప్పుడు హెచ్చుగా grapes పండించే రైతులకు కూడా ఒక భయము కలుగుతున్నది ఇది విపరీతంగా పెరిగిపోతే, ధరలు పడిపోతాయెమో నని కనుక దీనికి market facilities ఉన్నాయని బాగా తెలుసుకోకుండా, దానికి తగిన ఏర్పాట్లు చెయకుండా రైతులను దీనికి ప్రోత్సహిస్తే, దానివల్ల రైతులకు లాభముకంటె నష్టమే కలుగుతుందనే ఆలోచన ఉన్నది

శ్రీ సి బాలిరెడ్డి — ఈ ద్రాక్ష వర్షపాతము తక్కువగా ఉన్నప్పుడు బాగా పండుతుంది అందువల్ల, కడప, కర్నూలు జిల్లాలలో ఇది ఎక్కువగా పండుతుంది అటువంటి జిల్లాలలో ముఖ్యంగా ఈ 250-500 రూపాయలు సహాయము చేసేదానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ ఎ బలరామిరెడ్డి —ఆ జిల్లాలకు ధనసహాయము ఇస్తామని చెప్పలేదు అక్కడ కావలసిన రైతులకు technical assistana ఇస్తామని చెప్పాము ఇతర జిల్లాలలోకూడా దీనిని propaganda చేయుదానికి ప్రభుత్వము ప్రత్యేకంగా సిబ్బంది ఏర్పాటు చేయడానికి ఆలోచన ఉన్నదని చెప్పాను

NEW RICE MILLS IN THE PUBLIC SECTOR

763—

*2255 Q —*Sri V Visweswara Rao* —Will the hon Minister for Agriculture be pleased to state

(*a*) whether the Government propose to establish any new Rice Mills in the Public Sector in Andhra Pradesh ,

(*b*) if so, the names of the places, and

(*c*) the amount of invesment for the same ?

Sri A Balarami Reddy —

(*a*) No, Sir

(*b*) and (*c*) Do not arise

శ్రీ పి రాజగోపాల నాయుడు — Private rice mills ప్రభుత్వము తీసుకోవోతుందని అన్నారు ఇది వాస్తవమేనా ?

శ్రీ ఎ బలరామిరెడ్డి —లేదండి ఆ విధంగా తీసుకోవాలిఅనేటటువంటి నిర్ణయం ఏమీ లేదు కాని general గా ఆలోచన చేస్తున్నాము ఏ విధంగా చేయాలనేది

శ్రీ వి విశ్వేశ్వరరావు —ప్రభుత్వం నడపకపోయినా ప్రస్తుతం ఉన్న మిల్లును కో ఆపరేటివ్ సెక్టర్ లోకి మార్చి నడిపించుటకు ప్రభుత్వానికి ఆలోచన ఉన్నదా

శ్రీ ఎ బలరామిరెడ్డి —ప్రస్తుతం ప్రయివేటు రంగంలో ఉండే మిల్లును కో ఆపరేటివ్స్‌గా మార్చే ఆలోచనలేదు కో ఆపరేటివ్ సంస్థల క్రింద ఎవరైనా

ముందుకు వస్తే హెచ్చుగా లయిసెన్సులు ఇవ్వడం ధన రూపంలో సహాయం చేయడం అనే కార్యక్రమం ఉన్నది కో ఆపరేటివ్సు ప్రోత్సహించాలనే కార్యక్రమం ఇదివరకే ఉన్నది

శ్రీ వి శ్రీకృష్ణ —ధాన్యానికి రైతుకు కళ్లంలో ఇచ్చే రేటుకు మార్కెట్‌లో అమ్మే బియ్యం ధరకు చాల వ్యత్యాసం ఉన్నది Speculation చాల జాస్తి అయినది రు 25 లు ధాన్యం ధర రు 65, 70 లు బియ్యం ధర ఒక్క మిల్లులోనే ఆ విధంగా ఉంటుంది ఈ Speculation అరికట్టడానికి రూలింగ్ పార్టీ మహాసభలు భువనేశ్వర్‌లో జరిగినప్పుడు, ఆ విషయమై చర్చ జరిగింది ఇప్పుడు రు 160 కోట్లదాకా బ్యాంకులలో ఉన్న పెట్టుబడులు ప్రైవేటు రైస్ మిల్లర్సుకు, వ్యాపారస్థులకు ఇచ్చేకంటె, ప్రభుత్వమే పూనుకొని ఆహార ధాన్యాల విషయమై ప్రభుత్వమే బాధ్యత వహించు పద్ధతి ఆలోచిస్తారా ?

శ్రీ ఎ బలరామిరెడ్డి — రైసు మిల్సు తీసుకొన్నంత మాత్రాన ఆ వ్యాపారం అంతా ప్రభుత్వం చేతుల్లోకి రాదు మన రాష్ట్రంలో 4 వేలపైగా రైస్ మిల్స్ ఉన్నవి వీటన్నిటిని తీసుకుంటే హెచ్చు బాధ్యత ప్రభుత్వంపైన పడుతుంది జనరల్‌గా ఆలోచిస్తున్నాము ఏ విధంగా చేస్తే దీనిని కంట్రోల్ చేయగలం అనే ఉద్దేశంతో ముందుకు పోతున్నాము

ALL INDIA AGRICULTURE SERVICE

764—

*1572 Q —*Sarvasri P Rajagopal Naidu and C D Naidu* — Will the hon Minister for Agriculture be pleased to state

(*a*) whether the Central Government consulted the State Gover-ment regarding the setting up of an All India Agriculture Srevice, and

(*b*) if so, the nature of opinion expressed by the State Government

Sri A Balarami Reddy —

(*a*) Yes, Sir

(*b*) The State Government have accepted the proposal in principle

RETRENCHMENT OF THE OIL ENGINE DRIVERS

765—

Mr Speaker —I am to announce to the House that twelve members of the Andhra Pradesh Legislative Assembly were arrested and released on the dates as follows —

Sl No	Name of the Members	Arrested on	Released on	Section under which arrested
(1)	(2)	(3)	(4)	(5)
1	Sri K L Narasimha Rao	3-2-1964	3-2-1964	Section 341 I P C
2	Sri N P Mohan Rao	3-2-1964 and 4-2-1964	3-2-1964 4-2 1964	Sections 3 & 12 of the Town Nuisance Act.
3	Sri K Raghav	- - and 4-2-1964	2 19 4-2-1964	Sections & of the Town Nuisance Act
4	Sri Uppala Malsoor	3-2-1964	3-2-1964	Sections 3 & 12 of the Town Nuisance Act
5	Sri A Venkateswara Rao	3-2-1964	4-2-1964	Section 290 I P C
6	Sri Y Paddaiah	4-2-1964	4-2-1964	Section 151 Cr P C
7	Sri Kangala Putchayya	7-2-1964	7-2-1964	Section 341 I P C
8	Srimathi K Ananda Devi	12-2-1964	12-2-1964	Section 151 Cr P C
9	Sri C D Naidu	12-2-1964	12-2-1964	Section 151 Cr P C
10	Sri Padala Syamasundera Rao	12-2-1964	12-2-1964	
11	Sri Parasa Satyanarayana	17-2-1964	17-2-1964	Section 151 Cr P C
12	Sri Vanka Satyanarayana	24-2-1964	24-2-1964	Section 151 Cr P C

I was informed immediately of these arrests and releases

శ్రీ కె ఎల్ నరసింహారావు —అధ్యక్షా, మీరు నా విషయంగురించి చెప్పుతూ, నేను ఫిబ్రవరి 3 వ తేది arrest అయినట్లు ఆనాడు సాయంత్రమే నన్ను వదలివేసినట్లు చెప్పినారు కాని ఫిబ్రవరి 4 వ తేదికూడా నన్ను arrest చేయడం, అది court కు inform చేయడంకూడా జరిగింది అట్లాగే పెద్దయ్య, M L A గారినికూడా arrest చేసినట్లు తెలిసింది అయితే ఈ information మన ఆఫీసుకు రాలేదా?

మిస్టర్ స్పీకర్ —నాకు రాలేదు

శ్రీ కె ఎల్ నరసింహారావు —ఫిబ్రవరి 4 వ తేదీనకూడా సెక్షను 341 క్రిందనే చేశారు Court కు F I R పంపించారు Arrest card కూడా పంపించారు మరి అయితే ఆ విషయంలో మేము ఇప్పుడు privilege motion move చేయవలసియుంటుందా, ఏమిటి?

మిస్టర్ స్పీకర్ —నిన్నటివరకు నాకు వచ్చినటువంటి informtion ను నేను చదివాను ఎక్కడెక్కడ ఏయే cases లో arrest చేశారు, ఎవరెవరిని release చేశారు అనేదాన్నిగురించి ఇంతవరకు వచ్చినటువంటి information ను నేను వినిపించాను కనుక అట్లాంటిది ఏదైనా ఉంటె మీరు motion move చేయండి

OBITUARY CONDOLENCE RESOLUTION

re THE DEVNISE OF DR R ATCHYUTARAMAIAH

Mr Speaker —I am to announce to the House the death of Dr R Atchyutaramaiah on 13th December 1963 I request the Leader of the House to move the condolence resolution

Sri K Brahmananda Reddy —With the permission of the Chair, I beg to move •

That this House places on record its deep sense of sorrow at the demise of Dr R Atchyutaramaiah, former Member, Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family

Mr Speaker —Resolution moved.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —అధ్యక్షా, డా॥ అచ్యుత రామయ్యగారు గత అసెంబ్లీలో కొన్ని సంవత్సరములపాటు సభ్యులుగా ఉండినారు తమకు జ్ఞాపకం ఉండవచ్చు స్వర్గీయ రమణయ్యనాయుడుగారు చనిపోయినందున వారి స్థానములో బందరు నియోజకవర్గమునకు వీరిని ఎన్నుకోవడం, మన శాసన సభలో కొన్ని సంవత్సరాలుగా వీరు సభ్యులుగా ఉండడం కూడా తమకు తెలుసు డా॥ అచ్యుత రామయ్యగారు అనేకమైనటువంటి జాతీయోద్యమాలలో పాల్గొని జైలుకు వెళ్ళి, ఇతర కార్యక్రమాలలో కూడా పాల్గొనినటువంటి జాతీయవాది, మంచి పేరు, ప్రతిష్ట, ప్రఖ్యాతి సంపాదించినటువంటి వ్యక్తి ఎంతో సౌమ్యంతో,

ఎంతో నెమ్మదిగా ఉంటూ అందరి హృదయాలను ఆకర్షించినటువంటి పెద్ద మనిషి అని మనవి చేయవలసి యుంటుంది చిన్నతనంలోనే, 52 వ సంవత్సరంలోనే వారు డిసెంబరు 13 వ తారీఖున, దీర్ఘకాలంగా ఆస్పత్రిలో ఉంటూ చనిపోయి నందుకు మనం అంతా విచారిస్తున్నాము దానికి క్రితం రోజే, 70 ఏళ్ల వయస్సు గల వారి తల్లిగారు ఆయనను చూడడం, చూచి ఇంక నా కుమారుడు బ్రతకడేమో అనేటటువంటి నిస్పృహతో ఆమె ఇంటికి వెళ్లి ఆమె చనిపోవడం అనేటటువంటి ఒక దుస్సంఘటన కూడా సంభవించింది ఆయన బహు కుటుంబీకుడు ఎనిమిది మంది కొడుకులు, ఇద్దరు కూతుళ్లు కలిగినటువంటి పెద్ద కుటుంబము పెద్ద బందరు ప్రాంతములో ఎంతో పేరు ప్రతిష్ట సంపాదించాడు కేవలం శాసనసభ్యులుగానే కాదు, జాతీయవాదిగానే కాదు, మరి, Municipal Council కు అధ్యక్షుడుగా ఉండినారు Town Congress Committee లో అధ్యక్షులుగా ఉండినారు దానితోపాటు, వీటన్నింటికంటె ముఖ్యంగా వారు డాక్టరు వృత్తియందు సామాన్య ప్రజానీకానికి, ముఖ్యంగా పేద ప్రజలకు అందుబాటులో ఉండి, ఎప్పుడు ఎవరు పిలిచినప్పటికి వారికి అందుబాటులో ఉంటూ ఎంతో ఘనమైనటువంటి సెవచేసినటువంటి వ్యక్తి అని చెప్పవలసిన అవసరం ఉన్నది ఆయన పోవడం ముఖ్యంగా కృష్ణా జిల్లాకు, కాంగ్రెసు సంస్థకు ఎంతో లోటు అని నేను మనవిచేస్తూ ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ పి సుందరయ్య —అధ్యక్షా, డా॥ అచ్యుత రామయ్యగారు జాతీయ ఉద్యమంలో పాల్గొన్న ఒక ప్రముఖ నాయకుడని అందరూ గుర్తించిన విషయమే వారు వైద్య వృత్తితోబాటు జాతీయ ఉద్యమరంగంలో దిగి, తరువాత శాసన సభలో ప్రవేశించడం జరిగి, ఇక్కడ పనిచేసినంతకాలం స్థానిక విషయాల గురించి తెలియజేస్తూ వచ్చారు వారి అకాలమరణానికి మా పార్టీ తరఫున వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ ప్రభుత్వం ప్రతిపాదించిన తీర్మానాన్ని మేము బలపరుస్తున్నాము

శ్రీ జి లచ్చన్న —అధ్యక్షా, డా॥ అచ్యుత రామయ్యగారితో సహచర్యం పొందే అవకాశం, భాగ్యం నాకు ఉండేది ఆయన జీవితం గురించి చెప్పాలంటే ప్రతి నిమిషం ఒక ఆదర్శ వ్యక్తిగా ప్రవర్తిస్తున్నానా, లేదా, అనేవిషయం నిత్యం తలపోసుకుంటూండే వ్యక్తులలో వారొకరని నా అభిప్రాయం ఈ ప్రజాస్వామ్య సూత్రాలు, సిద్ధాంతాలు, టెక్నికల్‌గా కాకుండ, దానియొక్క భావాన్ని కూడ అక్షరాల పాటించాలనే భావం కలిగిన వ్యక్తి వారు 1952 నాటికే మ్యునిసిపల్ చైర్మన్‌గా ఉండేవారు 1952 లో జరిగిన జనరల్ ఎన్నికలలో వారు కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోతే బందరు నియోజక వర్గం ప్రజలకు తనమీద విశ్వాసం పోయింది కాబట్టి మ్యునిసిపల్ చైర్మన్ పదవికి కూడ రాజీనామా చేసి బయటకు వచ్చినటువంటి వ్యక్తి కార్మికరంగంలో కూడ, జాతీయ ట్రేడ్ యూనియన్ సంస్థ, మొదట ప్రారంభించిన తరుణంలో

వారు నాతోబాటు సహచరుడుగా ఉంటూ కార్మికరంగంలో పనిచేసిన వ్యక్తి. అటువంటి చాల ఉత్తమ వ్యక్తులలో వారు ఒకరని మనవిచేస్తూ సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానంతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను

శ్రీ సి బాలిరెడ్డి — అధ్యక్షా, డా॥ అచ్యుత రామయ్యగారు ప్రజా సేవయే పరమావధిగా పెట్టుకొని నిరంతరం ప్రజాసేవలో నిమగ్నులై ఉన్నటువంటి వ్యక్తి వారు 52 సం॥ల చిన్నవయస్సులోనే చనిపోవడం చాల విచారకరమైన విషయం, బహుసంతానం కలిగినవారు వారి కుటుంబానికి మా పార్టీ తరఫున సానుభూతి తెలుపుతూ సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మేము బలపరుస్తున్నాము

శ్రీ యమ్ రాంగోపాల్ రెడ్డి —అధ్యక్షా, డా॥ అచ్యుత రామయ్యగారి అకాలమరణానికి సభానాయకులు ప్రవేశపెట్టిన సానుభూతి తీర్మానాన్ని బలపరుస్తూ మా పార్టీ పక్షాన వారి ఆత్మకు శాంతి కలుగుగాకయని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి మా సానుభూతి తెలియజేస్తున్నాము

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా! డా॥ అచ్యుతరామయ్య గారితో జాతీయ ఉద్యమంలో కొంత సన్నిహిత సంబంధం ఉండి ప్రజాసేవలో వారు చేసే కార్యక్రమాలలో అనేక సందర్భాలలో కలసిఉండటం తటస్థించింది ముఖ్యంగా వారు శాసనసభకు వచ్చినతరువాత శ్రద్ధగా అనేక విషయాలు పరిశీలనచేసి ప్రజలకు సేవచేయాలని అనుకోవడం, ప్రజలకు సంబంధించిన సమస్యలు వీలైనంతవరకు శాసనసభలో ప్రతిబింబింపజేయడానికి ప్రయత్నించడం చేసేవారు అటువంటి అనేక త్యాగాలు చేసినవారు పోవడం మనకు తీరనిలోటు ఇప్పుడు సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని హృదయపూర్వకంగా బల పరుస్తూ వారి ఆత్మకు శాంతి కలుగుగాకయని ప్రార్థిస్తున్నాను

శ్రీ యం ఆర్ అప్పారావు — అధ్యక్షా! డా॥ అచ్యుతరామయ్య గారితో దాదాపు 20 సం ల పరిచయం ఉన్నది వారు ఎంతో ఆదర్శప్రాయంగా శాసన సభ్యుడుగాగాని, వ్యక్తిగాగాని, డాక్టరుగాగాని ఉండేవారు ఆయన వైద్యవృత్తిలో పేరుపొందిన డాక్టరు అయినప్పటికీ, డబ్బు సంపాదించలేదు వచ్చిన రోగులనుంచి డబ్బు అడిగి తీసుకొనుట లేకపోగా, అవసరమయితే తన స్వంతడబ్బుపెట్టి వైద్యము చేసినటువంటి ఉదారస్వభావులు వారు బందరు మ్యునిసిపల్ అధ్యక్షులుగా ఉండటమే కాకుండా, ఈ అసెంబ్లీ సభ్యులుగాకూడా వచ్చి సేవచేసినారు అసెంబ్లీ ఎలెక్షన్సులోకూడ, ఇతరులవలె డబ్బు ఖర్చు చేయకుండ, వోటర్సుకే వదిలివేయాలని, ఆదర్శప్రాయంగా ఎలెక్షన్సు జరపాలని, జరుపుకోగలిగారు శ్రీ లచ్చన్నగారు చెప్పినట్లు వారు అసెంబ్లీ ఎన్నికలలో వోడిపోతే, ప్రజల confidence లేదని వారి మ్యునిసిపల్ చైర్మన్ పదవికికూడ రాజీనామా చేశారు వారు కొన్నాళ్ళుగా క్షయవ్యాధితో బాధపడుతుండేవారు. వారికి స్వస్థతకలిగి తిరిగి అసెంబ్లీలో వచ్చి కూర్చున్నప్పుడు మేమందరం చాల సంతోషించినాము. ఆరోగ్యం కుదిరిందికదా, 50 సం॥ ల వయస్సేగదా

అనుకుంటే, హఠాత్తుగా జబ్బుచేసి, అందులోనుంచి తిరిగి కోలుకోకుండ చని పోవడం చాల విచారకరమైన విషయం వారి ఆత్మకు శాంతి కలుగుగాక యని మా జిల్లా శాసనసభ్యులతరఫున, అసెంబ్లీతరఫున, నాతరఫున ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నాను

శ్రీ కె అప్పారావు — అధ్యక్షా! డా॥ అచ్యుతరామయ్యగారి విషయంలో బ్రహ్మానంద రెడ్డిగారు చెప్పారు కీ శే రమణయ్యనాయుడుగారు దివంగతులైన తరువాత ఆలోటు చాలవరకు అచ్యుతరామయ్యగారివలన భర్తీ అయినదని చాల సంతోషించాము దురదృష్టవశాత్తూ వారు గతించడం మా అందరినీ దుఃఖ సాగరంలో ముంచివేసినది మా జిల్లాయే కాకుండ ఒక ఆదర్శవ్యక్తిని రాష్ట్రం కోల్పోయింది వారి చిత్తస్థయిర్యం నాకు ఈ సందర్భంలో గుర్తుకువస్తోంది వారు తమ ఎన్నికలో ఓడిపోయేరోజున జిల్లా పరిషత్తు సెలెక్షను కమిటీలో నేను వారు, చల్లపల్లి రాజాగారు కూర్చొని కొన్ని వందల కేండిడేట్లును ఇంటర్‌వ్యూ చేస్తున్నాము రిజల్ట్సు మధ్యాహ్నంవరకు వస్తూనే ఉన్నవి, అవి కొంతవరకు అనుకూలంగా ఉన్నవి రానురాను రిజల్ట్సు రావడం, వాటినిగురించి వార్తాహరుడు చెప్పడం మానివేశాడు దానినిబట్టి ఫలితం వ్యతిరేకంగా ఉన్నదని, ఓడిపోతారని మాకు సుస్పష్టమయినది ఆ సమయంలోకూడ ఆయన candidates ను ప్రశ్నలు వేస్తూ, జవాబులు రాబట్టుతూ, మార్కులు వేస్తూ, మేము ఏదైనా miss అవుతున్నప్పుడు కొన్ని విషయాలు జ్ఞాపకం చేస్తూఉండేవారు మరొక ప్రక్క జనరల్ ఎలెక్షన్సులో ఓడిపోతూ, వార్తాహరుడు వార్తలు చెప్పడం మానివేసినాకూడ, రవ్వంతైనా చిత్తస్థయిర్యం చెడకుండ తన విద్యుక్తధర్మాన్ని నెరవేర్చడం నాకు గుర్తుకు వస్తోంది వారు principles కలిగిన వ్యక్తి దేశ సేవానురక్తి కలిగి, అనేక త్యాగాలుచేసిన వ్యక్తి వైద్యంలోగాని, దేశసేవలో గాని, ఇతర రంగాలలోగాని ఎంతో ఆదర్శప్రాయమైన వ్యక్తి పోవడం ఆ జిల్లాకే గాక, రాష్ట్రానికే తీరనిలోటు ఇప్పుడు బ్రహ్మానందరెడ్డిగారు, మిత్రులు చెప్పిన విషయాలతో ఏకీభవిస్తూ, వారి ఆత్మకు శాంతి కలుగుగాక యని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి నా సానుభూతి తెలియజేసుకొంటున్నాను

మిస్టర్ స్పీకర్ — సభానాయకులు శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు, ప్రతిపక్ష నాయకులు వ్యక్తపరచిన అభిప్రాయాలతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను గౌ॥ సభ్యులు ఒక నిమిషం, వారి గౌరవార్థం నిలబడవలసినదని కోరుతున్నాను

(The Resolution was adopted *nem con* all Members standing)

BUSINESS OF THE HOUSE

Mr Speaker —I have to announce to the House that the latest hour for the receipt of cut motions by the members is 5 p m , on 2 th February Such cut motions that are received afterwards will not admitted

GENERAL DISCUSSION ON THE ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1964-65

Mr Speaker —We shall now take up the general discussion on the budget

శ్రీ ఎ సర్వేశ్వరరావు —అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారి ప్రసంగం తెలుగులో, ఇంగ్లీషులో రెండు పుస్తకాలుయిచ్చారు ఒకదానికొకటి పోలికాపటం లేదు దేనిని ఆధారంచేసుకొని మేము చర్చను ప్రారంభించాలో కొంచెం చెప్పవలసిఉన్నది అది చాలామందికి ఆందోళన కలిగించే విషయం కనుక మీదృష్టికి తెస్తున్నాను

Mr Speaker —When you come to the discussion, you can speak on them (To the Minister for Finance) The hon Member is referring to discrepancies between the Telugu and English versions of the budget speech

Sri K Brahmananda Reddy —If there are really discrepancies, let us see

శ్రీ ఎ సర్వేశ్వరరావు —మంత్రిగారు మొదట క్లారిఫై చేస్తే బయటివారు చాలామంది సంతోషిస్తారు వారు ఎవరికో కొంత రిలీఫ్ ఇవ్వాలనుకొన్నారు మంత్రిగారు అది క్లారిఫై చేస్తే దానికి సంబంధించినవారు ఆందోళన చేయకుండా ఉంటారు

Mr Speaker —(To Sri A Sarveswara Rao) Please meet the Minister for Finance and explain the position to him If there is anything to be clarified, he will clarify it Let us see to it afterwards In the meanwhile, we will go on with the discussion

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అధ్యక్షా, టూ మెన్ కమిటీ రిపోర్టు ఇస్తామన్నారు అదికూడ ఇచ్చినట్లయితే, మేము చర్చించటానికి వీలవుతుంది త్వరగా ఇప్పించేటట్లుచేస్తారా? టూ మెన్ కమిటీ రిపోర్టు, దానిమీద జి ఒ కూడ ఇవాళ ఇస్తామన్నారు ఇంతవరకు ఇవ్వలేదు అది తర్వాత ఇస్తే ఉపయోగం లేదు బడ్జెట్ స్పీచ్‌లో ఆ విషయం ఉంది ముఖ్యమైన ఉపన్యాసం ప్రతిపక్ష నాయకులు ఇవ్వబోతున్నారు కాబట్టి అది ఇవ్వకపోతే చాలా నష్టంవస్తుంది

Mr Speaker —Copies have been received and we will get them circulated.

Sri K Brahmananda Reddy —We will give, Sir They are on their way.

శ్రీ పి సుందరయ్య —అధ్యక్షా, బడ్జెట్ ఉపన్యాసంలో ఒక భాగంగా టు మెన్ కమిటీయొక్క రిపోర్టు, దానిమీద గవర్నమెంట్ అభిప్రాయం టేబుల్ మీద పెడతామన్నారు, ఆ రోజుననే పెట్టారేమోనని ఎన్ని కాగితాలు వెతికినా మాకు దొరకలేదు ఆర్వాత 26వ తేదీన ఇవాళ ఇస్తామన్నారు కాని ఇంత వరకు ఇవ్వలేదు ఆర్థికమంత్రిగారు అవి ఇంకా దారిలో ఉన్నాయన్నారనుకోండి సెక్రటేరియట్ బిల్డింగ్స్ నుండి ఇక్కడకు రావటానికి ఆరురోజులు పట్టినా ఇంకా రాకపోతే, అవి ఎప్పటికి వస్తాయో తెలియదనుకోండి

అసలు మంత్రివర్గం యీ శాసనసభను ఎంత చక్కగా మర్యాదగా చూస్తున్నదో చూడవలసిందిగా నేను మరొక పర్యాయము మీ దృష్టికి తెస్తున్నాను తాత్కాలికప్రభుత్వం పెట్టినటువంటి యీ బడ్జెట్ ప్రతిపాదనలను మనం చర్చించవలసిఉంటుంది అయితే నేను మామూలుగా గత పది ఏళ్లుగా యీ బడ్జెట్ మీద ఉపన్యాసము ఆరంభించినపుడు, మొత్తం ప్రతి డిమాండ్ మీద ప్రజలకు సంబంధించిన అన్ని విషయాలను తీసుకొని మనకున్న ఆదాయ పరిమితిలో ప్రజలకొరకు ఏవిధమైన పనులు చేయాలి, ఇప్పుడు ఏ లోపములు ఉన్నవి, వాటిని ఏవిధంగా తొలగించాలి అనే విషయాలన్నీ చాలా వివరంగా సూచనలు చేస్తూవచ్చాను ఈ పది సంవత్సరాల అనుభవంబట్టి చూస్తే, అలాంటి ఉపన్యాసంవల్ల ఏమాత్రం లాభంలేదని, అలాంటి ఉపన్యాసాలు చేయటం కాలక్షేపం అవుతున్నదితప్పితే వాటికి ప్రభుత్వం ఎలాంటి విలువ ఇవ్వటం లేదని అగుపడుతున్నది శాసనసభలో మంత్రులు ఎంత మర్యాదగా మాట్లాడినా, ఆచరణలోకి వచ్చేటప్పటికి, మేము ఇచ్చిన సూచనలకు ఏమాత్రం విలువ లేకుండా పోతున్నది మేము ప్రతి డిమాండ్ మీద వివరాలు గురించి ఇక్కడ చర్చించినందువల్ల ఉపయోగం కనబడటం లేదు అందువల్ల నేను యీ రోజున ప్రజలందరను ఆందోళన పరుస్తున్న మూడు విషయాలపై మాత్రమే కేంద్రీకరించి మాట్లాడతాను

ఒకటి— అదనపు భూమిశిస్తు విషయం గురించి, రెండు— బంజరు భూముల పంపకం గురించి, అఖిలపక్ష కార్యాచరణసమితి తరఫున సత్యాగ్రహం గత 23 రోజులుగా సాగుతున్నది ఇప్పటికి సుమారు 40 వేలమంది రెవిన్యూ ఆఫీసులదగ్గరకు వెళ్లి, యీ అదనపు శిస్తు భారాన్ని తొలగిస్తూ, అదనపు శిస్తు చట్టాన్ని రద్దుచేయాలని, బంజరుభూములను సత్వరంగా పంచి, సాగుచేస్తున్న సాగుదార్లకు వెనువెంటనే పట్టాలు ఇవ్వాలని నినాదాలతో శాంతియుతంగా సత్యాగ్రహం చేస్తున్నారు ప్రభుత్వం దానిమీద కదిలి తాను ఏమిచేయ దలచుకొందో చెప్పకుండా "శాసనసభలో పదేళ్ళుగా మీరు గోల చేస్తుంటే, మేము లక్ష్యంచేయనివారము, కొంతమంది రెవిన్యూ ఆపీసులముందర అసమ్మతి తెలియజేస్తే గోలచేస్తే మాత్రం మేము లక్ష్యం చేస్తామా? మీకు ఓపిక ఉన్నంత కాలం మీరు చేసుకోండి, మా శక్తికొలది మేము చేసుకొంటాము"— అనే ధోరణితో ప్రభుత్వం వ్యవహరిస్తున్నది తాను అనుసరిస్తున్న విధానాలనుగురించి పునరాలోచించే ధోరణిలో ఇంతవరకు ప్రభుత్వం కనపడలేదు అందువల్ల యీ

శాసనసభలో, యీ కార్యక్రమాలు జరిగే అన్ని రోజుల్లో యీ సమస్యలను ఏదోవిధంగా మేము ప్రభుత్వము ముందుకు తీసుకురాక తప్పదు ఈ రెండు సమస్యలతో పాటు మూడవ సమస్య ఒకటి ఉన్నది ఈ రోజున పట్టణాలలోని ప్రజలలో హాహాకారాలు చెలరేగేటట్లు చేస్తున్నది రోజురోజుకు ఆహారవస్తువుల ధరలు, జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నవి యీరోజున ఆహారవస్తువుల ధరలు, జీవితావసరవస్తువుల ధరలు చాలా ఎక్కువగా పెరిగి పోయాయి దాంతో, చిన్న ఉద్యోగస్థులు, సామాన్య ప్రజలు, చేతివృత్తుల వారు, ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులు ఇతర కార్మికులు "మాకు ఎక్కువ జీతాలు చేయండి, లేదా, ధరలు కంట్రోలు చేయండి, మాకు కావలసిన వస్తువులు చౌకడిపోల ద్వారా సరఫరా చేయండి, ధరలు విపరీతంగా పెరిగి పోయాయి కాబట్టి —మా జీవితస్థాయి పెంచకపోతేమానె— కనీసం ఇప్పుడున్న మా జీవితస్థాయి పడిపోకుండా ధరలు ఏ మోతాదున పెరిగాయో, ఆ మోతాదులోనైనా మా కరువుభత్యాన్ని పెంచండి మాకు జీతాలను పెంచి, యీ ధరలను కంట్రోలుచేసే లోపల, ఆ ధరలను మాకు అందుబాటులో తెచ్చే లోపల యీ పనులు చేయండి'' అని వారు కూడ ఆందోళన ఆరంభించారు చాలాకాలం నుండి చేస్తున్నారు ఈ మధ్యనే హైదరాబాద్ పట్టణంలో మూడు రోజులు కార్మిక నాయకులు, కార్మిక ముఖ్యులు 210 మంది నిరాహారదీక్ష చేశారు మొత్తం రాష్ట్రంలో మూడు రోజులు మూడువేల మంది, వారికి సానుభూతిగా మరొక ఆరువేలమంది నిరాహారదీక్ష చేశారు మూడు రోజులు అన్నం తినకపోతే ఏమినష్టం వస్తుందనేవిధంగా ప్రభుత్వం చూస్తున్నదే తప్ప, వారి సమస్య పరిష్కరించటానికి ప్రభుత్వం ఏమాత్రం పూనుకోవటం లేదు వారి సమస్యలు పరిష్కరించటానికి ప్రభుత్వం పూనుకొంటున్నట్లు ఆర్థిక మంత్రిగారి ఉపన్యాసంలో ఎక్కడా లేదు అదనపు భూమిశిస్తు రద్దుగురించి, బంజరుభూముల పంపకంగురించి, పట్టణాలలో ఆహారవస్తువుల, జీవితావసర వస్తువుల ధరలను అదుపులో పెట్టే సమస్యను గురించి, అందుకు ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు గురించి మంత్రిగారి బడ్జెట్ స్పీచ్‌లో ఎక్కడా లేదు ప్రభుత్వ ఉద్యోగులకు నామమాత్రంగా, కళ్లనీళ్ళు తుడవటంకోసం కరువుభత్యం 5 రూ లు పెంచినట్లు పేర్కొనటంజరిగింది తప్ప, ధరలు ఏమోతాదులో పెరిగాయో, ఆ మోతాదులో కరువుభత్యాన్ని పెంచే విషయంగాని, కార్మికుల యజమానులమీద వత్తిడితెచ్చి, కార్మికులకు అధిక కరువుభత్యం ఇప్పించేందుకు ఏమి చర్యలు ప్రభుత్వం తీసుకొంటున్నదో, వాటిని గురించిగాని యీ బడ్జెట్ స్పీచ్‌లో ప్రస్తావించలేదు ప్రజలకు సంబంధించిన ముఖ్యమైన విషయాలను దాచేసి, ప్రజలయొక్క సంక్షేమం విషయం గురించి ఏదో పెద్దగా చేశామని మాకు చూపించారు వాటిగురించి వివరాలు తర్వాత చెబుతాను మేము సాంఘిక సంక్షేమానికి ఏదో చేశామని, విద్య వైద్య సదుపాయాలు పెంచామని వ్యవసాయ పారిశ్రామిక అభివృద్ధికి, సమాజ వికాసానికి ఎంతో కృషి చేశామని, ఎప్పుడో సామ్రాజ్యవాదుల కాలంతో ఇప్పటిది పోల్చిచూడమని — గత 20 ఏళ్లు 10 ఏళ్లనాటికి ఇప్పటి పరిస్థితికి పోల్చిచూడమని, గత సంవత్సరానికి యీ

సంవత్సరం ఎన్ని అడుగులు ముందుకు పోయామో చూడమని చెబుతున్నారే గాని మన ఆంధ్రప్రదేశ్‌లోని 3 కోట్ల 80 లక్షల జనాభాలో 3 కోట్ల 30 లక్షలకు పైగా జనాభా ఉన్నటువంటి సామాన్య ప్రజానీకం జీవితస్థాయి యీనాడు ఏ రీతిగా ఉందో, మనకు స్వరాజ్యం వచ్చిన యీ 16 సంవత్సరాలలో యీ ప్రభుత్వకాలంలో వీరి స్థితి ఎంతవరకు బాగుపర్చగలిగారో, ఆ వివరాలేమీ చెప్పలేదు గత సంవత్సరంకన్నా, యీ సంవత్సరం 4 హైస్కూల్సు ఎక్కువ పెట్టామని, కొన్ని స్కాలర్‌షిప్స్ ఇస్తున్నామని, కొన్ని ఇండ్లు కట్టిస్తున్నామని' కొన్ని రోడ్స్ వేయించామని, కొన్ని ప్రాజెక్ట్స్ కడుతున్నామని, వరదలు వచ్చి అవి కొట్టుకుపోతుంటే, మళ్లీ తిరిగి కడుతున్నామని— యీ మాటలు తప్పితే, ప్రజలకు సంబంధించిన సమస్యలు గురించి చెప్పలేదు అనేక సందర్భాలలో నేను యీ విషయం ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికీ, మనకున్న పరిమితిలో ఇంతకన్నా ఏమి చేయగలమంటున్నారు మేము పదేళ్ళుగా చెబుతున్న మా వాదన ఒక్కటే ప్రభుత్వం చేస్తున్న యీ కొద్ది సౌకర్యాలకు కూడ పన్నులు వేస్తామంటున్నారు ఆ కొద్ది సౌకర్యాలకైనా, పన్నులు వేయవలసివస్తే— ఆ పన్ను రోజురోజుకు కష్టపడి పని చేసుకొంటున్నా కడుపు నిండని సామాన్య ప్రజానీకంమీద వేయాలా? లేక బాగా ఇచ్చుకోగలిగిన వారిపై పన్ను పెంచాలా? అన్నదే సమస్య దానికి కూడ యిచ్చుకోగలిగిన వాళ్ళ మీద ఆదాయపు పన్ను Corporation tax, యివన్నీ కేంద్ర ప్రభుత్వంలో ఉన్నది, వాళ్ళు యివ్వకపోతే మమ్మల్ని ఏమి చేయమంటారు అని ప్రభుత్వం చెబుతున్నది ఎవరిని అనాలి? ఢిల్లీలో ఉన్నది కాంగ్రెసు ప్రభుత్వం, ఇక్కడ ఉన్నది కాంగ్రెసు ప్రభుత్వమే అయినాకూడ తమకేమి సంబంధంలేదని తమ యిష్టం వచ్చినట్లు సామాన్య రైతాంగం పైన సామాన్య వర్తకులమీద పన్నులువేసి, రోజురోజు ప్రజల ఆర్థిక పరిస్థితి, జీవితస్థితి దుర్భరం అవుతూ ఉంటే ధర్మోపన్యాసాలు చేస్తే ఉపయోగంలేదు రేడియోలో broadcast చేస్తే ఉపయోగంలేదు శాసన సభలో చేసిన చట్టాలు ఆ రీతిగా ఉంటే వీధుల్లో ప్రదర్శనాలుచేస్తే, రెవెన్యూ ఆఫీసులవద్ద ప్రదర్శనాలు చేస్తూ ఉంటే ఇది ఎక్కడ ప్రజాతంత్రం అంటున్నారు! శాసన సభలో సామాన్య ప్రజల మీద విపరీతంగా పన్నులు వేస్తూ ఉంటే—ఒక సంవత్సరముకాదు, రెండు సంవత్సరాలుకాదు, పది సంవత్సరముల నుంచి—ఈ పద్ధతివల్ల దేశం అధోగతికి పోతుంది దీనిని మార్చుకోవాలి మేము యింత కంఠశోష చేసినాకూడ వినిపించుకోకుండా శాసన సభలో మెజారిటి ఉన్నదనే పేరుతో సామాన్య ప్రజానికం మీద పన్నులు విపరీతంగా పెంచి, పనులు లేనివారికి వృత్తులు చూపించకుండా, వృత్తులు ఉన్నవారికి వృత్తులు పోగొడుతూ, బంగారపు పనివారికి, గీత పనివారికి వృత్తి పోగొట్టి, అదేరీతిగా చేతివృత్తిదారుల పనులు పోగొట్టడం వల్ల రోజురోజు నిరుద్యోగం పెరుగుతూ ఉన్నట్లయితే ఏమిచేయాలి? మా కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నది కాని మేము మలమలమాడి నిరాహారంగా కృశించి పోతున్నాము అని వాళ్ళు చెపుతూ ఉండవలెనా? Parliamentary democracy అని పెద్ద పెద్ద మాటలు చెపుతున్నది తాత్కాలికంగా, 3 రోజులు ఉండబోయే ప్రభుత్వం

యింతముఖ్యమైన సమస్యలనుగురించి చర్చపెట్టాలంటే పెడుతుంది మూడు రోజులు ఆగండి మెజారిటీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఖచ్చితంగా చేస్తాము అంటే Parliamentary traditions గురించి, శాసన సభలో చేసిన చట్టాలకు తిరుగు లేదనే రకంగా మాట్లాడితే, అది మాత్రం ప్రజలు అంగీకరించరు శాసన సభలో మెజారిటీ ఉన్న వాళ్ళుకూడ 100కి 95 మంది ఉన్న సామాన్య ప్రజలను లెక్క చేయకుండా, వేసే పన్నులన్నీ 100కి 5 మందికి లాభకరంగా చేస్తూ ఉండేట్లయితే, అది కూడ 16 ఏండ్లు ఈ శాసన సభలో చర్చించిన తరువాతకూడ ప్రజలస్థితి బాగు లేకపోయినట్లయితే మహాత్మాగాంధిగారు చెప్పినట్లు ప్రజలు వీధులలో తిరుగుబాటు చేయవచ్చు శాంతియుతంగానే తిరుగుబాటు చేయవచ్చు దర్భర పరిస్థితులు మేము భరించలేము మా దుర్భర పరిస్థితులు బాగుచేయకపోయినట్లయితే ఏ చర్య తీసుకుంటారో తీసుకోండి అని ధిక్కరించక తప్పదు అనేరీతిగా ప్రజలు వ్యవహరించక తప్పదు 16 ఏళ్ళు కాంగ్రెసు ప్రభుత్వం తరువాత యిది జరిగింది, నేను ఒక్కొక్క విషయం చెబతాను అదనపు భూమిశిస్తు సంగతి తీసుకుందాము దీనిని గురించి 1962 లో పెద్దగా తర్జన భర్జన జరిగింది 1962 నవంబరులో పెద్ద మార్పులు చేశాము అనే రీతిగా ప్రభుత్వం మరొక బిల్లు తీసుకువచ్చి సవరణ చట్టం క్రింద దానిని pass చేశాము పన్నులు ఎంత అదనం అయిందనేదే ఈ రోజుకుకూడ మొదటి సమస్యగా వస్తుంది రు 4 80,00,000 మించి అదనం కాలేదని రెవెన్యూ మంత్రిగారు పదే పదే చెపుతున్నారు వివరాలు ఏమైన ఉన్నయా, ఏ ఏ జిల్లాలో శిస్తు ఎంత? మెట్టశిస్తు ఎంత? మాగాణిశిస్తు ఎంత, సెస్సులు ఎంత, మెట్టగా రిజిష్టర్ అయిన భూములమీద వేసిన నీటి పన్ను ఎంత, Local boards సెస్సులు ఎంత, ఇవన్నీ కలిపి మొత్తం రైతాంగం నుంచి ఎంత వసూలు చేస్తున్నారు, మాకు లెక్కలు యివ్వమంటే ఆలెక్కలు ఏమీ యివ్వరు కాని Statement మాత్రం రు 8 కోట్లనుంచి రు 15 కోట్లకు పెరిగింది అని చెప్పారు రు 5,70,00,000 మాత్రం పెరిగింది దానిలో రు 90 లక్షలు ఇతర పన్నులు రద్దు చేశాము Surcharge రద్దుచేశాము వ్యాపార పంటలమీద పన్నులు రద్దుచేశాము అవన్నీ రు 90 లక్షలు పోతుంది రు 4 80,00,000 మాత్రం అదనపు శిస్తు చట్టంవల్ల వస్తుందని చెపుతున్నారు Irrigation Act క్రింద నీటి తీరువ పెంచారు దానిలో పెరిగిందికూడ దీనిలో వస్తుందా? సెస్సులు పెంచారు ఆ సెస్సులు అన్నీ కలిపి లెక్కచెబుతున్నారా అంటే దానికి సూటిగా సమాధానం చెప్పరు ఆ మాటలన్నీ వదలిపెట్టి మొత్తం రు 4,80,00,000 అదనపు శిస్తు చట్టంవల్ల పెరిగిందని చెపుతున్నారు ప్రభుత్వం ఈ విషయంలో నిజం చెప్పడం లేదు విషయాలు దాచిపెట్టి ప్రజలను బుకాయించే దానికి చూస్తున్నదని నేను గట్టిగా చెప్పవలసివస్తున్నది ఇది గత శాసన సభలో ప్రశ్నల సందర్భంలో అనేక పర్యాయములువస్తే మంత్రిగారు సరైన సమాధానం చెప్పలేదు ప్రభుత్వం యిచ్చిన వివరాలలోకూడ ఏమిలేదు . Director of public information and relations ఈ మధ్య ఒక ప్రకటన చేశారు మామూలుగా 1372 ఫసలీ వరకు మాయొక్క శిస్తు demand రు 10,50,00,000 రు. 4 50,00 000 అదనపు పన్నులవల్ల పెరిగింది ఏటేటా 2 కోట్ల రూపాయలు బకాయిలు

వసూలు చేస్తున్నాము, మొత్తం, 1962-63, 1963-64 లో 17 కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నాము అని లెక్కలు చెపుతున్నారు Finance Department, Revenue department మా ముందు పెట్టిన లెక్కలు ఒకదానికొకటి ఏమాత్రం కూడ సంబంధం లేకుండా ఉన్నాయి నేను అనేక పర్యాయాలు శాసన సభలో చెప్పాను ఆంధ్ర ప్రదేశ్‌లో, 1957-58 సంవత్సరం నుంచి 1962-63 వరకు latest budget లెక్కల వరకు చూశాను ఈ లెక్కలను బట్టి ఏమి తెలుస్తూ ఉన్నది Ordinary revenue అని ఒక పద్దు ఉన్నది ప్రభుత్వం ప్రజలయొక్క డబ్బును వృధాగా తగలబెట్టి 700 పేజీలు 1000 పేజీలు పుస్తకాలు మా ముఖం మీద పడేసి ఇక్కడ నుంచి శాసన సభ లేచిపోతూ ఉండగానే వాటిని తీసుకుపోయి బజారులో చిత్తుకాగితాలక్రింద అమ్ముకోనేందుకు ఉపయోగించేరీతిగా ప్రవర్తిస్తున్నది తప్పితే దీనికి ఏమాత్రం విలువ లేకుండా చేస్తున్నది దీనిలో ఉన్న లెక్కలు చెపితే నోరెత్తరు ఈ budget మీద ప్రభుత్వం నిలబడుతున్నదా? Finance Accounts, Appropriation Accounts మీద ప్రభుత్వం నిలబడుతున్నదా అని నేను సవాలు చేస్తున్నాను నిలబడినట్లయితే Department దీనికి ఏమి సమాధానం చెబుతుందో చెప్పమని అడుగుతున్నాను ఆ మధ్య శాసన సభలో రెవెన్యూ మంత్రిగారు చెట్లు అమ్ముతాము, కలప అమ్ముతాము, చేపలు పట్టుకొన్నందుకు అద్దెలు వస్తాయి అని చెప్పారు అవన్నీ మినహాయించారా? Budget details లో దానితో పాటు collection of payment for services rendered తెలంగాణాలో, ప్రధానంగా సెస్సులకు సంబంధించిన వసూలు చూపుతున్నాము అని దానిలో వివరాలు ఉన్నాయి Miscellaneous అని అన్నారు ఇతరులను బుకాయించే దానికి కలగూరగంప అని చెపితే సరిపోతుంది సాదరు క్రింద చేస్తే సరిపోతుంది నెలకు 1000 రూపాయలు ఖర్చుపెట్టుకొంటే, అందులో 10 రూపాయలు, 20 రూపాయలు సాదరు అయితే అర్థం ఉన్నది గాని రూపాయలు 1,80,00,000 miscellaneous అందులో మరల miscellaneous ఉంటుంది రెవెన్యూ మంత్రిగారు రూ 4 80 00,000 కన్న ఎక్కువ పెరిగిందిలేదు అంటున్నారు Finance Minister అదేమాట అంటూ ఉంటారు ప్రభుత్వం కూడ అదే మాట అంటూ ఉంటుంది ఈ లెక్కలు చూస్తే ప్రజలను బుకాయించేదానికి తయారుచేసి 700 800 పేజీలు యిచ్చినట్లు కనబడుతున్నది Finance Secretary ఆ department వాళ్ళు వ్రాసినదే చెపుతూ ఉంటారు మేము చెప్పేదానికన్న వాళ్ళమీదే మంత్రిగారికి చాల విశ్వాసం మేము చెప్పే దానికి, వాళ్ళు చెప్పే దానికి contradiction వస్తూఉంటే యిద్దరినీ పిలిచి ఎందుకు వ్యత్యాసం వస్తున్నదని అడగరు? తాను స్వయంగా చూసి వారిది తప్పో, మాది తప్పో తేల్చరు Department వారు ఏది చెబితే అదే చెపుతారు 1962-63 accounts లో, 1372 ఫసలీ అంటే పన్ను అదనంగా పెంచిన సంవత్సరం రెవెన్యూ క్రింద రూ 14 67,42,102 లు వసూలు అయిందని చెప్పారు మూడవ పేజీలో Revenue and deficit budget details లో రూ 13,75,65,667 'A' అని ordinary revenue అనే దానికి ఒక భాగంగా

చెప్పారు దానిలో 'deduct payment, local bodies of land and other cesses collected on their behalf' అన్నారు అంటే అర్థం ఏమిటి! స్థానిక సంస్థలకోసం లాండ్ యితర సెస్సులు వారికోసం మేము వేసినవి మినహాయించి చూపుతున్నాం అని అవి-93 లక్షల 33 వేలు గత సంవత్సరం వసూలు చేసినట్లుగా, అవి స్థానిక సంస్థలకు కేటాయించినట్లుగా పోతే రూ 13,75,65,667 లు దానిలో వసూలు చేశారు తరువాత, రెంట్ రిడక్షన్ యాక్టుక్రింద, ఎస్టేట్సుమీద వచ్చే దానిపై కలిపి 95 లక్షల 72 వేలు అన్నారు దానిలో వారుకట్టింది 5 లక్షలు మినహాయిస్తే, జమీందార్లకు పాత బకాయిల క్రింద 4 లక్షలు మినహాయిస్తే, మొత్తం 14 కోట్ల 67 లక్షల 42 వేలు సామాన్య పద్దు అని లెక్క చెప్పారు నేను మంత్రిగారిని ఒక విషయం అడుగుతాను అయ్యా రైతులపైన స్థానిక సంస్థల పేరుతో మీరు సెస్సులు వసూలు చేసినప్పుడు అవి రైతులపై పన్ను భారం అవునా, కాదా ? అవి భూమి శిస్తులో భాగం అవునా, కాదా, అయినప్పుడు— ఈ సంవత్సరం 96 లక్షలు మినహాయించాము అన్నారు కాని, నావద్ద లెక్కలు వున్నాయి 1957-58 లో కోటి మూడు లక్షలు మినహాయించారు 1958-59లో కోటి, అరవై ఒక్క లక్ష మినహాయించారు. 1959-60 లో కోటి అరవై లక్షలు మినహాయించారు 1960-61 లో కోటి, నలభై ఎనిమిది లక్షలు మినహాయించారు దీనిని బట్టి సెస్సులు ఏటా తగ్గిపోతున్నాయనుకోవాలా, పెరుగుతున్నాయనుకోవాలా ? సెస్సులు ఏటా ఏమీ తగ్గడం లేదే ఏటేటా పెరిగి పోతున్నాయే 1962-63 లో మేము 96 లక్షలు వసూలు చేశాము అంటే మీరు ఏమైనా వసూలు చేయండి, మీరు వసూలు చేసిన సెస్సును స్థానిక సంస్థలకు కేటాయించినంత మాత్రాన అది రైతులపై పన్ను భారం కాదనే వాదన ఏవిధంగా సమంజసమైనది ? రెవిన్యూ అక్కౌంటులో కోటి నలభై లక్షలో, ఎంతో మినహాయించామని చెబుతున్నారు. పోనీ, మినహాయించామంటున్నారు ఎందుకు మినహాయించారు ? అసలు మొత్తం పన్ను భారం ఎంత; దీనిని కలిపి చెప్పడం న్యాయమా, కాదా, భూమిశిస్తుపై అన్నప్పుడు దీనిని కలిపి చెప్పడం న్యాయం అవునా, కాదా ? 1963-64 లో రెండు కోట్ల పదిలక్షల రూపాయలు సెస్సులు వసూలుచేసి స్థానిక సంస్థలకు యిస్తాము అన్నారు అలాగే 1964-65లో కూడా రెండు కోట్ల పదిలక్షల రూపాయలు వసూలుచేసి యిస్తాము అంటున్నారు ఆ రెండు కోట్ల పది లక్షలుకూడా రైతాంగంపై రెవిన్యూగా లెక్కలలోకి ఇవి రావు, స్థానిక సంస్థల లెక్కలలోకి యివి వస్తాయి అధ్యక్షా, ఈ లెక్కలలో ప్రభుత్వం నిజంగా ప్రజలపై పడే భారం చూపుతున్నారా, అని నేను అడుగుతున్నాను వాస్తవంగా, ప్రభుత్వం సెస్సుల క్రింద వసూలు చేసినదంతాకూడా స్థానిక సంస్థలకు యిస్తాము అని అంటున్నారు కాని, నిజంగా అది కూడా యివ్వడము లేదు ఎందుకంటే, మేము యిచ్చింది రెండు కోట్లు అని అంటున్నారు కోటి నలభై లక్షలు గత సంవత్సరం, వచ్చే సంవత్సరం రెండు కోట్లు యిస్తాము అని చెబుతున్నాను మొత్తం సెస్సుల క్రింద ఎంత వసూలు అవుతున్నది అని అడిగితే ప్రభుత్వం వద్ద లెక్కలు లేక

కాదు, వున్నాయి కాని వారు చెప్పడం లేదు నావద్ద కొన్ని లెక్కలు వున్నాయి క్రింద మీదబడి కూడినవా లెక్కలు

ఆంధ్ర దేశంలో మొత్తం పన్నులో రూపాయికి అర్ధ రూపాయి చొప్పున 1371 వ ఫసలీలో వసూలు చేశారు వసూలు చేసినప్పుడు డిమాండు 9 కోట్ల చిల్లర శిస్తు అది కమర్షియల్ క్రాప్ కానివ్వండి, మరోటి కానివ్వండి— రూపాయికి అర్ధ రూపాయి చొప్పున నాలుగు కోట్ల యాభై లక్షల రూపాయిలు సెస్సు తెలంగాణాలో ఆ సంవత్సరం కోటి యాభై లక్షల రూపాయిలు సెస్సు వసూలు చేశారు వసూలు చేయాలని మీ డిమాండు ఆరు కోట్లు 13 కోట్ల చిల్లర మిగిలిన మామూలువి 20 కోట్ల రూపాయిలు 72-73 కి పెట్టారు వివరాలు యీ విధంగా వున్నప్పుడు రెవిన్యూ మంత్రిగారు ప్రభుత్వం తరఫున అసలు పన్నుల భారం, వారు చెప్పిందే 8 కోట్ల 27 లక్షలు వున్నదని 1962-63 లో 13 నుంచి 77 లక్షలకు పెరిగింది అనగా పెరిగింది— యీ 5 కోట్ల 70 లక్షలు కమర్షియల్ క్రాప్స్ క్రింద తీసి వేశాము కాబట్టి, సర్చార్జి తీసి వేశాము కాబట్టి, 70 లక్షలు పోతే 4 కోట్ల 80 లక్షలు అని చెబితే, రెవిన్యూ మంత్రిగారు తన డిపార్టుమెంటు నుండి సక్రమంగా లెక్కలు తెప్పించి చెబుతున్నారా, లేక యింకేమైనా వేశారా, ఇందులో సెస్సులు కలుపడం న్యాయమా, కాదా, సెస్సులు కూడా కలిపే యిది చెప్పారా, సెస్సులు కలిపి చెబితే అప్పుడు 14 కోట్లు అలా చెప్పడానికి ఏమి హక్కు వుంటుంది అది న్యాయం కాదు అందుచేత సెస్సులు కలపకుండా చెప్పారు సెస్సులు కలుపకుండా 14 కోట్లు 8 నుండి 14 కోట్లుకు పెరిగింది అన్నారు డిమాండును చూసినప్పుడు, 71 వ ఫసలీలో చూసినప్పుడు కమర్షియల్ క్రాప్ పై వున్న పన్ను, సర్చార్జి ఆరోజున మినహాయించారా, ఆరోజున మినహాయించి కూడా వుంటే దీనిని కూడా కలిపి ఆ సంవత్సరం డిమాండు అది ఈ సంవత్సరం డిమాండు యిది అయినప్పుడు యీ సర్చార్జి, యీ కమర్షియల్ క్రాప్పు — 72 వ ఫసలీలో లేవు అవి లేకుండానే మినహాయింపులు చేశారు 71 ఫసలీలో వసూలుచేసిన, లేక డిమాండుచేసినటువంటి సెస్సులు కాకుండా 8 కోట్ల నుండి 72 వ ఫసలీలో 14 కోట్లు అయినది 6 కోట్ల 70 లక్షలు ఒక్క సెస్సు కాకుండానే పెరిగింది రెవిన్యూ మంత్రిగారు మాత్రం ఆవిధంగా చెబుతున్నారు దీనిని బట్టి 6 కోట్ల 20 లక్షలు పెరిగిందని స్పష్టంగా కనబడుతున్నది ఏటా సెస్సులక్రింద స్థానిక సంస్థలకు ప్రభుత్వం కోటిన్నర యిస్తున్నామని చూపించినా, వారు 5, 6 కోట్లకు తక్కువగాకుండా, సెస్సులు వసూలుచేస్తే మొత్తం స్థానిక సంస్థలకు యివ్వకుండా కోటి, రెండు కోట్లు యిచ్చి వారి కళ్లు తుడిచి మిగిలిన డబ్బు అంతా జనరల్ బడ్జెటులో కలుపుకుంటున్నారు అట్లా కలుపుకున్నా, 57-58 నుండి, ఈ 71 ఫసలీదాకా అంటే 61-62 వ సంవత్సరందాకా అదనపు శిస్తు చట్టం ప్రవేశపెట్టినంతకాలం సగటున పన్నెండు కోట్ల రూపాయిలు మీరు వసూలుచేస్తున్నారు కాని 72 వ ఫసలీలో, 1962-63లో వసూలుచేసినది ఎంత,

సెస్సులతో కలిపిచూస్తే 17 కోట్ల 50 లక్షల రూపాయిలు వసూలుచేశారు ఆర్థిక మంత్రిగారు 'కాదు' అంటున్నారు మీ బడ్జెటు లెక్కలే చూడండి బడ్జెటు లెక్కలు ఉజ్జాయింపు లెక్కలనుకుంటే ఆడిట్ చేసిన లెక్కలు, అకౌంట్సు చూడండి అందులో 47 లక్షల 29 వేలు ఆబ్కారీ, కొయ్యలపై అమ్మకం దానిని తీసివేసినా, ఈ సెస్సులు కూడా మినహాయించడం ఉద్దేశము దానిని కలిపినప్పుడు 17 కోట్ల 50 లక్షలు వసూలుచేశారు (మంత్రిగారు ఉపులింతలు లేకుండా వింటే రేపు తమ డిపార్టుమెంటుతో సంప్రదించడానికి వీలువుంటుంది)

17 కోట్ల 50 లక్షలు వసూలుచేశారు బడ్జెటు మెమోరాండములో అదనపు సెస్సులు పూర్తిగా మదింపు చేయలేదు దీనిలద్వారా రేపు కోటిన్నర రావడానికి అవకాశం వున్నదని బడ్జెటు మెమోరాండములో యింకొకమాట కూడా వ్రాశారు ఈ లెక్కలను చూసినప్పుడు 8 కోట్లకు దగ్గరుండానే అదనంగా భారం పెరిగిందని మావాదం మీ ప్రచారశాఖాధిపతి చెప్పేది— 10½ కోట్లు మామూలు శిస్తు, 4½ కోట్లు అదనపు శిస్తు, మొత్తం 15 కోట్లు, 2 కోట్లు పాతబకాయీలు అంటున్నారు ఒప్పుకుంటాను ఆ వాదనతోనే నేను ఆరంభిస్తున్నాను మొత్తం 15 కోట్లు మీ డిమాండు అయినట్లయితే పాతబకాయీలు 2 కోట్లు అయితే, మొత్తం 17 కోట్లు అవుతుంది మీరు 72-73లో పెద్ద staff ను పెట్టి బకాయీలు వసూలుచేయాలనే పట్టుదలతో వసూలుచేశారు 71, 72 ఫసలిలో చేశారు చేసి, మా శాసనసభముందు పెట్టిన లెక్కలు ఓమిటో చూస్తే—62 మార్చి ఆఖరికి, అంటే 71 వ ఫసలీ ఆఖరికి 7 కోట్ల 30 లక్షల రూపాయలు భూమిశిస్తు రూపంగా బకాయీలు వున్నవని, ఆడిటర్ జనరల్, అక్కౌంటెంట్ జనరల్ కు రిపోర్టుచేశారు

1963 ఆడిట్ రిపోర్టులో 7 కోట్ల 30 లక్షలు వుంది 1963 మార్చిలో వున్న పరిస్థితి—గత నవంబరులో శాసనసభలో పెట్టిన దానినిబట్టి 3 కోట్ల 50 లక్షలు పాత బకాయిలు వసూలు చేశామని, పాత బకాయి క్రింద 3 కోట్ల 77 లక్షలు మాత్రమే మిగిలివుందని తెలిసింది అంటే, 7 కోట్ల 30 లక్షలు అని వారు చెప్పినది—ఆడిట్ రిపోర్టులో చెప్పినదానికి సరిపోతుంది కాని 63 మార్చికి పాత బకాయి 3 కోట్ల 77 లక్షలు, అదనపు శిస్తువల్ల ఎంత కష్టపడినా వసూలు చేయకుండా వుండడంవల్ల అదనంగా 6 కోట్ల 6 లక్షల రూపాయల బాకీ పెరిగిందని, మొత్తం 9 కోట్ల 83 లక్షలు బాకీ 1963 మార్చి ఆఖరువరకు వుందని చెప్పారు ప్రభుత్వ డిమాండు మొత్తం 15 కోట్లు అయితే వసూలు చేసినది 17½ కోట్లు అని లెక్కలు చెబితే—50 లక్షలు చిల్లరమల్లర కలిపి వదిలేస్తే— రెండుకోట్ల పాత బకాయివుంటే 15 కోట్ల డిమాండు పూర్తి అయిపోతుంది కాని, పాత బకాయి క్రింద మిగిలిన 3 కోట్ల 77 లక్షలలో కూడ 2 కోట్లు వసూలు చేశామన్నారు 17 కోట్లలో 2 కోట్లు పోతే యింకొక రెండుకోట్లు పాత బకాయి క్రింద వుండాలి పాత బకాయి, కొత్త బకాయి—అంతా కలిపి 9 కోట్ల 83 లక్షలు వుంది దీనినిబట్టి మనం నేర్చుకోవలసిందేమంటే— వారు పెంచిన శిస్తు నాలుగున్నర కోట్లు కాదు, పాతబకాయి 15 కోట్లు అయితే,

అదనంగా పెరిగినది నాలుగున్నర కోట్లు అయితే ప్రభుత్వానికి కట్టవలసినది 2 కోట్లు కాని 9 కోట్ల 83 లక్షలు అంటే పదికోట్లు వుండవలసిన అవసరం లేదు 8 కోట్లు అదనంగా పెరిగిందంటే ఇది అదనపు శిస్తువల్ల వచ్చిన బహుమానం తప్ప యింకొకటి కాదని స్పష్టంగా కనబడుతోంది దానికి సమాధానం చెప్పకుండా 4 కోట్ల 50 లక్షల కంటె ఎక్కువ కాదని చెప్పడంలో అర్థం లేదు బ్రహ్మానందరెడ్డిగారు ప్రచారశాఖాధిపతి ఏదో వ్రాశారు, అది పొరపాటు, మా డిపార్టుమెంటు యిప్పుడు ఫైనలుగా లెక్కలు తయారు చేసింది, చూడమంటే నేను ఆశ్చర్యపడనక్కరలేదు. ఎందుచేతనంటే ప్రచారశాఖాధిపతికి రెవిన్యూ డిపార్టుమెంటుకు ఏమి సంబంధం వుండదు డిపార్టుమెంట్సు సరైన లెక్కలు చెప్పకుండా మంత్రులను ఆడిస్తున్నాయా లేక డిపార్టుమెంటులు సరైన లెక్కలు యిచ్చినా వారు వేసిన పన్నులభారం కప్పిపుచ్చడానికి మంత్రులకు వాస్తవం తెలిసివుండికూడ 4½ కోట్లుకంటె పెంచడం లేదని సమాధానం చెప్పాలనుకుంటున్నారో అర్థం కావడం లేదు. వారికి మెజారిటీవుంది, అధికారం వుంది, పదిహేరేండ్లుగా పెత్తనం చేస్తున్నారు, కాబట్టి పదికోట్లుకాదు, యింకా వేస్తామంటే కడతారు కాని వేసినది 5 కోట్లు అని చెబితే ఏ విధంగాకూడ అర్థం వుండదు నాదగ్గర వివరాలున్నాయి నాకు తెలిసినంతవరకు రెవిన్యూ డిపార్టుమెంటువారు సరైన లెక్కలే యిచ్చారు నా దగ్గరవున్న వివరాలను బట్టి చూస్తే 72-73 ఫసలీకి డిమాండు నోటీసులు 17 కోట్ల 50 లక్షలకు కాదు వెళ్లింది, 24 కోట్ల 82 లక్షలకు వెళ్లింది దాని ప్రకారం ఇందులో రెవిన్యూ మంత్రిగారు చెప్పినట్లుగా 13 కోట్ల 97 లక్షల భూమిశిస్తు, సెస్సులు కలపలేదు కాబట్టి, 6 కోట్ల 20 లక్షలు సెస్సులు—ఈ విధంగా 20 కోట్ల చిల్లరకు డిమాండు పాత బకాయి క్రింద 4 కోట్లు కలిపి మొత్తం 24 కోట్ల 82 లక్షలకు డిమాండు పంపించారని, అందులో 17½ కోట్లు వసూలయిందని తెలుస్తోంది మొదటి విషయమేమంటే—ప్రభుత్వం 4 కోట్ల 50 లక్షలు మాత్రమే అదనంగా పెంచాను అనేది వాస్తవం కాదు ప్రభుత్వం 4 కోట్ల 50 లక్షలే పెంచినామంటే అంతకంటె అదనంగా పెంచారని మేము చూపినప్పుడు అదనంగా వున్నదానిని తగ్గించడానికి తయారుగా వున్నారా? చట్టం మొత్తం రద్దు చేయాలనేది మా డిమాండు కాని నాలుగున్నర కోట్ల కంటె అదనంగా వున్నదానిని ప్రభుత్వం తగ్గించడానికి తయారుగా వుందా? అయితే పాలసీ స్టేటుమెంటు చేయమనండి ప్రజల దగ్గర నాలుగున్నర కోట్లు అని చెబుతూ ఇక్కడ 8-9 కోట్లు పెంచుకుంటూపోతే ఎట్లా? ఇప్పుడు నాలుగున్నర కోట్లు వరకు కట్టడానికి తయారు అనికాదు మేము చెప్పేది వారు చెప్పిన వాదనకైనా వారు నిలబడతారా అని అడుగుతున్నాను మంత్రివర్గం 2 వ తేదీన సమాధానం చెప్పవలసివుందనుకోండి 29 వ తేదీన కొత్త మంత్రివర్గం వస్తోంది ఇది ఒకరికి తెలియకుండా యింకొకరు ఆలోచిస్తున్నారని నేననుకోవడం లేదు పాత మంత్రివర్గం, కొత్త మంత్రివర్గం అనేది లేకుండా కాంగ్రెసు మంత్రివర్గం రెండవ తేదీనైనా యీ విషయం గురించి ఏమి చేయదలచుకున్నారో చెబుతారా? నాలుగున్నర కోట్లు అంటున్నారు కాబట్టి, అంతకంటె అదనంగా వున్నది రద్దు చేస్తారా? వసూలు

చేసిన సెస్సులన్నీకూడ స్థానిక సంస్థలకు యివ్వాలని చెబుతూ రెండు కోట్లు ఒకటిన్నరకోట్లు యిస్తున్నాము రానిని లెక్కలలో ఎందుకు చేస్తున్నారు? మిగిలినది జనరలు బడ్జెటులో ఎందుకు కలుపుతున్నారు? ఇతర పద్ధతులమీద యిస్తే అది వేరు, కాని యీ విధంగా లెక్కలు ఎందుకు తయారు చేస్తున్నారో అర్థం కావడం లేదు ఇప్పుడు రైతాంగం సెస్సుల క్రింద, శిస్తుల క్రింద మొత్తం 14-16 కోట్లు కాదు, 20 కోట్ల చిల్లర కడుతున్నారని స్పష్టంగా అర్థం చేసుకోవాలి ప్రభుత్వం చెప్పే రెండవ వాదన ఏమంటే—రైతాంగం మీద మొత్తం పడిన భారం ప్రభుత్వానికి వచ్చే మొత్తం ఆదాయంలో 20 శాతం కంటె ఎక్కువ లేదు, మిగిలిన వారంతాకూడ కట్టుతున్నారు అని ఇది బాధ్యత లేనివారు, లేక కొత్తగా ఎకనమిక్స్ విద్యార్థిగా చేరిన వారు చెబితే యింకా స్టడీ చేయలేదు, పోనీలే అని త్రోసివేయవచ్చు గాని ఐ ఎ ఎస్, ఐ సి ఎస్, ఆఫీసర్సు 30-40 ఏండ్ల నుంచి బాధ్యతలో వున్నవారు, 30-40 ఏండ్లుగా మంత్రివర్గంలో వున్నవారు యీ వాదన ప్రజలముందుకు తేవడం చాల అన్యాయం, చాల దారుణం అని చెప్పవలసి వున్నది రైతులు కట్టేది భూమి శిస్తు ఒకటేనా అని అడుగుతున్నాను స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ డ్యూటీలు ఎవరు కట్టుతున్నారు? 50 లో 70-75 కోట్లు వుండే ఎక్సైజు పన్నులను ఢిల్లీ ప్రభుత్వం 700 కోట్ల రూపాయల వరకు పెంచేసింది కిరసనాయిలు, పొగాకు, బెల్లం, చక్కెరలమీద పన్నులన్నీ రైతులు కట్టడం లేదా? అమ్మకం పన్ను ఏ విధంగా పెరిగిందో చూడండి దేశంలోనేగాక, మన రాష్ట్రంలో ఎంత పెరిగిందో చూడాలి అమ్మకం పన్ను అని ప్రధానంగా ధాన్యంమీద వేస్తున్నది ఎవరు కట్టుతున్నారు? సామాన్య రైతులు కట్టుతున్నారా లేక బయటివారు కట్టుతున్నారా? ఉత్పత్తి పన్నులు అమ్మకం పన్నులు గ్రామ సీమలలోని రైతాంగం మీద పడుతున్నాయి పట్టణ వాసులుకూడ కొంత కట్టితే కట్ట వచ్చు జనాభా ఎక్కడ వుంటారో, ఎక్కడ ఎంత వస్తువులు ఉపయోగిస్తారో అక్కడివారు కట్టుతూనే వున్నారు వర్తకులకు సేల్సు టాక్సు వున్నట్లుగా, మిగతా సామాన్య ప్రజలకు సంబంధం లేనట్లుగా, పరోక్షపు పన్నులు ఏ కొద్ది మందో కట్టుతున్నట్లు, సామాన్య రైతులు, ప్రజలు కట్టనట్లు చిత్రించి రైతాంగం ప్రభుత్వం మొత్తం ఆదాయంలో నూటికి 19 పాళ్లు మాత్రమే కట్టుతున్నారని చెప్పడం వాస్తవం కాదు వివరాలలోనికి లెక్కలలోనికి పోదలచుకోలేదు I C S ఆఫీసర్లు, I A S ఆఫీసర్లు, 20, 30 సంవత్సరాలుగా రాజకీయాలలో ఉన్న మంత్రులు ఇలాంటి వాదనలు ప్రజల ముందు పెట్టి పెద్ద ఆర్థిక సిద్ధాంతాలుగా చెప్పడం బాగాలేదు I C S ఆఫీసర్లు, I A S ఆఫీసర్లు ఇటువంటి వాదనలు తెచ్చినారంటే వారికి పెద్ద పెద్ద economics degrees కూడా ఇవ్వడం బుద్ధి తక్కువ అవుతుంది ఆ డిగ్రీలు క్యాన్సిల్ చేయడానికి ప్రభుత్వం చట్టం తెస్తే బలపరచడానికి మేము సిద్ధంగా ఉన్నాము! ఒకవేళ ఉద్యోగులు ఏమి చెప్పినా ప్రజలలో తిరిగే రాజకీయ నాయకులు ప్రజలముందు ఇట్టి వాదనలు చేయరాదనేది నా గట్టి అభిప్రాయంగా చెప్పవలసి ఉంది అదనపు భూమిశిస్తు గురించి సత్యాగ్రహం జరుగుతోంది.

అందులో బంజరు భూముల పంపకం గురించి కూడా ఉంది బంజరు భూములను గురించి సరియైన లెక్కలకై 7, 8 సంవత్సరాలుగా అడుగుతున్నాము కాని సరియైన లెక్కలు రావడంలేదు ఒకసారి ఇచ్చిన లెక్కలకు మరొకసారి ఇచ్చిన లెక్కలకు సరిపోవడంలేదు డిపార్టుమెంటులు చెప్పినదే వేదవాక్యంగా ఉంటున్నట్లు అనుకోవాలి ఎకనమిక్సు బ్యూరోవారు ఒక లెక్కలు, రెవెన్యూ వారు మరొక లెక్కలు, శాసనసభలో మరొక లెక్కలు ఈ విధంగా ఉంటున్నది బంజరు భూములను పంచిపెట్టాలని ప్రభుత్వం అంటున్నారు అది వాస్తవమేనా? 1952 నుంచో 1954 నుంచో 1962 ఆఖరువరకు 21 లక్షల ఎకరాలు పట్టాలు ఇచ్చాము అంటున్నారు ఇకపోతే ప్రాజెక్టుల క్రింద 8 లక్షల ఎకరాలు, వేరే సాగుకు లాయకీ అయినవి 7 లక్షల ఎకరాలు, మొత్తం 15 లక్షల ఎకరాలు పంచవలసి ఉంటుందని అంటున్నారు మిగిలినది పంచడానికి లేదు అంటున్నారు మేము పదేపదే అడుగుతున్నాము ఆ విధంగా పంచడానికి వీలులేకుండా ఎంత ఉన్నది? ప్రాజెక్టుల క్రింద 8 లక్షల ఎకరాలు వున్నాయి అంటున్నారు సహకార సంఘాలకు కేటాయించాము కాబట్టి పంచడానికి వీలులేదు అంటున్నారే కాని 250 ఎకరాలకు మించి ఎన్నిలక్షల ఎకరాలున్నాయంటే చెప్పరు ఈ విధంగా ఎన్నిలక్షల ఎకరాలున్నాయో చెప్పరు గ్రామసీమలలో వుండే ప్రజానీకం కాస్త ఒకపూట గంజినీళ్లు అయినా త్రాగి బ్రతకాలంటే భూమిలేని వ్యవసాయ కూలీలకు చేతివృత్తులవారికి — భూస్వాములవద్ద అదనంగావున్న భూమిని తీసుకుని వారికి ఇస్తారనేది ఎన్నిమాటలు చెప్పినా ఆచరణలో సున్నకు సున్న, హళ్లికిహళ్లి అని మాకు తెలుసును — భూస్వాములనుంచి కాకపోయినా బంజరులనైనా పంచి ఇస్తేనే, మెట్ట అయితే ఏ అయిదు ఎకరాలో, నీటిపారుదల వుంటే ఏ రెండు ఎకరాలో ఇస్తేనే, ఆ కుటుంబం అంతా కష్టపడి పనిచేసుకుంటే ఇతరులపై ఆధారపడకుండా గంజినీళ్లు అయినా త్రాగ గలుగుతారు ఇదేమీ వాదన దానికి 21 లక్షల ఎకరాలు పంచిపెట్టాము, ఇక 15 లక్షల ఎకరాలు మాత్రమే వున్నాయి, మిగిలినది ఇవ్వడానికి లేదు అంటున్నారు మిగిలినది ఎంత ఉన్నది, ఎందువల్ల ఇవ్వడానికి లేదు అనేది సమస్య 250 ఎకరాలకు మించిన వాటిని సహకార సంఘాలకు కేటాయించాము అంటున్నారు ఆ పేరుతో బంజరులను పంచకుండా వుండడానికి ఈ మాటలను చెబుతున్నారే తప్ప ప్రస్తుత పరిస్థితులలో మనదేశంలో సహకార వ్యవసాయ క్షేత్రాలు జయప్రదం కావు మొత్తం సమాజాన్ని మార్చినపుడే సహకార పద్ధతి జయప్రదం అవుతుంది తప్ప లక్షలు, కోట్లు సంపాదించడానికి అవకాశం వుండే సమాజంలో సహకార క్షేత్రాలు సరిగా పనిచేస్తాయనుకోవడం అర్థంలేని మాట ఆమాట చెప్పి వ్యవసాయ కార్మికులకు భూములు ఇవ్వకుండా చేస్తున్నారనేది మా వాదన అసలు సహకార క్షేత్రాలకోసం కేటాయించినవి ఎన్ని ఎకరాలున్నాయో చెప్పండి చెరువులో తట్టు భూములు ఎన్ని ఉన్నాయో చెప్పండి అడవులుగా భూములు నమోదై ఉంటాయి, అక్కడ చెట్లు వుండవు, ఏమీ ఉండవు ఆ భూములను కష్టపడి సాగుచేసుకునే వారికి ఇవ్వాలంటే అడవులుగా రిజర్వ్ అయినాయి కాబట్టి ఇవ్వము అంటారు. జమీందారీ ప్రాంతాలలో ఎన్నో

భూములు అట్లా ఉన్నాయి సర్వేబట్టి ఫారెస్టులంటారు తెలంగాణాలో సాగుకు పనికి వచ్చేది 10% భూమిని గైరాన్‌గా ఉండాలని, పశువుల మేతకు అట్లా ఉండడం అవసరమని చెబుతున్నారు మనుష్యులకు మేత, తిండి లేక బాధపడుతూంటే పశువుల మేత కారణంగా చెబుతున్నారు అయిదు ఎకరాలు మెట్ట సేద్యం చేసుకునే పేదరైతు ఏ జొన్నలో సజ్జలో పండించుకొని తానుతిని చొప్పతో గేదెను దూడను మేపుకోవడానికి అభ్యంతరం ఏమిటి? ఆ విధంగా పశువుల గ్రాసానికి ఇబ్బంది ఉండదన్నా ఇవ్వరు గైరాను భూములను ఎందుకు పంచరు? అసలు బంజరులను పంచము, అది మా ఇష్టం, మా సిద్ధాంతం అంటే వేరే సంగతి రివెన్యూ మంత్రిగారు ఇందాక చెప్పారు రీజినియల్ కమిటీ వారు ఏకగ్రీవంగా తీర్మానం చేయవచ్చు, ప్రభుత్వం అంగీకరించడం లేదని చెప్పారు రీజినియల్ కమిటీలో మంత్రులు కూడా లేరా అని అడుగుతున్నాను తెలంగాణా మంత్రులు రీజినియల్ కమిటీలో వ్యతిరేకించకుండా అంగీకరించడం, కాంగ్రెసు సభ్యులు కమ్యూనిస్టు సభ్యులు అక్కడ ఏకగ్రీవంగా 10% నుంచి 5% కు గైరాను తగ్గించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయడం, తరువాత గవర్నమెంటు అంగీకరించడం లేదని త్రోసి వేశామనడం — ఇది సరియైన సమాధానం అవుతుందా? సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా ఉండగా 10% ను 5% కు తగ్గిస్తామని హామీ ఇచ్చారు కళా వెంకటరావుగారు రివెన్యూ మంత్రిగా ఉండగా కూడా చెప్పారు ఇపుడు ఎందుకు త్రోసి పారేశారు? పేదప్రజల పశువుల మేతకనే పేరుచెప్పి భూస్వాముల పశువులు గ్రామాల్లో ఇష్టం వచ్చినట్లు తిరగడానికి ఈ గైరాన్ పచ్చికబీళ్లు ఉండాలంటున్నారు తప్ప మరొకటి కాదు సాగుచేసుకునే పేదప్రజలకు పట్టాలు లేకుండా చేయడానికి ఇది ఉపయోగపడుతోంది తెలంగాణాలో కూడా వేలకొలది గ్రామాలలో 10% గైరాన్ భూములనేవి లేవు సాగుదార్లు చేసుకుంటూనే ఉన్నారు అటువంటప్పుడు ఎందుకు ఈ రకంగా పట్టుబడుతున్నారు బంజరు భూముల లెక్కలను గురించి చెబుతాను Bureau of Economics and Statistics వారు ప్రభుత్వం తరఫున 1962–63 కు ఒక handbook of statistics అని వేశారు రివెన్యూ డిపార్టుమెంటువారు seasonal crops కు సంబంధించి ఇచ్చిన లెక్కలు ఉన్నాయి అందులో 34 వ పేజీలో land utilization భాగంలో బంజరులు ఎన్ని వున్నాయో స్పష్టంగా కనబడుతుంది 34 వ పేజీలో అంకెలు హెక్టర్లలో వున్నాయి $2\frac{1}{2}$ పెంచితే ఎకరాలు అవుతుంది అనుకోండి అడవులు మొత్తం ఆంధ్రదేశంలో 1955-56 లో 56 లక్షల 62 వేల హెక్టర్లు వుంటే (అంటె సుమారు 130 లక్షల ఎకరాలు) ఇప్పుడు 58 లక్షలు 47 వేల హెక్టర్లు అయినవి అంటే మనదేశంలో భూములను సుక్షేత్రం చేసేబదులు అడవులను పెంచుతున్నామన్న మాట 56 లక్షల హెక్టర్ల నుంచి 58 లక్షల హెక్టర్లకు అడవులు పెరిగాయి సాగుచేసే భూములను అడవులుగా చేయాలి, అట్లాగే దేశం బాగుపడుతుందని ఎవరైనా అనుకుంటె అనుకోవచ్చును కాని దానితో నేను ఏకీభవించను Barrer and uncultivable land 1955-56లో 29 లక్షల 32 వేల హెక్టర్లు వుంటే ఈ రోజు 23 లక్షల 60 వేల హెక్టర్లు తగ్గింగి కొంత అడవులలో కలిసి ఉండవచ్చును, వ్యవసాయేతర పనులకు పెరిగి

ఉండవచ్చును ఈ కారణాలలో దేనివల్లనైనా తగ్గివుండవచ్చును అదికూడా సమస్యకాదు Cultivable waste -సాగుకు పనికి వచ్చే భూమి ఎంత ఉందనేది చూస్తే - 1955-56 లో 16 లక్షల 67 వేల హెక్టర్లు ఉంటే (అంటే సుమారు 42 లక్షల ఎకరాలు అవుతుంది) 1960-61 లో కూడా 16 లక్షల 27 వేల హెక్టర్లు ఉన్నట్లు తెలుస్తున్నది అంటే 1960-61 లో కూడా 42 లక్షలు ఎకరాలు ఉన్నాయని స్పష్టంగా కనబడుతూనే ఉందికదా, Permanent pastures and other grazing land-అంటే గైరాను భూములు, పచ్చిక బీళ్లు, కంచెలు 1955-56 లో 11 లక్షల 71 వేలు ఉంటే ఇపుడు 12 లక్షల 4 వేలు ఉన్నది అంటే పెరిగింది 30 లక్షల ఎకరాల బీళ్లు ఇంకా ఉన్నాయని కనబడుతోంది అంటే 42 లక్షల ఎకరాలు సాగుకు పనికి వచ్చే బంజరు భూములు, 31 లక్షలు ఎకరాలు పచ్చిక బీళ్లు క్రింద నమోదు అయినవి కాక అడవులక్రింద నమోదు అయి వ్యవసాయానికి సాధ్యంకాని వుంతలు డొంకలు ఉన్నాయి ఇందులో దారికి కావలసిన చిన్న డొంకలు, కాలువగట్లక్రింద పోరంబోకులు ఇటువంటి నిషిద్ధ భూములు ఇందులో చేరలేదు అవి land not available for agriculture లో పడతాయి ఆ భూములన్నీ కలుపుకుని అడవి బంజరులుగా నమోదు అయినవి కలుపుకుంటె, ప్రభుత్వం ఉదారమైన పాలసీ తీసుకుని పెద రైతులకు వ్యవసాయ కూలీలకు 4 ఎకరాలో 3 ఎకరాలో మెట్ట ఇస్తే ఏ సజ్జలో, రాగులో, జొన్నలో ఎకరానికి బస్తా పండినా ఏటేటా నాలుగు బస్తాల గింజలు వస్తే దేశానికి సగానికి పైగా వుండె వ్యవసాయ కార్మికులు, పేద ప్రజలు ఏదో గంజి నీళ్లు త్రాగుతారు అంటే ఎందుకు అడ్డంగా నిలబడాలని అడుగుతున్నాను ఏ రకంగానూ నష్టంలేనిదానికి యివ్వడానికి ఎందుకు వెనుకంజ వేస్తున్నారు బంజరు భూములను పంపకం చేయండి చేస్తామని ప్రజలతో అంటున్నారుగాని వాయిదా వేస్తున్నారు అప్పుడు వ్యవసాయ కార్మికులు, పేద ప్రజలు ఏమి చేయాలి ? సంవత్సరం పొడుగునా పని దొరికే అవకాశం లేదు 1955 వ సంవత్సరంలో ప్లానింగు కమీషను నియమించిన అగ్రికల్చరు లేబరు రెండవ ఎన్క్వయిరీ కమిటి రిపోర్టు చెప్పెట్టు అగ్రికల్చర్ లేబర్ ఎన్క్వయిరీ కమిటీ రిపోర్టు చూడండి ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ కార్మిక కుటుంబానికి భార్య, భర్త, బిడ్డలు పని చేస్తే 384 రూపాయిలు సగటున సంవత్సరానికి ఆదాయం వచ్చేది రోజుకు రూపాయికంటె ఎక్కువ లేదు అని చెబుతున్నప్పుడు రూపాయితో బ్రతుకలేమని తెలుసును కాంగ్రెసు ప్రభుత్వం ప్రకటించిన statistics ప్రకారం ఒక మనిషి ఆరోగ్యంగా జీవించాలంటే రోజుకు తలకు రూపాయి తిండి తినాలి ఒకపూట గంజినీళ్లు త్రాగడానికి మూడు నాలుగు ఎకరాలు బంజరు భూములు యిస్తే ఏ భూస్వామికి వెనువెంటనే దెబ్బ తగులదు ప్రభుత్వానికి వచ్చే నష్టంలేదని చెబితే దానికికూడా కాదని చెప్పేసి మాకున్న ప్రాజెక్టులు వచ్చినపుడు వేలం వేస్తామనో సహకార క్షేత్రాలు పెడతామనో, అడవులు పెరగాలి పెరగడానికి సాధ్యంకానిచోటకూడా అడవులు పెంచుతామనో అని మాటలు చెబితే ఉపయోగం ఏమిటి ? ఇప్పుడు 1961-62 క్రాప్ అండ్ సీజన్, రివిన్యూబోర్డు లాండ్ యుటిలైజేషన్ క్రింద యిచ్చిన లెక్కలు చెప్పాను. అందుచేత ప్రభుత్వం

బంజర్ల విషయం చర్య తీసుకోవాలి రివిన్యూ మంత్రిగారు సత్యాగ్రహం ముందు బంజర్ల పంపకం గురించి ఆలోచిస్తామని అన్నారు ఇవ్వాళ ఉపన్యాసం చూస్తే ఆలోచనా లేదు, ఏమీలేదు గైరాను భూమిని తెలంగాణా రీజియనల్ కమిటి 5 % తగ్గించాలని రికమెండు చేసినా ఆలోచించి అన్ని విషయాలు దృష్టిలో పెట్టుకుని తీసివారేశామని ఫైనలుగా చెబితే వ్యవసాయకార్మికులు పేద ప్రజలు ఏమిచేయాలి ? స్వరాజ్యం వచ్చి 16 సంవత్సరాలయినా ఇదే విధముగా పరిస్థితి ఉన్నది అంటే ఏమిచెయ్యాలి ? ప్రాజెక్టు భూములను వేలం వేస్తాంగాని యిచ్చేది లేదు అని శాసన సభలో చెబితే ఏమి చేయాలి వ్యవసాయ కార్మికులకు పని చూపించలేము వారు ముందు నాలుగు నెలలు పస్తులు ఉండవలసినదేనా? రివిన్యూ మంత్రిగారు ఇంకొకటి చెప్పారు ఆంధ్రప్రాంతంలో జనాభా పెరిగిపోతోంది తెలంగాణాలో బంజరు భూములను పచ్చిక బయళ్లకు విడిచిపెట్టి ఆంధ్రలో ఇండ్ల స్థలాలను యిస్తామన్నారు చాల సంతోషము తిండిలేకుండా మల మల మాడ్చి తెలంగాణాలో ముప్పది సంవత్సరాల తరువాత జనాభా పెరిగితే ఇండ్ల స్థలాలు యిస్తామని చెబితే అది ఏమి వాదన? ఆంధ్ర ప్రాంతంలో ఇండ్ల స్థలాలు యిచ్చారా అని అడుగుతున్నాను అది లేదే, భూమి సేద్యం చేసుకోడానికి లేదు ఇండ్ల స్థలాలు లేవు కాలువగట్ల దగ్గర రైలుగట్లదగ్గర జీవిస్తున్నారని తెలుసును ఆ విధముగా జీవిస్తే భారత దేశానికి గౌరవమా అని అడుగుతున్నాను రోడ్ల ప్రక్కన కాల్వను ప్రక్కన పాకలు వేసిన స్థలాలు తెలుసును రెండు గజాలు స్థలం ఉంటే అక్కడ వేసుకొని బ్రతుకుతున్నారు అనే సంగతి తెలుసును గ్రామాలలోచూస్తే కనబడుతుంది ప్రభుత్వం ఏమి చేసినది ? మెట్టభూములు మూడు నాలుగు ఎకరాలు యిస్తే బ్రతుకుతామంటే బ్రతుకకపోతే త్వరగా చావండి అనడమే ప్రభుత్వ విధానమా? లేకపోతే ఏమిచేయాలి అని అడుగుతున్నాను చేయవలసినది ఏమంటే రైలు గట్ల దగ్గర కాలువగట్ల దగ్గర అసహ్యమైన స్థలాలలో వేసుకునే దానికి బదులు రోడ్ల సుద్దనే వేసుకోండి, మంత్రుల బంగళాలలో గార్డెన్సు ఉంటాయి సంవత్సరానికి 50 వేలు, లక్ష రూపాయలు ఖర్చుపెడతారు అక్కడవేసుకోండి అని చెప్పమంటారా చెప్పండి, ఆ విధముగా చెబితే సత్యాగ్రహం చేస్తున్నారు చట్టానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారంటే ఏమి చేయాలి ? సమస్యను పరిష్కరించడానికి మార్గం ఏమిటి ? 16 సంవత్సరాలు ఓపిక పట్టారు ఇంకా ఎంత కాలం ఓపిక పట్టాలి ? ధాన్య వర్తకుల సమావేశంలో శ్రీ సంజీవరెడ్డిగారు చెబుతూ ధరలు పెరుగుతున్నాయి ఆపకపోతే విప్లవం వస్తుంది ప్రజలు ఆకలితో ఉన్నారని అన్నారు వర్తకులు, మిగిలినవారు ఎంతవరకు బాధ్యులు అన్న విషయానికి అవతల వస్తాను బంజరు భూముల విషయంలో ఎందుకు ఆ విధముగా చేస్తున్నారో అర్థం కనపడడం లేదు క్రొత్తగా పన్నులు వేయవలసిన అవసరం లేదు క్రొత్త చర్యలు తీసుకోవలసిన అవసరం లేదు అన్యాయంగా భూస్వాములు ఆక్రమించుకున్న భూములు విడిచి పెట్టాలి తప్ప ఎవరికీ నష్టంలేదు కోటి ఎకరాలు ఉన్నప్పుడు 20 లక్షలు పంచాము, మిగతాది పంచడానికి సాధ్యంకాదని చెప్పారు, చైనాతో పోరాడిన సైనికులకు కేటాయించామన్నారు. ఆంధ్ర దేశంనుంచి ఎంత మంది వెళ్ళారు ?

20 వేల మంది వెళ్లారా ? 30 వేల మంది వెళ్లారా ? ఇంకా 70 వేలమంది వెళ తారని అంచన వేసినా లక్ష మంది వెళుతారు ఒక్కొక్కరికి 5 ఎకరాల చొప్పునేందా యిస్తారు అయిదు లక్షల ఎకరాలు పోను మిగితాది పంచండి దానికోసం బంజరు భూముల పంపకాన్ని ఆపుచేశాము, పంచేది లేదని చెబితే బీద ప్రజలు ఏమి చేస్తారు ? ఓపిక పట్టండి అంటే చేతకాకపోతే ఓపిక పడతారు, చస్తారు దేనికోసం కాంగ్రెసుపార్టీ పనిచేసేది ? దేనికోసం ఏపార్టీ అయినా దేశంలో ఉండేది ఈ రోజున సత్యాగ్రహం చెస్తూంటే మాకు శక్తి ఉంది కాబట్టి అణచి పా రేస్తామంటే శక్తిరేపనడం లేదు ఈ రోజున అణచవచ్చు శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పినట్లు ఆకలితో బాధపడిన ప్రజలను ఎల్లకాలం అణచ డానికి సాధ్యంకాదు ఆయన చెప్పారు ఇదే రకంగా తిండిగింజల ధరలు పెరు గుతూపోతే మనమంతా తుడుచుకుపోతాం తిరుగుబాటు వస్తుంది ఎవరు కంట్రోలు చెయలేరు కమ్యూనిస్టులు చెప్పనంత మాత్రాన రంగానికి వస్తారని భ్రమపడితే అదిచాల తప్పు సామ్రాజ్య వాదులు మహాత్మాగాంధీ చెబితే స్వరాజ్యం కావాలని లంటున్నారనేవారు ఆరోజునవారికి మనం చెప్పిన పాఠం ఏమిటి ? ప్రజల కష్టాలగురించి ఆలోచిస్తున్నారా అంటే ఆలోచించడం లేదని చెప్పవలసి వస్తున్నది బంజరు భూముల పంపకంగురించి మాయూలు సంభాషణలలో శాసనసభ వేదిక మీద మంత్రులు తిరిగి ఆలోచిస్తామని చెప్పినవారు ఆ ఆలోచన నుంచి ఎందుకు పోవలసిన అవసరంవచ్చిందో కనపడడంలేదు ఒకపూట గంజి నీళ్లు త్రాగితే భూస్వాములు యిచ్చే కూలిరేట్లకు రారు, మా కాళ్ళమీద మేము నిలబడతామని గ్రామసీమలలో వ్యవసాయ కార్మికులు అంటారని భయంవేసి కేవలం భూస్వాములకోసం చేయాలని తయారైనారా అని అడుగుతున్నాను లేకపోతే ఏమిటిది ? మంత్రిగారు మాముందు Review of Economic trends during the year 1963 అని చెప్పారు బడ్జెటు ఉపన్యాసంలో కూడా చెప్పారు ధరలు 1962 కంటె 1963లో తగ్గుముఖాన్ని పట్టాయని చెప్పారు వారు ఉపన్యాసం చదివేముందు—డిపార్టుమెంటు వారే బాధ్యులని ఒప్పుకుంటాను-చదివే ఆమోదాన్ని తెలిపారా అని అడుగుతున్నాను ధరలు 1962 కంటే 1963 లో తగ్గుముఖం పట్ట యట! Statistics Department తయారుచేసిన దానిని బట్టి Statement showing the annual average state wholesale prices average of 12 months-of important commodities in Andhra Pradesh for the year ending December 1963 అని శుభ్రంగా Economic Review లో ఇచ్చారు. బడ్జెటు ఉపన్యాసంలో చెప్పారు ఇది వారు ఫిబ్రవరి 21 తేదీన చదివారు డిసెంబరు 1963 ఆఖరుదాకా అన్నమాట Average లోతుపాతుల లోకి పోతే హుసేనుసాగరు చెరువు ఎగటులోతు నాలుగైదు గజాలుందని తేల్చేసి దిగితే ఏమి కొంపములుగుతుందో అదే పరిస్థితి మంత్రిగారైన వారికి డిపార్టు మెంటు సలహా యిస్తున్నదని చెప్పకతప్పదు ఎవరికి కావలసినవీ సగటు లెక్కలు. ఎవరిని బుకాయించడానికి ఈ లెక్కలుచెప్పారు 1962 కంటె 1963 లో ధరలు తగ్గుముఖం పట్టాయా ? సీతయ్యగుప్తగారి కొట్టునుంచి ధరలు చదువు తాను ఏ కొట్టునుంచి అయినాసరే తీసుకోవచ్చు, కాని సీతయ్యగుప్తగారు

కాంగ్రెసు ఎం ఎల్ ఎ శాసనసభలో గత పది సంవత్సరాల నుంచి ఉన్నవారు కాబట్టి బజారు ధరలు అక్కడ ఉన్నవి చదువుతాను "ఆంధ్ర భూమి"లో ప్రచురించ బడినవి చదువుతాను మరే భూమిలోనైనా అయితే లెక్కలు తప్పు అని అంటారు 24 ఫిబ్రవరి నాడు అమ్మిన ధరలు ఇవ్వబడినవి కాని ప్రభుత్వము 1963 లో ధరలు తగ్గుముఖముగా వున్నవని చెప్పినది Average అని చెప్పి 4 అడుగులలోతు మాత్రమేవుంది ఫరవాలేదు బ్రహ్మానందరెడ్డిగారు 5½ అడుగుల ఎత్తువున్నారు కాబట్టి రొమ్ముమవరకు నీరువస్తుందని చెప్పిన రీతిగావున్నది దీనిని చూస్తే ప్రజల ఆకలిదప్పులను గురించి ప్రభుత్వము తీవ్రముగా ఆలోచిస్తున్నదని అనుకోడానికి వీలువున్నదా అని అడుగుతున్నాను కొన్ని లెక్కలు చదివి వినిపిస్తాను మొదటి రకము బియ్యము 1962 లో రూపాయలు 67 82 న పైవున్నది, రూపాయలు 62 74 న పైసలకు తగ్గిపోయినదని చెప్పారు సీతయ్య గుప్తగారి కొట్టులో మొదటిరకము సన్నబియ్యము 74 రూపాయలకు తక్కువ కాకుండా రు 85 ల వరకు వుంది రు 62 లకు 74 లకు తేడా రూ 12 లు వుంది దీనిని తగ్గినదని అంటారా? ఈ లెక్కలు ఎందుకుఅని అడుగుతున్నాను రెండవ రకము బియ్యము అక్కుళ్లు క్వింటాలు రూ 58 ల నుంచి రూ 57 లకు పడిపోయినదని చూపుతున్నారు ఆదిచూశాను అక్కుళ్లు రూ 57 ల నుంచి రూ 62 ల వరకు వుంది రూ 5 ల తేడా అంటే కొనుక్కొనే వారికి చాలా బాధగా వుంటుంది జొన్నలు రు 39 ల నుంచి రు 36 లకి పడిపోయినదని చెప్పారు ఈ రోజున పచ్చజొన్నలు రు 43 లు అమ్ముతున్నది తెల్లజొన్నలు రు 52 50 న పైవున్నది అందువల్ల జొన్నలు రు 36 లకు పడిపోయినదని అంటే రు 60 లు, రు 70 లు వచ్చే చిన్న ఉద్యోగస్థులు ఎలా జీవిస్తారో ఆలోచించవలసి వున్నది సజ్జలు, రాగులు ధరలు ఇవ్వలేదు వారు అమ్మడము లేదనుకోండి ఎర్ర కందులు రు 48 ల నుంచి రు 54 లకు పెరిగినది అన్నారు కాని ఈ రోజున రు 73 ల వరకు ధర వుంది రు 54 లకు, రు 74 లకు ఎంత తేడా వున్నదో ఒకసారి ఆలోచించండి మినుగులు రు 66 ల నుంచి రు 73 లకు పెరిగినవి పెసలు రు 47 లకు పడిపోయినదని అన్నారు ఈ రోజున రు 68 లు అమ్ముతోంది శనగలు రు 48 లకు పడిపోయినదని అన్నారు ఈ రోజున రు 63 లు అమ్ముతున్నది చింతపండు రు 80 ల నుంచి రు 60 లకు పడిపోయినదని అన్నారు నాసిరకం చింతపండు రు 67 లకు తక్కువ కాకుండాను, మంచిది అయితే రు 100 లు వుంది ఈరకముగా జీవితావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నవి కేంద్ర ప్రభుత్వము ఏమిచేస్తుందనేది అలా విడిచిపెట్టండి 1962 కన్న 1963 లో పెరిగాయి 1963 కన్న 1964 లో విపరీతముగా పెరిగిపోతున్నవి చిన్న రైతులను గ్యారంటీ చేసేదానికి పెద్ద రైతుల నుంచి వసూలు చేస్తారా? పెద్ద రైతులనుంచి వసూలు చేస్తే చిక్కు వస్తుంది. ఎన్నికలలో ఇబ్బంది కలుగుతుంది అందువల్ల వారిని నొప్పించకూడదు అని అనుకొన్న ప్రభుత్వము ఏదో విధముగా ఈ నష్టాన్ని భరించుకొని చౌక డిపోల ద్వారా జీవితావసర వస్తువులను సామాన్య ప్రజలకు అందుబాటులో వుండే విధముగా చేయడానికి తయారుగా వున్నదా అంటె లేదు. 800 కార్మికులకు

పైన వున్న ప్రతి ఫ్యాక్టరీ దగ్గర చౌకడిపోలు పెట్టాలని Tripartite Committee నిర్ణయము వున్నది ప్రభుత్వము అటువంటి షోట్ల డిపోలు పెట్టడానికి ఎందుకు నిర్ణయము తీసుకోలేదు? ఈ చౌక డిపోలలో ధరలు ఏ విధముగా వుండాలనేది నిర్ణయించరు అలాంటపుడు వాటివల్ల లాభము ఏమిటి? హైదరాబాదులోను, కొత్తగూడెములోను డిపోలు పెడితే చాలదు గ్రామాలలో చౌకడిపోలు పెట్టి సామాన్య ప్రజలకు అందుబాటులో లేని వస్తువులను యిచ్చేదానికి తయారు కాలేదు ధరలు ఏ మోతాదులలో పెరిగినవో అదే మోతాదులో జీతాలను పెంచాలని చిన్న ఉద్యోగస్థుల డిమాండు వుంది ప్రభుత్వము దానికి పూను కొన్నదా? రు 150 ల వరకు జీతము వున్నవారికి రు 5 లు, రు 151 ల నుంచి రు 300 వరకు వున్నవారికి రు 6 లు కరువు భత్యాన్ని పెంచారు ప్రభుత్వము దగ్గర డబ్బులేదనే వాదనను తీసుకొనిరాకండి 1959లో వున్న ధరలను ఈరోజున వున్న ధరలను చూడండి వారి జీవిత స్థాయిని పెంచాలని వారు అడగడములేదు 1959 లో వున్న జీవితస్థాయి అయినా పడిపోకుండా జీతాలను పెంచాలనే కోరిక న్యాయమైన కోరిక అంటారా కాదా అని అడుగు తున్నాను ఇక అటానమస్ కార్పొరేషన్సు అని చెప్పి వాటిలో పనిచేసేవారికి ఈ హెచ్చింపు వర్తించదు అని అంటారు Road Transport Corporation, Electricity Board మొదలైన కార్పొరేషన్సు అటానమస్ బాడీస్ అని అంటారు రేపు ఇర్రిగేషన్ బోర్డును పెట్టి దానినికూడ ఆటోనమస్ బాడీ చేస్తారేమో తెలి యదు ఈ రకముగా అటానమస్ బాడీస్ అని చెప్పి పెంచిన 5, 6 రూపాయలు వారికి ఇవ్వడములేదు కరువు భత్యాన్ని జీతముతో కలిపినపుడు Electricity Departmentలో పనిచేసే workers కి ఇవ్వలేదు వారు గవర్నమెంటు ఉద్యోగస్థులు కారు అనిచెప్పారు ఈ రోజునపెంచిన రు 5 లను గురించి చీఫ్ ఇంజనీరుకు ఫోన్ చేసి అడిగితే ఈ workers కి వర్తిస్తుందా లేదా అనేది కనుక్కొని చెబుతాను అన్నారు P W D workers కి apply కాదు ఇలా చాల కేటగరీస్ కి apply కాకపోతే ప్రభుత్వముపెంచిన ప్రయోజనమేమిటని అడుగుతున్నాను Local Boards కి వర్తిస్తుందోలేదో తెలియదు పంచాయతీసమితులలో పనిచేసేవారికి పెంచడము లేదు హైదరాబాదులో వున్న కేంద్ర ప్రభుత్వోద్యోగులకు వేరే జీతాలు అదేపనిచేస్తున్న రాష్ట్రప్రభుత్వోద్యోగులకు తక్కువజీతాలు యివ్వడము ఏమి సోషలిజము అని అడుగుతున్నాను ధరలనుబట్టి వారి జీతాలను పెంచాలని కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఆందోళనచేస్తున్నారు కనీసము వారికిచ్చిన జీతాలను అయినా మనవారికి ఇవ్వకపోతే మనదేశ ప్రజలు ఎలా బ్రతకగలరో ఆలో చించండి. ఓపికపట్టండి, కడుపు కాల్చుకోండి అని అందరూ కలిసిచెప్పినా వినేస్థితిపోతుంది నెలకు రు. 250 ల జీతము, రోజుకు రు 16 ల D A తీసు కొంటూ కబుర్లుచెబుతారు అందరూ శాసనసభ్యులు మాదిరిగా జీవనము చేస్తారనుకొనడము అర్థములేనిమాట అని అడుగుతారు ఈ సందర్భంలోకూడా వివిధ కార్మికులకు న్యాయం కలుగచేయటంలేదు ఇక ఉపాధ్యాయులు, ఇతర సమస్యలగురించి ఆయా డిమాండులు వచ్చినప్పుడు చెప్పవచ్చును, అసలు ప్రధానమయిన సమస్యలు అధిక శిస్తు, అధిక ధరలు, బంజరుభూములకు

సంబంధించినవి ధరలు విపరీతముగా పెరుగుతున్నాయి కాబట్టి వాటిని అదుపులో పెట్టటానికి ప్రయత్నించాలి అందుకు చౌక డిపోలను ఏర్పాటు చేయాలి ధరలు ఏవిధంగా పెరిగాయో అదేవిధంగా కరువుభత్యాన్ని ఇవ్వాలి అన్ని ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులకు, అన్ని సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు అది సమానంగా ఇవ్వాలి కేంద్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఫామిలి పెన్షన్ స్కీమును ఇక్కడకూడా ప్రవేశపెడుతున్నామని మంత్రిగారు చెప్పారు పర్మనెంట్ కానివ్వండి, టెంపొరరి కానివ్వండి, ఒక సంవత్సరం పనిచెస్తే చాలు, అతను చనిపోతే అతని భార్య వితంతువుగా వుంటే ఆమెకు పెన్షన్ ఇస్తామని చెప్పారు అలాంటివారికి మాగ్జిమమ్ 150 రూపాయలని, మినిమమ్ 25 రూపాయలని కేంద్రప్రభుత్వ ప్రణాళికలో వుంది కాని మన ప్రభుత్వం మాగ్జిమమ్ 150 రూపాయిలను అట్లాగే వుంచి మినిమమ్ 25 రూపాయలను 15 రూపాయలు చేసి ఇస్తామని అన్నారు 25 రూపాయలు ఇవ్వటం సాధ్యంకాదు కనుక 15 రూపాయలు ఇస్తామని మినిమమ్‌ను 15 రూపాయలు చేసి మాగ్జిమమ్‌ను మాత్రం 150 రూపాయలుగానే వుంచారు 150 రూపాయలను తగ్గించమని నేను అనటంలేదు కాని మినిమమ్‌ను 15 రూపాయలు ఎందుకు తగ్గించారో నాకు అర్థంకావటంలేదు అవనపు శిస్తును తగ్గించాలని ఒకప్రక్క చెబుతూ మరోప్రక్క అందరికీ అన్ని సౌకర్యాలు కలుగచేయాలని చెబుతారు డబ్బు ఎక్కడనుండి వస్తుంది అని ప్రభుత్వం అడుగుతుంది పన్నులు వేయటానికి మేము వ్యతిరేకం కాదు కాని పన్నులు ఎవరిమీద వేయాలి అన్న విషయంలోనే దెబ్బలాట వస్తున్నది పదిహేను సంవత్సరాలనుండి మేము శాసనసభలో, బైట, ఇక్కడ, మంత్రులను కలుసుకొన్నప్పుడల్లా చెబుతున్నాము. ధనవంతులు, కోటీశ్వరులపై కేంద్రప్రభుత్వం ఎందుకు పన్నులు వేయదని అడుగుతున్నాము మా ఇష్టంవచ్చినట్లు, మా ఇష్టంవచ్చిన వారిపై మేము పన్నులు వేస్తాము కావాలంటే మీరు ఢిల్లీవెళ్ళి మాట్లాడండి అని బ్రహ్మానంద రెడ్డిగారు అంటున్నారు నా ప్రజలు ఇక్కడ వున్నారు, నా మంత్రులు ఇక్కడ వున్నారు, ఇక్కడి మంత్రులు ఏమిచేస్తున్నారని అడుగుతున్నాను కేంద్రప్రభుత్వము చేసే అవకతవకలను బలపరుస్తూ సామాన్య రైతులకు, సామాన్య కార్మికులకు, ప్రజానీకానికి తాము చేయగల్గింది ఏమీలేదని చెప్పటం సవ్యంగాలేదని మనవిచేస్తున్నాను ఆంధ్ర ప్రదేశంపట్ల సవతితల్లి ప్రేమ ప్రదర్శిస్తున్నది మనకు రావలసిన భాగాలు రావటంలేదు కేంద్ర ఆర్థికమంత్రి టి టి కృష్ణమాచారిగారు ఆదాయం పన్ను కట్టవలసిన వారు తాము కట్టవలసిన దంతా కట్టకుండా 40 పాళ్లు మాత్రమే కట్టి 60 పాళ్లు ఎగకొడుతున్నారు అని చెబుతున్నారు దానిని పూర్తిగా వసూలు చేయటానికి తగిన చర్యలు ఎందుకు తీసుకోకుండా సామాన్య ప్రజానీకంమీద మాత్రం పన్నులు వేయటానికి ఎందుకు పూనుకొంటున్నారని అడుగుతున్నాను బ్యాంక్స్, విదేశీ వ్యాపారము, పెట్రోలు, బొగ్గు గనులు, తేయాకు, జ్యూట్ మొదలైన లాభకరమైన వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొనటానికి అంగీకరించటంలేదు తాతాలు, బిర్లాలు రాజులు మహారాజులు, నవాబులు, మహానవాబులు మొదలైనవారికి 6, 8 కోట్లు

రాజభరణాలు ఇస్తున్నారు. అది ఎందుకు ఇవ్వాలని అడిగితే మేము వాగ్దానం చేశాము కనుక ఇస్తున్నామని అంటున్నారు. కుటుంబానికి 25 లక్షలు ఇచ్చేది 5 లక్షలకు తగ్గకుండా తగ్గిస్తామని అంటున్నారు. నెలకు 10 వేల నుండి 50 వేల వరకు ఇస్తామని అంటున్నారు. నందాగారు చెప్పినట్లు తలకు పదున్నర రూపాయలు కూడా రాని వారు 60 పర్సెంటు దేశంలో వున్నారు. రోజుకు అర్ధరూపాయికూడా ఖర్చు పెట్టలేని వారు దేశంలో అనేకమంది వున్నప్పుడు వారి కష్టసుఖాలు విచారించకుండా కోటీశ్వరులను ఇంకా కోటీశ్వరులుగా చేయటం ఏమి మంచిపని అని అడుగుతున్నాను. నిన్ననే వచ్చిన మహాలనోబిస్ కమిటీ వారు తమ రిపోర్టులో 20 కుటుంబాల చేతులలో వేయి డబ్బయి మూడు కంపెనీలు వున్నాయని తెల్పారు. దానిని గమనించకుండా వారికే ఇంకా కోట్ల కొలది డబ్బు సంపాదించుకొనే అవకాశం ఇస్తున్నారు. విద్య కావాలని, తిండి కావాలని, బట్ట కావాలని కోరే ప్రజానీకానికి అవసరమైన పనులు చేయకపోగా ఇంకా ఎక్కువగా పన్నులు వేయటం ఏమి ప్రణాళిక అని అడుగుతున్నాను. ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు "ఆంధ్ర ప్రభ" పత్రిక ద్వారాను రేడియో ప్రసంగం ద్వారానూ ఓపిక పట్టండి అని చెబుతూవున్నారు. శాసన సభలో మేము చట్టం చేశాము కనుక దానిని ఆచరణలో పెడతామని సవాలుగా తీసుకొంటే మేము ఏమి చేయాలి? పదిహేను సంవత్సరాల నుండి ఓపిక పడుతున్నాము. సామాన్య ప్రజానీకంపై పన్నులు పెంచటం దేశాన్ని ముందుకు తీసుకుపోయే మార్గం కాదని, అది ప్రజలను అదుపులో పెట్టే మార్గం కాదని మనవిచేస్తున్నాను. ఓపిక పట్టండి, ఓపిక పట్టండి అని కాంగ్రెసు వారి మాదిరిగా చెబితే మేము కూడా కాంగ్రెసు వారం కావచ్చు కాని అంతమాత్రాన ప్రజల సమస్య పరిష్కారంకాదు. మీ తంటాలు మీరు పడండి, రెండు పూటలా తినేది ఒకపూటే తినండి, రెండు ముద్దలు తినేది ఒక ముద్దే తినండి, మీరు రాత్రింబవళ్లు పనిచేసైనాసరే పన్నులు కట్టవలసిందే అని చెబితే అది సాధ్యం అయ్యే విషయంకాదు. ప్రణాళిక అన్నట్లయితే నేను రోజు రోజు పస్తులుండి, ఆ పస్తుల వలన నాగార్జునసాగర్ ప్రాజక్టో, ఇంకొకటో కట్టుకొంటే లక్షాధికార్లు కోటీశ్వర్లు, కోటీశ్వరులు శతకోటీశ్వర్లు అయితే, అదే పని అయినట్లయితే- అయ్యా, నాకు ఈ ప్రణాళికా వద్దు, ఈ ప్రభుత్వంవద్దు, నా తంటాలు, రెండు ముద్దలు తిని మూడవ ముద్దకోసం ఏమైనా చేస్తాను కాని నేనేమో రెండు ముద్దలు తినేవాడిని ఒక ముద్ద తగ్గించుకొని, రెండు పూటలు తినే వాడిని ఒక పూట తిని ఒక పూట గంజి నీళ్లు తాగే వానికి ఏమన్నాసైతే రేపు ఆగంజి కూడా కనిపించకుండా పోయే పద్ధతి ప్రకారం పని చేసుకుంటే మాత్రం ఇది సాధ్యంకానే కాదని సంగతి తీసుకొస్తున్నాను. దానిని తీవ్రంగా ఆలోచించమని చెబుతున్నాను. మా కమ్యూనిస్టు పార్టీ ఈ రోజు 40 వేల మంది చేసినా, ఇదే రకంగా కనుక ప్రభుత్వం సాగిస్తే ఇంకో 4 లక్షల మంది ఈ ప్రదర్శనలు తీసుకొని రావచ్చు కాని ప్రభుత్వాన్ని పడగొట్టాలనే ఉద్దేశంతో కాదు మేము చేస్తూ ఉన్నది, దానికి ఈ రోజు మాకు సాధ్యంకాదని అంగీకరిస్తున్నాను. కాని ఏమి చేయమంటారు. శాసన సభలో మీకు మెజారిటీ ఉన్నదనిచెప్పి ఈ చట్టాలను చేసుకొని

పోతూ ఉంటే, ఢిల్లీలో మెజారిటీ ఉన్నదని వారు చట్టాలు చేసుకొని పోతూ ఉంటే, లక్షాధికార్లు, కోటీశ్వర్లు తయారవుతూ ఉంటే ప్రజలు ఏమి చేయాలని నేను అడుగుతున్నాను ఏమైనా ఓపికపట్టి ఉండు, మళ్లీ 3 ఏండ్లకో 5 ఏండ్లకో అని సమాధానం చెపితే అదేనా ప్రజాతంత్రము మీరు ఏమైనా చేసుకోండి 5 ఏళ్లకో పర్యాయం మీకు ఇచ్చేశాము కాబట్టి ఇక మా ఇష్టం వచ్చినట్లు మేము చేస్తామంటే, మీరు అనేస్తే మీకు హక్కు ఉంటుంది, పోలీసు ఉండవచ్చు సైన్యం ఉండవచ్చు, మీరు చేయవచ్చు, అది నాకేమి అభ్యంతరంలేదు అయితే మీరు చేస్తామంటే కాదనగలిగేది ఏమీలేదు దానికి చేయగలిగినదేదో బయట కాని మిమ్ములను ఆలోచించమనేది ఏమిటన్నట్లయితే, ఆ మార్గాన వెళ్లినట్లయితే దేశాన్ని ఎక్కడకు తీసుకొని పోతున్నారో, సంజీవరెడ్డిగారు చెప్పినది వారికి జ్ఞాపకం చేస్తున్నాను వర్తకులముందు ఏమి చెప్పారు, ఈ వైఖరిగాని మనంగాని అవలంబిస్తే పోయినట్లయితే నీమాట, నామాట, మా ప్రభుత్వం మాట వినరు, అందరిని కూడ తీసిపారేసేటటువంటిదేదో వస్తుంది, ఎవరి చేతులలోను లేదు అని చెప్పినది అది ఊరకనే బహిరంగ ఉపన్యాసమేనా, లేక వారు నిజముగా ఫీలు అయినట్లయితే ఈ పన్నులు ఈ రకంగా పెంచడంలో ఏమి న్యాయముమని అడుగుతున్నాను మేము రైతులమీద పన్నులగురించి ప్రసక్తి వచ్చినప్పుడు, ఆబిల్లును గురించి చెప్పినప్పుడు కూడ చెప్పాము ఇది కొంత మినహాయించండి, పది ఎకరాల లోపల మినహాయించండి, పది ఎకరాల మాగాణి భూమి లోపల మినహాయించండి లేదా 5 ఎకరాల లోపల ఉన్నవాళ్లను మినహాయించండి 2 ఎకరాల లోపల మినహాయించండి, ఎంత కొద్దిగానైనా బీదలకు క్రిందకు వెళ్ళిన కొద్దీ మినహాయించండి ఈ అదనము పన్నును తొలగించండి అని చెబితే మీరు ఆ సూచనను లెక్కచేయలేదు ఈరోజు మీ ప్రభుత్వం 4½ కోట్లకన్న ఎక్కువలేదు అంటున్నది నిజముగా వాస్తవం అదికాదు. నాగావళి ప్రాంతంలో 8 రూపాయలు, 8వ తరగతి 2 రూపాయలు కట్టుకొనే వారు ఈరోజు 16 రూపాయలు కట్టుకొంటు న్నారు క్రాస్ బండింగు అని చెప్పేసి రూ 7 కన్న ఎక్కువ వేయకూడదని మీ చట్టము ఉన్నది ఆ క్రాసు బండింగు అక్కడ కట్టేరు ఏమి అర్థం చెప్పారో వాళ్లంతా 15, 16 రూపాయలు కట్టవలసిన పని అవుతున్నది సరే అటువంటి చిన్నచిన్న అనామొలీస్ ఎక్కడైనా ఉంటే చూస్తారాలేదా అనే సమస్య కాదు మొత్తం అదనం సెస్సు ఎవరిమీద పడుతున్నది కట్టుకోగలిగిన పెద్దభూస్వాముల మీద పడుతున్నదా? వాళ్లమీద కొంత పడుతున్నది నేను కాదనను కాని సామాన్య రైతులమీద పడుతూ ఉన్నప్పుడు దానిని గురించి మేమేమీ పట్టించు కోము, మేము చట్టము చేశాము కాబట్టి మేము నిలబడతాము అంటే ఇంక ను ప్రజలు ఏమిచేయవలసి ఉంటుంది అందుకని మేము అనుకొన్నది ఏమంటే— అయ్యా శాసనసభలో చెప్పాము ఒక పర్యాయం, పది పర్యాయాలు 6 ఏళ్ళు చెబుతూవచ్చాము కాని మాట్లాడితే మాది ఏమిఉన్నది, కేంద్ర ప్రభుత్వానికి పోమ్మంటారు కేంద్ర ప్రభుత్వానికి పోయేదానికి మీరు మేము ఇద్దరం కలిస్తే కేంద్ర ప్రభుత్వం మేము చెప్పినదంతా అంగీకరిస్తే మనం ఇద్దరం కలిసి కేంద్ర ప్రభుత్వంతో దెబ్బలాడుదాం, దానికి మీరు ఒప్పుకుంటారా? ఒప్పుకుంటే పన్నులు

ఆపుచేయించండి, ఇద్దరు కూర్చొని ఆలోచిద్దాము అంతేకాని తాతా, బిర్లాలు చెప్పినట్లు కేంద్ర ప్రభుత్వం నడుస్తూ ఉంటే మేము కూడ వాళ్లతో పాటు పోతామని చెబితేమాత్రం అది ఆంధ్ర దేశానికిగాని, ఆంధ్రదేశంలో కాస్త కడుపునిండా 2 పూటలూ తినేదానికైనా ముందుకు తీసుకొని పోయేదానికైనా మార్గంకాదు కాబట్టి అందులో లక్షాధికార్లను కోటీశ్వర్లుగా మీరు చేస్తే చేయవచ్చుకాని నూటికి 80 మంది 90 మందిగా ఉన్నటువంటి సామాన్య ప్రజలు ఈ రోజు కటకటలాడుతున్నటువంటి పరిస్థితుల గురించి— కేంద్ర ప్రభుత్వ ఉద్యోగస్థుల జీతాలు ఒక రకము, మన ఉద్యోగస్థుల జీతాలు ఒక రకము లక్షాధికార్లకు, కోటీశ్వరులకు ఒకటే మనకు ఒకటే మనదేశంలో పరిశ్రమలు కావాలంటే మీదగ్గర డబ్బులేదు కాబట్టి కంటాలు పడమంటారు డబ్బువున్న వాళ్లదగ్గరకు పరిశ్రమలన్నీ పోతూ ఉంటాయి ఈ విధముగా అన్ని రకాలుగా వెనుకపడుతున్నా ఏదో ముందుకు పోవాలని చెప్పేది విమానంమీద ఎగిరే వాడితో నీవు ఏమిటంటే కడుపు కాలుతూ నేను పరుగెడతానంటే ఏమి ఉపయోగము లేదు అందుచేత ఈ పన్నుల విధానము వీటన్నిటిగురించి తీవ్రంగా ఆలోచించాలి ఇక లేకపోతే ఆఖరికి మాకు విసుగెత్తింది 16 ఏండ్లు చూచాము శాసనసభలో చెప్పాము అనేక సందర్భాలలో చెప్పాము ఏదో చిన్నచిన్నవి ఏవైనా చెయవచ్చు కాని అసలు ప్రజలయొక్క స్థితినిగురించి సీరియస్‌గా ఆలోచించడంలేదు అందుచేత శాసనసభలో చెబితే ఏమీ ఉపయోగము లేదు, చెబుతూ ఉంటాముకాని దానితోబాటు ప్రజలలో కొంత- ఈరోజు ప్రజలంతా పెద్ద పన్నుల నిరాకరణ, లేకపోతే పెద్ద సత్యాగ్రహమో చేసి ప్రభుత్వాన్ని లొంగదీసి సాధించాలనే స్థితిలో మేము లేమనే సంగతి మాకు తెలుసు అందుచేతే రోజుకు ఒక వందమంది ఒక తాలూకా కేంద్రములో గ్రామము తర్వాత గ్రామము 2 వేల గ్రామాలు ఇప్పటికి వస్తే, 20 వేల గ్రామాలు మన ఆంధ్ర దేశంలో ఉంటే 10 వేల గ్రామాలైనా వెళ్ళి ఉదయం నుండి సాయంత్రందాకా ఈ ప్రభుత్వం ఏమిటన్నదైతే మాహక్కులు కాపాడాలి, పన్నులు వేశారు బంజర్లు ఇచ్చాలి లేక ధరలు కంట్రోలు పెట్టితే కార్మికులకు చిన్నచిన్న ఉద్యోగాలు ఇవ్వాలని చెప్పేసి వాటిమీద చర్య తీసుకొనేదాకా కానివ్వండి ఒక 10 వేల గ్రామాలు ఒక 4 లక్షలో, 5 లక్షలో ప్రజలు వచ్చేసి ప్రదర్శనలు అనుకోండి, ఆందోళనే అనుకోండి అంతకన్న ఏమిలేదు శాసన సభలలో మేము చెప్పేదానితోబాటు ప్రతి రెవిన్యూ ఆఫీసుముందు కూడ వాళ్లకు చెబుతూ ఉంటే గ్రామము తర్వాత గ్రామము వచ్చి చెప్పుకుంటూ ఉంటే ఎప్పటికైనా ప్రభుత్వం ఈ పద్ధతి ప్రకారము ఎక్కడకు పోతాము అని చెప్పేసి న్యాయముగా పోవడానికి పూనుకొంటుందని సత్యాగ్రహము చేస్తున్నాము అంతకన్న మాకేమీ మార్గము కనపడడంలేదు 16 ఏండ్లు ఈ శాసన సభలో చెప్పిన తరువాత ఇంతకన్నా నాకేమీ మార్గం కనపడలేదు, అందువల్లనే చేసినాము దానిని మేము అణచివేస్తాము, ఇంతవరకు మేము అరెస్టుచేయలేదు, ఇకముందు చేస్తాము అంటే చేయండి కాని సత్యాగ్రహము చేసినపుడు, నా దగ్గర లిస్టు ఉన్నది ఒక 10, 15 స్థలాలలో 25 స్థలాలలో దాకా లాఠీఛార్జి

చేశారని చెప్పేసి ఉన్నాయనుకోండి ప్రభుత్వం మీవారే తొందరపడ్డారు, నెట్టారు పోలీసులమీద, అట్లా చేసేవారు లారీఛార్జి చేయకపోయేమి చేస్తారు అన్న సమాధానం చెప్పారు ఇప్పన్నీ మామూలేఅనుకోండి ఈ సమాధానం మామూలే కాని లారీఛార్జి శాంతయుతంగా సత్యాగ్రహంచేసే వాళ్లమీద వాళ్ళను మీరు ఎందుకు అరెస్టు చేయరు? "మాకు అడ్డుపడుతున్నారు, అభ్యంతర పెడుతున్నారు కనుక లారీచార్జి చెస్తున్నామని" చెబుతున్నారు ఇది న్యాయమేనా అని అడుగుతున్నాను అయితే 20 రోజుల నుంచి 130 కేంద్రాలదాకా మేము చెస్తూ ఉంటే నేను చెప్పిన లెక్కప్రకారం 25 స్థలాలలోనేకదా అదిఒంరోజు జరిగితే 10రోజులదాకా జరగలేదు కదా లారీ ఛార్జి అనేదేనా సమాధానం లారి ఛార్జితోనే ఆగారా బూటు కాళ్ళతో తన్నడం ఏమిటి సత్యాగ్రహులను అరెస్టు చేయండి, 6 నెలలో 9 నెలలో శిక్ష వేయండి మా న్యాయమైన హక్కులను కాపాడండి అని చెప్పి శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిని పికెటింగు చేస్తున్న వారిని-సత్యాగ్రహం అంటే పికెటింగు చేయకుండా, ఏమీ చెయకుండా ఇంటి దగ్గర కూర్చొని నమస్కారంపెట్టేసి పన్నులు తగ్గించమని చెప్పేసి సూర్యనమస్కారాలు చేయడమా సత్యాగ్రహము అంటే పికెటింగు అంటేను మహాత్మా గాంధి గారు జరిపినప్పుడు కల్లు అంగడులు పికెటింగు చేయ లెదా, విదేశీ దుకాణాలు పెకెటింగు చేయలేదా ? అప్పుడు దారి కడ్డముగా పడుకోలేదా ? లేకుంటే అర్థం ఏమిటి సత్యాగ్రహం అంటే ? ఇళ్లకాడ కూర్చొని ప్రార్థన చెయడమునా ? అది కూడ చేశాము 16 ఏళ్ళు చేసిన తరువాత, లేకపోతే, ఇంకా కాళ్ళు కాళ్లకైనా అడ్డం పడుకుంటే ప్రభుత్వమైనా ఆలోచిస్తుందేమోనని చెప్పేసి చెస్తూఉంటే-పికెటింగు చేస్తున్నాము పికెటింగు చేస్తున్నప్పుడు అరెస్టు చేస్తామంటే చెయ్యండి అంతె కాని బూటు కాళ్లతో తన్నడం ఏమిటి ? కొద్ది స్థలాలలో అయినాసరే, లే పోతె లారీ ఛార్జిలు చెయడం ఏమిటి ? కొంతమందిని ఉదాహరణకు పాపెపట్నంలో శాంతయ్య, నర్సింలు అనేటటువంటి కార్యకర్తలను అరెస్టుచేసి పోలసు లాకప్ లోకి తీసుకొనిపోయి కొట్టడం ఇది ఏమి న్యాయము ? పోని లారి ఛార్జి చెసినా బహిరంగంగా మాకు అడ్డం వచ్చారు మిమ్ములను అరెస్టుచేసి పెట్టాము, అందుకని చెప్పి మిమ్ములను లారిఛార్జి చేశాము అని సామ్రాజ్యవాదుల పద్ధతిని వెళ్ళాము అంటే సరే మాకు అడ్డముగా ఉన్నవాళ్లందరిపైన ఇది మా పద్ధతి అని చెప్పవచ్చు అరెస్టుచేసి తీసికొనిపోయి లోపలపెట్టిన తరువాత అక్కడ లారిఛార్జి చేస్తే అర్థం ఏమిటి అని అడుగుతున్నాను 3, 4 ఇనిసిడెంట్సు ఉన్నాయి అటువంటివి అవన్నీ అబద్ధం అని చెబితే ఇక మేము చెప్పినవన్నీ అబద్ధాలైతే మీరు చెప్పినవన్నీ నిజమని మమ్ములను ఎలా నమ్మమంటారు మీరు చెప్పినవన్నీ అబద్ధాలని మేము చెప్పవలసివస్తుంది అందుచేత అబద్ధాలని చెప్పినవి ఇప్పటికి 20-25 ఘటనలు జరిగినవి, ఆ రకంగా లారిఛార్జిలు, బూట్సు కాళ్లతో తన్నినవి సత్యాగ్రహులకు మేము ముందు రుచి చూపుచున్నాం ఇప్పటికైనా మానుకోకపోతే ఇంకా తీవ్రంగా చర్యలు తీసుకొంటాము అంటే మాత్రం సత్యాగ్రహం ఉద్యమం ఆరకంగా మీరు అణచగలరని నేనేమీ అనుకోవడంలేదు ఒకవేళ అణచగలిగినా ప్రజలలో మీ పద్ధతి సరిఅయినదని,

దేశాన్ని ముందుకు తీసుకొనిపోవడానికి పనిచేస్తుందని ఆలోచించాలిగాని అది కాకుండా మేమేదో మాకు బలము ఉన్నది, మాకు ఇక్కడ మెజారిటీ ఉన్నది ఇంకా 3 సంవత్సరాల దాకా మాట్లాడడానికి వీలులేదు, ఈ శాసనసభ చేసినది పవిత్రము అని చెబితేమాత్రం శాసనసభ ధనవంతులకు, కోటీశ్వరులకు లాభాలు కలుగచేసి సామాన్యప్రజలమీద పన్నులు వేసే ఈ పద్ధతికి విలువ ఏమీ ఉండదు. శాసనసభ యొక్క గౌరవము కాస్తో కూస్తో ఉంటే శాసనసభద్వారా చేయించుకోగలమనే విశ్వాసం ప్రజలకు ఏమైనా ఉంటే ఆ కాస్తకూడ పోయేపద్ధతికి దారితీస్తుందేకాని ఇంకొకటి ఏమీ కాదు. అందుచేత నేను మిగిలిన బడ్జెటు విషయాలను గురించి ఈరోజు చెప్పడంవల్ల పెద్ద ఉపయోగం ఏమీలేదు. కావలెనంటే రేపు 2 వ తారీఖున నిజముగా ఈ రైతాంగంమీద విపరీతమైన భారాన్ని అందులో సామాన్య రైతాంగంమీద పడిన పన్ను భారాన్ని తగ్గించడానికి ఏదైనా పాలసీ స్టేటుమెంటు చేయదలచుకొన్నట్లయితే దానినిబట్టి మిగిలిన బడ్జెటు చర్చలు చిన్న చిన్న వివరాలలోకి పోతే ఉపయోగం ఉంటుందికాని లేకపోతే లేదు. బంజరు భూముల పంపకం, గ్రామాలలో, పట్టణాలలో ఉండే కార్మికులు, ఉద్యోగస్థుల గురించి — క్రొత్త మంత్రివర్గం వస్తుంది కదా, దానికి టైము ఇవ్వండి అని చెప్పి అనవచ్చు. నేను మరో పర్యాయం చెబుతున్నాను క్రొత్త మంత్రివర్గంకాని పాత మంత్రివర్గంకాని చెప్పినట్లుగా ఇది కొత్త పాల అయితే కావచ్చు. అందుచేతనే ఇందాక చెప్పిన కారణాలు కూడా తీసుకొనివచ్చారు. పాతమంత్రులకు బదులు కొత్తమంత్రులు వస్తే భూమి తలక్రిందులై పోతుందనే ఉద్దేశంకాదు. టెక్నికాలిటీస్‌మీద నిలబడవచ్చు. మీ కాంగ్రెస్ పార్టీ మీ మెజారిటితో ఇదివరకు చేశారు. దానివల్ల వచ్చిన నష్టాలు చూడండి. దేశాన్ని ఎక్కడకు తీసుకొని పోతుందో చూడండి. అందుచేత పాతమంత్రివర్గం, కొత్తమంత్రివర్గం కాదు. మీరు కూర్చోండి ఏదో నెలరోజుల తర్వాత చేస్తామంటే నెలరోజులలో కాదు. ఈ సమస్య 2 సంవత్సరాలనుండి నలుగుతూ ఉన్నది, 16 ఏండ్లనుంచి ఇంకొక రకంగా నలుగుతూ ఉంది. అందుచేత మీరు చర్చించి, మీరు ఏమిచేయదలచుకున్నారు పిలవండి అఖిలపక్షాలను, సత్యాగ్రహం ఇప్పుడు చేస్తున్నవారిని, చేయబోతున్న వారిని పిలవండి చర్చించండి. అంతేకాని, 'మీరు పోరాటాన్ని విరమిస్తారా' అంటే పోరాటమెక్కడ? మీ ప్రభుత్వాన్ని కూలదోసే పోరాటము చేస్తున్నామని ఎప్పుడైనా చెప్పామా? మా కష్టాలను ఈ చట్టంలో మాకు అనేక ఇబ్బందులు కలుగుతూ ఉన్నాయని శాసనసభలో అనేక పర్యాయాలు చెప్పాం. చట్టం అమలుజరుగుతున్నప్పుడు కూడ వచ్చిన ఇబ్బందులను మీదృష్టికి తెచ్చాము. పన్ను భారం మీరు అనుకొన్నట్లు 4 1/2 కోట్లు కాదు పెరిగింది, 8 కోట్ల రూపాయలకు తక్కువ లేకుండా పెరిగింది. ఎవరికి కూడ నష్టంలేని బంజరుభూములు పంచమంటే దానికికూడ ఈ రకంగా చేస్తున్నారు. ధరలు పెరుగుతున్నాయి, కార్మికులు, చిన్న చిన్న ఉద్యోగస్థులు కటకటలాడిపోతూ ఉంటారు. వీటిని గురించి మీరు చర్యతీసుకోవాలంటే 4 రూపాయలు ఇక్కడ చేస్తాము, 2 రూపాయలు అక్కడ చేస్తాము, అంటేమాత్రం అది సాధ్యంకాదు. అందుచేత ప్రభుత్వము ఈ సమస్యను తీవ్రంగా ఆలోచించి మేము చెప్పిన మార్గాన దీనిని పరిష్కరించే

దానికి ముందుకువస్తుందని ఆశిస్తున్నాము లేదు, మీ సంగతి ఏదో మేము తేల్చుకొంటాము అనేదే మీ ధోరణి అయినట్లయితే, సరే చేయండి దానికి నేను చెప్పగలిగిందేమిలేదు, చెప్పినా ఉపయోగించేను ప్రజలకు ఓపిక ఉన్నంత కాలము, మాకు ఓపిక ఉన్నంతకాలము మేము ఈ విషయంలో పోరాడుతూ పోవలసిందే ఈ రకంగా పట్టణ కార్మికులు, పట్టణము లలో ఉన్నటువంటి చిన్న చిన్న ప్రజలు రోజు రోజుకు ధరలు పెరిగిపోతూ ఉండడంచేత కటకటలాడుతూ ఉంటే, సంవత్సరానికి 3 నెలలు, 4 నెలలు పనిలేకుండా కటకటలాడుతూ ఉంటే, వారికి బంజరుభూములు కూడా చేసుకోనేదానికి వీలులేకుండా ఉంటే, సామాన్య రైతాంగం, 5 ఎకరాలు, 10 ఎకరాలు చేసుకొనే రైతాంగిం ఒక ప్రక్క ధరలు పెరిగిపోతూ ఉంటే, వారికి ఆదాయం లేకపోగా, రోజు రోజుకు విపరీతంగా నష్టపడుతూ ఉన్నప్పుడు, వారిమీద అదనంగా పన్ను వేస్తే మాత్రం, మేము ఏదో ఈ శాసనసభలో 250 రూపాయలు జీతముక్రింద, 150 రూపాయలు allowances క్రింద ఇంకొక మూడు సంవత్సరములదాకా తీసుకొంటూ ఉండడానికి మాత్రం తయారుగా లేము మా శాసనసభ్యత్వం పోతే పోనివ్వండి, 400 రూపాయలు పోతే పోనివ్వండి, చస్తే చస్తాము, అది వేరే విషయము కాని అన్యాయాన్ని గురించి మరొక పర్యాయము గట్టిగా చెప్పదలచుకొన్నాను 16 ఏళ్ళుగా శాసన సభలో చెప్పుతున్నప్పటికి ఖాతరు చేయకుండా, ప్రజలయొక్క కష్టాలను గురించి ఖాతరు చేయకుండా, ఇదే పద్ధతిలో పోతామంటే మాత్రం ఇకముందు సాధ్యంకాదు ఈ సత్యాగ్రహాన్ని అణచివేసినా సరే, మరల ఇంకొక సత్యాగ్రహము బయటికి వస్తుంది ఇప్పుడు అణచివేయకుండా మిగిలినవాళ్ళు ఇప్పుడు గాకపోయినా, తరువాతనైనా ఇంకొక సత్యాగ్రహము తీసుకొని వస్తారు ఒక పోరాటము తర్వాత మరొక పోరాటము వస్తుంది ధరలను control చేయండి అంటే, సంజీవరెడ్డిగారు ఒకమాట అన్నారు ధాన్య వర్తకులను అడగండి అని మీరు control చేయకపోతే మిమ్ములను, నన్ను అందరిని తుడిచిపెట్టేటటువంటిది ఇంకొకటి బ్రహ్మాండంగా వస్తుందని చెప్పారు ధరలు control చేయడం కేవలం వర్తకులమీద కాదు ఉండడము అంటే ప్రజలకు కావలసిన సమస్యలను ముఖ్యంగా పరిష్కరించవలసియుంటుంది అది కాదు, మాకు బలము ఉన్నది, మేము అధికారములో ఉన్నాము, అందుచేత మేము ఈ సంగతి ఏదో తేల్చుకొంటాము అనే విధంగా ఉన్నట్లయితే ఆఖరికి, సంజీవరెడ్డిగారు చెప్పిందే వస్తుంది అనేదాంట్లో నేను ఏమి ఆశ్చర్యపడవలసిన అవసరంలేదు అందుచేత ప్రభుత్వము దీనిని తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం ఉన్నది అందరిని పిలిపించి మాట్లాడండి అంతేగాని, ఇదే ధోరణిలోనే పోతామంటే మాత్రం అది సాధ్యంకాదు ఈ బడ్జెట్ సందర్భంలో నేను ఈ రకంగా చెప్పక తప్పదు. అధ్యక్షా, నేను కొన్ని ముఖ్యమైన విషయాలను పునరుద్ఘాటన చేయవలసివచ్చింది. ఆ విధంగా చేసినాకూడా, దానికి కావలసిన వ్యవధి, అవకాశము మీరు ఇచ్చినందుకు, మీకు అభినందనలు తెలుపుతూ ఇంతటితో ముగిస్తున్నాను

శ్రీ జె వెంగళరావు —అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశ పెట్టినటువంటి ఈ బడ్జెట్‌ను నేను బలపరుస్తున్నాను ఈ బడ్జెట్ విషయంలో ఇప్పుడే

ప్రతిపక్ష నాయకులు చాలా గంభీరంగా మాట్లాడారు పత్రికలలో విమర్శలు కూడా చూశాము ఈ బడ్జెట్ సామాన్య మానవుడిని ఉత్తేజ పరచడం లేదని, చప్పగా ఉన్నదనికూడా చెప్పారు మనము ఈ ఉపన్యాసాలన్నీ విన్నతరువాత నిజంగా యధార్థాన్ని గ్రహించనటువంటివారిని ఇది ఉత్తేజ పరిచేటటువంటిది కాదేమోనని నేను అనుకొంటున్నాను బడ్జెట్ వివరాలు చర్చించేముందు, ఇప్పుడే ప్రతిపక్షనాయకులు చాలా ఉద్రేకంగా మాట్లాడినటువంటి సత్యాగ్రహం విషయంలో శాసనసభ నిర్ణయాలను గౌరవించే విషయంలో నాలుగు మాటలు చెప్పకుండా నేను బడ్జెట్ విషయాలు మాట్లాడలేను శాసన సభలో majority నిర్ణయం చేసినటువంటి శాసనాలను ఏదో మీకు majority ఉందని, చేసుకొన్న శాసనాలను ఎవరు లెక్క చేస్తారని వారు మాట్లాడితే, నిజంగా మనము ఈ సభను ఎంత గౌరవిస్తున్నామో చూడండి ఈ సభలో చేసిన నిర్ణయాలగురించి ఇట్లేనా మాట్లాడవలసింది! ఇదేనా ప్రజాస్వామ్యము మరి వారు ఆవిధంగా ఎందుకు మాట్లాడారో నాకు అర్థం కావడంలేదు దీనికి పెద్దలు విశ్వనాథం లాంటివారు కొన్ని వరవడులు కూడా ఏర్పాటు చేశారు వారే ఈనాడు ఈ ఉద్యమానికి, దేశంలో అరాచకం కలుగజేసేటటువంటి శాసనాలను ఉల్లంఘించడానికి training ఇచ్చేటటువంటి ఈ ఉద్యమానికి నాయకత్వం వహించడం చాలా విచారకరమైన విషయం వారు మద్రాసులో శాసన సభ్యులుగా ఉన్నప్పుడు ఆంధ్ర రాష్ట్ర విషయంలో కూడా అభిప్రాయ భేదాలు వచ్చినపుడు, విశ్వనాథం గారిలాంటి పెద్దలు ప్రజాస్వామిక విధానాలను అవలంభించారు తన శాసన సభ నియోజకవర్గానికి రాజీనామా చేసి తిరిగి పోటీచేసి తిరిగి అక్కడి ప్రజల యొక్క అభిప్రాయాన్ని కనుగొన్నటువంటి విశ్వనాథంగారు ఈనాడు ఈ ఉద్యమానికి నాయకత్వం వహించడం నిజంగా చాలా విచారకరమైన విషయం నిజంగా కమ్యూనిస్టు పార్టీ ఇటువంటిది చేస్తున్నదంటే, మనం బాధపడనక్కర లేదు వారికి కావలసిందే అది వారికి ఎందుకోసం ఈనాడు రైతులమీద అంతదయ కలిగిందో నేను వేరుగా చెప్పనక్కరలేదు సంవత్సరంక్రితం ఎప్పుడో ఒకసారి మనం పన్ను వేసుకొన్నాము సంవత్సరం క్రితం అది వారు కట్టారు, మళ్లీ ఇప్పుడుకూడా కట్టారు మరి ఇప్పుడు ఎందుకు ఒకేసారి వారిమీద దయకలిగిందో ఆలోచిస్తే దేశంలో ఈనాడు కమ్యూనిస్టు పార్టీకి వేరే కార్యక్రమం లేదు ప్రజలను రెచ్చగొట్టాలి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పన్నులు ఇవ్వవద్దని చెప్పే టటువంటిదానికి పూనుకొన్నారు ధరలు పెరిగిపోతున్నాయని నిరాహారదీక్షలకు పూనుకొంటామని, ఒక ప్రక్కన జీతాలు ఎక్కువ చేయాలనే టటువంటిది ఇవన్నీ చూస్తూఉంటే ఈనాడు కమ్యూనిస్టు పార్టీయొక్క కార్యక్రమం ఏమిటో అర్థం అవుతుంది దేశం ఒక ప్రక్కన ప్రమాదంలో ఉన్నది ఒక ప్రక్కన కమ్యూనిస్టు పార్టీలోకొంతమంది మిత్రులు చైనా దాడిచేయలేదని, చైనావల్ల ప్రమాదంలేదని కాంగ్రెస్ ప్రభుత్వము బూటకమని ఈ రకంగా ఉపన్యాసాలు చెప్పుతున్నారు ఒక ప్రక్క పాకిస్తాన్ యొక్క ప్రమాదం ఉన్నది ఈ నాడు East Bengal లో దారుణ కృత్యాలు జరుగుతున్నాయి అలాంటి కార్యక్రమాలన్నీ ఎదుర్కో వలసినటువంటి ఈ సమయంలో దేశంలో ఉన్న విచ్ఛిన్న శక్తులు ఏ రూపములో

నైనా తలదాల్చి మనలకు బలహీన పరచాలని ప్రయత్నం చేయడానికి ఈ నాడు ఈ ఉద్యమాలను తయారు చేస్తున్నరనే విషయం మన ప్రజానీకం గ్రహించకుండా ఉండలేదు నేను అడుగుతున్నాను—సత్యాగ్రహం చేసినటువంటి వాళ్లలో ఎంత మంది శిస్తు కట్టేవాళ్లు ఉన్నారని ప్రభుత్వం లెక్కలేసి చూడండని నేను అంటున్నాను ప్రజలలో రైతులలో ఈ ఉద్యమానికి ఎంత పలుకుబడి ఉన్నదో అర్థం అవుతుంది మనం చూస్తూవున్నాము మన ప్రభుత్వం దీనిని సర్వోదయ సిద్ధాంతాలలోనే ఆలోచిస్తుంది ఇదివరకువారు ఏమిచర్యతీసుకోలేదు ఏదో లాఠి ఛార్జీలు చేస్తున్నారని, కొడుతున్నారని వారుచెప్పుతున్నారు కాని, మన ప్రభుత్వం అరెస్టుచేసిన వాళ్లకు మధ్యాహ్నం భోజనం కూడా పెట్టమని అన్నారు, అంత చేస్తున్నప్పటికి, ఈ సత్యాగ్రహం ఎటువంటి వెరితలలు వేస్తుందో నేను చెప్పనక్కరలేదు నిన్నే బెజవాడలో తాలూకా ఆఫీసులో ఈ సత్యాగ్రహులు వెళ్లి అక్కడి ఉద్యోగస్తులమీద దౌర్జన్యంచేసి records ను ధ్వంసం చేయడం అనేది చూస్తే, ఇది నిజంగా సత్యాగ్రహమా అని నేను అడగవలసి వస్తుంది ఈ సత్యాగ్రహం చేసేటువంటి వాళ్లలో ఎంత మందికి సత్యాగ్రహం మీద నమ్మకం ఉన్నది! పన్నులు నిరాకరణ ఉద్యమం అనేటటువంటిది వెనుక కాంగ్రెసులో చేసినప్పుడు, ఇట్లాంటిదికాదు చేసింది ఇప్పుడు ఈ నాయకత్వం వహించిన వారిలో ఎంతమంది శిస్తులు కట్టారు, ఎందుకు కట్టారు? నిజంగా దీనిమీద విశ్వాసం లేకపోతే, మీరు శాసనధిక్కారం చేయవలసియుండెను మీరు పన్నులు కట్టకుండా ఈ ప్రభుత్వాన్ని వ్యతిరేకించి, ఏమి అవుతుందో చూచి ఆ విధంగా సాధించ వలసిందేగాని, ఈ విధంగా అమాయకమైనటువంటి ప్రజానీకానికి ఏమీ తెలియనటువంటివారికి ఈ కార్యక్రమం మంచిదని చెప్పడం అనేది ఇది మంచిదా అని నేను అడుగుతున్నాను

శ్రీ జి బావనయ్య —మేము పన్నులు కట్టవద్దని చెప్పలేదు, ఆ చట్టాలు ఉపసంహరించుకోవలసిందని చెబుతున్నాము

Mr Deputy Speaker —Please don't disturb him

శ్రీ జె వెంగళరావు —సుందరయ్యగారు అంతసేపు మాట్లాడిన కదలకుండా ఉన్నారుకదా! మరి బావనయ్యగారు ఇప్పుడు ఎందుకు interrupt చేస్తున్నారో తెలియడంలేదు వారివైపునుంచి ఎంతసేపు మాట్లాడినా మేము ఓపికతో వింటాము కదా మరి మేము మాట్లాడేటప్పుడు, వారు ఎందుకు ఆటంకపరచవలెనో అర్థం కావడంలేదు వారు చెప్పేటటువంటివి మాకు ఇష్టంలేకపోయినా వింటాము కదా అదే విధంగా మేము చెప్పేమాటలు వారికి ఇష్టం లేక పోయిన వినవచ్చుకదా

Mr Deputy Speaker — Let him complete the opposition Members also will get opportunities to speak This is no good

శ్రీ జె వెంగళరావు — తాము చెప్పిందే నిజము, ఇతరులు చెప్పినదంతా అబద్ధమని చెప్పడం అనేది కమ్యూనిస్టు మిత్రులకు ఒక అలవాటు,

ఏదైనా శాసనాలను ధిక్కరించాలంటే, ఇక్కడ శాసన సభలోనే చేయవలసిందే గాని, బయటికి వెళ్ళి సత్యాగ్రహం ద్వారా శాసనాలను ధిక్కరించి ప్రభుత్వాన్ని తలక్రిందులు చేస్తామని అనుకోవడం వల్ల, నేను ఒకటే మనవిచేస్తున్నాను ఈ నాడు కమ్యూనిస్టు పార్టీ ప్రజలను రెచ్చగొట్టి దేశంలో అరాచకాన్ని సృష్టిస్తుంది, దాని వల్ల ప్రభుత్వమంతా కూలిపోతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం తలవంచుకొంటుందని అనుకొంటే మాత్రం అది చాలా పొరపాటు ఇప్పుడే సుందరయ్యగారు చెప్పారు 16 సంవత్సరాల నుంచి దేశంలో ఏమి అభివృద్ధి సాధించలేకపోయామని, అనుకొన్నంతగా చేయలేదని ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాము మన దేశంలో ఎంతోమంది బీదవాళ్లు ఉన్నారు ఒక పూట తిండి తోనే జీవిస్తున్నవారు ఎంతోమంది ఉన్నారు ఇళ్లు లేనటువంటి వారు ఉన్నారు కనీసం ఇళ్ల స్థలాలు కూడా పొందనటువంటి జనాభా కూడా ఈ నాడు ఉన్నది ఇది యథార్థము ఇది కాదని ఎవరు అనలేము. కాని, వారందరిని అభివృద్ధికి తీసుకురావాలి కాని దానిని ఎక్కడనుంచి ధనం తీసుకురావాలి పన్నులు వేయకుండా ! మనం ఎంతో అభివృద్ధి కార్యక్రమం చేసుకొంటున్నాము. ఒకసారి మన బడ్జెటును పరిశీలించండి తెలుస్తుంది, ఇష్టం ఉన్నా లేకపోయినా, అ వారికి నేను మనవిచేస్తున్నాను 1957–58 సం॥ బడ్జెట్ చూస్తే ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత రు 56 కోట్లతో మొదలు పెట్టాము ఈనాడు 1964–65 బడ్జెట్ చూస్తే రు 137 కోట్ల రూపాయలు సుమారు ఖర్చు పెట్టుకొంటున్నాము సుందరయ్యగారు చెబుతూ ఎవరికి సౌకర్యం లేకుండా ఉందని, ఉద్యోగస్థులకు ఇచ్చామని చెప్పిన రు 5 ల, అలవెన్సుకూడ అందరికీ దొరకడం లేదని చెప్పారు అయితే ఆర్థిక శాఖామాత్యులు వారి బడ్జెట్ ఉపన్యాసంలో చెప్పారు-ప్రభుత్వ ఉద్యోగస్థులకే గాక స్థానిక సంస్థల ఉద్యోగస్థులకు కూడ వర్తింప జేయడానికి పూనుకున్నామని చెప్పారు దీనివల్ల రు 1,94 లక్షలు అదనంగా ఖర్చు అవుతుంది వారు ఒకేసారి సౌకర్యం పొందుతారని చెప్పడానికి వీల్లేదు వారికి ఇబ్బందులు చాల ఉన్నమాట నిజమే రు 5 లు పెంచి తేడా రు 1,94 లక్షలు అయితే, ఇంకా పెంచితే ఇంకా అదనంగా ఎన్ని రూపాయాలు అవుతుందో ? ఎవరి మీద పన్నులు వేస్తే ఎవరు ఊరుకుంటారు ? అనేది ఆలోచించకుండ, ప్రభుత్వానికి శిస్తులు కట్టకుండ, ఇచ్చే వారికి ఇంకా ఎక్కువ ఇవ్వండి అని చెప్పడం-ఇటువంటి మాటలు పెట్టుబడి లేకుండ చెప్పే మాటలలాగా ఉంటాయి ప్రభుత్వం మీద ఎన్నో బాధ్యతలు ఉన్నవి ఈ బడ్జెట్ చూస్తే, అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో ఉన్నవి ఇదివరకు తాలూకా కేంద్రాలలో, జిల్లా కేంద్రాలలోని ఉద్యోగస్థులకు కాంపెన్సేటరీ అలవెన్సులేదు ఈనాడు కాంపెన్సేటరీ అలవెన్సు కూడ ఇచ్చి కాస్తో కూస్తో చేస్తున్నాము సుందరయ్యగారు చెప్పిన ఉపన్యాసంలో ఒకదానికొకటివిరుద్ధంగా ఉన్నది,—రైతులకు ఆదాయం రావటంలేదు, పెరిగే శిస్తులు కట్టలేకపోతున్నారన్నారు ఇంకొకసారి కొత్తూరు సీతయ్యగుప్త గారి దుకాణంలో ధరలు చదువుతూ కందులు బస్తా ధర రూ 74 లకు పెరిగింది అన్నారు ఆ విధంగా చూచినప్పుడు ఈ ఏడు కందుల బస్తా ధర ఎంత ఉన్నది, గత సంవత్సరంలో ఆ ధర ఎంత ఉన్నది తెలుస్తుంది. రూ 20 లు, రూ. 30 ల

కందులబస్తా రూ 70 లకు పెరిగినప్పుడు మూడు నాలుగు రూపాయల శిస్తు ఎక్కువ కట్టడానికి బరువుఅని అనుకోవడంలేదు మేము కూడా రైతులమే అయితే ఎర్రజండాలు పుచ్చుకొని తిరిగేటటువంటివారం కాము మేముకూడా శిస్తు కట్టేవారమే అదనంగా పెరిగిన శిస్తుభారాన్ని మోసి శిస్తు కట్టేటటువంటి వారము సెంటు భూమి లేకుండ, ఒక్కరూపాయి కూడ శిస్తు కట్టకుండ ప్రభుత్వాన్ని వ్యతిరేకించి, ఈ ప్రభుత్వాన్ని స్థంభింపజేసేవారం కాదు అందువల్ల సుందరయ్యగారు చెప్పినది ఒకదానికొకటి విరుద్ధముగా ఉన్నది అయితే ధరలు పెరిగాయి, కంట్రోలు చేయవలసిన అవసరం ఉన్నది రైతుల సౌకర్యాలకొరకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు తీసుకొన్నది చిన్న రైతులకు ఎన్నో విధాల సహాయం చేయబడుతోంది బావి త్రవ్వి చూపిస్తే బావికి రూ 750 లు సబ్సిడీ ఉచితంగా ఇవ్వాలి రెండెకరాల పల్లం, 5 ఎకరాల మెరక ఉన్న రైతులకు రూ 200 లు వడ్డీ లేకుండ తక్కావి ఋణాలు ఇవ్వడానికి ఈ బడ్జెటులో రూ 75 లక్షలు ఏర్పాటు చేసుకొన్నాము ఇవన్నీ చిన్న రైతులకోసమే చెసుకొంటున్నాము వ్యవసాయ ఉత్పత్తిలో ఎంతో సాధిస్తున్నాము వ్యవసాయ కార్యక్రమాలకు ఎంతోడబ్బు కేటాయించుకొన్నాము ఈ సంవత్సరం వర్జీనియా పొగాకు పండించే రైతులకు కొన్ని బాధలు కలిగాయి ఆ మార్కెటును I L T D కంపెనీవారు monopoly చేయుటవల్ల ధనాన్ని స్తంభింపజేశారు గుంటూరుజిల్లాలో, ఖమ్మంజిల్లాలో, కృష్ణాజిల్లాలో వర్జీనియా పొగాకుమీద ఎక్కువ ఆధారపడిన రైతులకు ఇబ్బందులు కలిగినమాటనిజమే వారికి సహాయంకోసం ప్రభుత్వం వెంటనే చర్యలుతీసుకోవాలి ఎవరో I L T D కంపెనీవారి దయాదాక్షిణ్యాలకు మన రైతులను ఎంత కాలం వప్పజెపుతాము? ఈ సందర్భంలో ప్రభుత్వంవారే ఆలోచించి చర్యలు తీసుకోవాలి

విద్యలో గత సంవత్సరంకన్న ఈ సంవత్సరం ఒక అడుగు ముందుకు వేశాము రాబోయే ఆర్థిక సంవత్సరంనుంచి ఆడపిల్లలకు హైస్కూలు విద్య ఉచితంగా చెప్పించాలని నిర్ణయం తీసుకొన్నాము రూ 1500 సంవత్సర ఆదాయం వచ్చేవారి పిల్లలకు సగం జీతంతో సగం జీతం ఇవ్వడానికి ఏర్పాటు చేసుకొన్నాము ఉన్నత విద్య నభ్యసించేవారికి స్కాలర్‌షిప్స్ క్రింద అప్పులు ఇవ్వడానికి డబ్బు కేటాయించి, బీద విద్యార్థులకు ఎక్కువ లాభం కలుగజేసే కార్యక్రమాలు తీసుకొన్నామని మనవిచేస్తున్నాను

వైద్యశాఖలో గత సంవత్సరం 75 వేలు ప్రసూతి కేంద్రాలకు కేటాయిస్తే ఈ సంవత్సరం 3 లక్షల రూపాయలు కేటాయించబడింది, ప్రతి జిల్లాకు ఒక ప్రసూతి కేంద్రం పెట్టుకోవాలని ఏర్పాటు చేసుకొన్నాము జిల్లా హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్సు లేని వెనుకబడిన జిల్లాలున్నవి నల్లగొండ, శ్రీకాకుళం, మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాలలోవచ్చే సంవత్సరం ఒక్కొక్క జిల్లాకు రూ 4 లక్షలు చొ॥ కేటాయించుకొన్నాము నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు, బ్రహ్మాండమైనటువంటి దానికి 10 కోట్లు ఖర్చు పెట్టుకుంటున్నాము ఇంకా మధ్యతరగతి ప్రాజెక్టుసు

రాబోయే సంవత్సరం కొత్తవి 17 ప్రాజెక్ట్సు తీసుకొంటున్నాము తెలంగాణలో మెదక్ జిల్లాలో నల్లవాగు ప్రాజెక్టు ఖమ్మం జిల్లాలో లంకసాగర్ ప్రాజెక్టు వచ్చే సంవత్సరం బడ్జెటులోకి తీసుకొని ప్రారంభం చేసుకొంటున్నాము—అందుకు ప్రభుత్వాన్ని అభినందించవలసి యున్నది గత సంవత్సరం మనకు ఎన్ని ఇబ్బందులున్నా మన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి నాయకత్వములో నదీ జలాల విషయంలో ఒక దారికివచ్చి శ్రీశైలం, పోచంపాడు, సిలేరు మొదలైన ప్రాజెక్ట్సు సాధించుకొనుటకు వాటిని కూడ ఈ సంవత్సరం బడ్జెటులో డబ్బు కేటాయించుకొని చేసుకొంటున్నాము ఈ ప్లానులోని రూ 312 కోట్లలో కాకుండా మైనర్ ఇర్రిగేషన్‌కు అదనంగా రూ 7 కోట్ల ఖర్చు పెట్టుకొని, అడవి ప్రాంతాలలోఉన్న చిన్న నీటివనరుల మరమ్మతులు చేసుకొని ఆ గ్రామాలను మంచిదశకు తీసుకురావడానికి కార్యక్రమం వేసుకొన్నాము ఇవన్నీ సుందరయ్యగారి ఉపన్యాసములో చెప్పలేదు వారు ఎంతసేపు చెప్పినా మంచివి కప్పిపుచ్చి అదనపు భూమిశిస్తు సత్యాగ్రహం, బంజరు భూముల పంపకంగురించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎంత నిజాయితీగా అన్నారో గౌ॥ శాసన సభ్యులే ఆలోచించవలసినదని మనవిచేస్తున్నాను

పరిశ్రమల విషయంలో చూస్తే మన రాష్ట్రం వెనకబడి ఉన్నమాటనిజమే అయితే గత సంవత్సరం పారిశ్రామిక రంగంలో ఎంతోముందుకు వెళ్లాము సెంట్రల్ సెక్టార్‌లో ప్రాజెక్ట్సు పెట్టుకొన్నాము ఎలెక్ట్రిసిటీ కొరత వల్ల అనుకొన్నవి పెట్టుకోలేక పోయాము—కొత్తగూడెం థర్మల్ స్టేషన్, రామగుండం థర్మల్ స్టేషన్, సీలేరు, వచ్చిన తరువాత రాబోయే రెండు సంవత్సరములలో ఎంతో అభివృద్ధిని సాధించడానికి పూనుకొంటున్నాము ఎలెక్ట్రిసిటీని ఎంతో తక్కువరేటుకు ఇచ్చి పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలని వ్యవసాయానికి కావలసిన విద్యుచ్ఛక్తిని ఇచ్చి రైతులను ఎంతో ప్రోత్సహించాలని ప్రయత్నం చేస్తున్నాము మన రాష్ట్రంలోకొన్ని అటనమస్ బాడిస్ స్థాపించుకొంటున్నాము. రోడ్‌ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆంధ్ర మైనింగ్ కార్పొరేషన్ పెట్టుకొన్నాము ఈ ఆంధ్రమైనింగ్ కార్పొరేషన్ అనేదానిని గురించి మన ఆఫీసర్స్‌కు ఎంత శ్రద్ధ, ఎంత జాగ్రత్త ఉన్నదీ ఒకసారి పరిశీలించాలని కోరుతున్నాను ఈ ఆంధ్రమైనింగ్ కార్పొరేషన్‌కు ఒక ఐ సి ఎస్ ఆఫీసర్ చైర్‌మన్ ఒక ఐ ఎ ఎస్ ఆఫీసర్ మేనేజింగ్ డైరెక్టర్ ఇది స్థాపించి ఇప్పటికి మూడు సంవత్సరాలు అయినది - దానికి ఇప్పటికి నూరు సంవత్సరములు నిండినవి ఇది నిజంగా ఏ అనధికారులో, ఏ పంచాయితీబోర్డ్సు ప్రెసిడెంట్సో, కో-ఆపరేటివ్ సొసైటీస్ ప్రసిడెన్సటో చేసి ఉంటే, యీ పాటికి గవర్నమెంట్ ప్రాసిక్యూట్ చేయమని వ్రాసేవారు ఐ సి ఎస్ ఆఫీసర్స్, ఐ ఎ ఎస్ ఆఫీసర్స్ మేనేజ్ చేస్తున్నటువంటి యీ ఆంధ్రమైనింగ్ కార్పొరేషన్‌లో ఎన్ని అవకతవకలు జరిగినవో, ఎన్ని ఇరెగ్యులారిటీస్ జరిగినవో చెప్పటానికి వీలులేదు ఈ విషయం ఆ శాఖామంత్రిగారి దృష్టికి వచ్చిందో లేదో నాకు తెలియదుకాని కొన్ని ముఖ్యమైన డాక్యుమెంట్స్‌కూడ యీనాడు అక్కడ లేవు. ఇలాంటి

విషయాల్లో ప్రభుత్వం చాలా తీవ్రంగా కఠినంగా చర్యలు తీసుకోవాలి ఎవరు దీనికి బాధ్యులో వారిని ట్రిబ్యునల్ ముందుపెట్టి ఎంక్వయిరీ చేయవలెదే ఇట్లాంటి అటానమస్ బాడీస్ బాగుపడవని, దీనివల్ల మన ప్రభుత్వానికి చెడ్డపేరు కలుగుతుందని యీ సందర్భంలో నేను మన ప్రభుత్వానికి మనవి చేయకుండా ఉండలేనని నేను మనవిచేస్తున్నాను మొన్న ఆర్థిక శాఖామాత్యులు పరిశ్రమల గురించి చెబుతూ, కొత్తగూడెం, వైజాగ్ ఫర్టిలైజర్స్ ఫ్యాక్టరీస్ గురించి చెప్పారు ఇది చాలా విచారకరమైన విషయము ఎంతోమంది లైసెన్సులు తీసుకొంటున్నారు లైసెన్సులు తీసుకొన్నవారు పరిశ్రమలు స్థాపించుటలేదు మన రాష్ట్ర ప్రభుత్వం మెదలకుండా గోళ్ళుగిల్లుకొంటూ కూర్చుంటె లాభంలేదు కొత్తగూడెం ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ—మన ప్లాన్ ప్రకారం స్థాపించబడి ఉంటే, యీపాటికి అది ప్రొడక్షన్ కే రావాలి కాని ఇప్పటికి అక్కడ లాండ్ ఎక్విజిషన్ కూడ జరగలేదు ఇంతవరకు ఒక్కరాయి తీసి అక్కడ పెట్టలేదు ఇది ఎప్పుడు స్థాపిస్తారు? ఎంతకాలానికి ప్రొడక్షన్ కు వస్తుంది? నాలుగవ ప్లాన్ లో కాదు దా, కనీసం ఐదవ ప్లాన్ కైనా అది ఎరువులు సప్లయి చేస్తుందా? అనే అనుమానం కలుగుతున్నది ఈ విషయంలో మనం మందకొడిగా ఉన్నామని చెప్పకతప్పదు ఇప్పటికైనా, లైసెన్సులు పుచ్చుకొన్నవారు సక్రమంగా వెంటనే అవి స్థాపించకపోతే, అవసరమైతే వాటిని కేన్సిల్ చేసి, కొత్తవారికి ఇచ్చి యీ కార్యక్రమాన్ని చేసుకోవటానికి పూనుకోవాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను

విద్యావిషయంలో మనం యీ సంవత్సరం ఎక్కువగా ఖర్చుపెట్టుకొంటున్నాము కాని దీనిలో ఒకమాట చెప్పకతప్పదు మనం ఎంపల్సరీ ప్రైమరీ ఎడ్యుకేషన్ కోసం ఎంతో ఖర్చుపెడుతున్నాము మూడవ పంచవర్ష ప్రణాళిక గురించి యీ సంవత్సరం ఇచ్చిన పుస్తకంలో చూస్తే సెకండరీ ఎడ్యుకేషన్ కోసం ఒక రూపాయికూడ అదనంగా ఖర్చుపెట్టటానికి ఇందులో పెట్టినట్లు కనుపిస్తున్నది కొత్తగా ఒక మిడిల్ స్కూలుగాని, కొత్తగా ఒక హైస్కూలుకాని స్థాపించుకోటానికి వీలులేదు ఎవరైనా వ్యక్తులుగాని, స్థానిక సంస్థలుగాని స్థాపించుకోవాలంటే, వారి స్వంత బాధ్యతమీద స్థాపించుకోవాలని నిర్ణయించటం జరిగింది ప్రభుత్వం ఇంతగట్టిగా ఒకేసారి సీల్ చేసి, నిర్ణయం తీసుకోవటం మంచిదికాదు మనం రైతులదగ్గర పన్నులు వేసి డబ్బు తీసుకొంటున్నాను రైతులు యీనాడు దేశ అవసరంకోసం కొంత భారాన్ని మోస్తున్నమాట నిజం వారు సంతోషంగానే మోస్తున్నారు వారికి కావలసిన అవసరాల విషయంలోకూడ మనం కాస్త కనిపెట్టాలి కనీసం 25 మైళ్ళకుకూడ విద్యా సౌకర్యాలులేని ప్రాంతాల్లో—అడవి ప్రాంతంల్లో—వారి పిల్లలు చదువుకోటానికి మాధ్యమిక పాఠశాలలు, హైస్కూల్సు పెట్టుకోటానికి యీ బడ్జెట్ లో ప్రొవిజన్ లేదు వెంటనే అందుకు యీ బడ్జెట్ లో ప్రొవిజన్ పెట్టుకోవాలి అంతేగాని, ఒకేచోట—ఫుల్ స్టాప్ పెట్టి ఆపితేమాత్రం మనం పెద్ద ఘోరం చేసినవారం అవుతామని నేను మనవి చేస్తున్నాను. ఆర్థిక మంత్రిగారు

తమ బడ్జెట్ స్పీచ్‌లో ఆర్ టి సి విషయంలో చాలా చెప్పారు అయితే ఆర్ టి సి లో ఎంత లాభం వస్తున్నదో అది మాత్రం చెప్పలేదు ఎన్నో సౌకర్యాలు కలుగజేస్తున్నామని చెప్పారు బస్సులు 1600 నుండి 1800 దాకా పెరిగాయని అన్నారు అందులో వచ్చే నష్టం కూడా అలాగే పెరిగిందేమో నాకు అర్థం కాలేదు ఆ లెక్కమాత్రం దీనిలో లేదు మన తప్పులు కూడ మనం ఆత్మపరిశీలన చేసుకోవాలి ఈ అటానమస్ బాడీస్ అన్నీ సక్రమంగా బాగా పనిచేస్తున్నాయని అనుకొంటే పొరపాటు ఈ అటానమస్ బాడీస్ పై మన గవర్నమెంట్‌కు మరి అసెంబ్లీకి అవసరమైన కంట్రోలు లేకపోతే అవి సక్రమంగా నడవటంలేదని అభిప్రాయపడేవారిలో నేను ఒకడిని ఈ మధ్య మైనింగ్ కార్పొరేషన్ చైర్‌మన్‌గారు "ఎస్టిమేట్స్ కమిటీ ఏమిటీ? అటానమస్ బాడీస్ మేము మాకు ఉన్నటువంటి అధికారాలు ప్రశ్నించటానికి మీరు ఎవరు?" అని అడిగితే, వారికి నేను చెప్పాను—మీరు సక్రమంగా దీనిని నడపటంలేదు, దుర్వినియోగం చేస్తున్నారని మేము భావిస్తే, అవసరమైతే మీ సంస్థను రద్దుచేసి తిరిగి దీనిని ప్రభుత్వంక్రిందనే ఉంచటానికి అనధికార బిల్లు తేవటానికి కూడ వెనుకాడమని వారితో మనవిచేశాను ప్రయివేటువాడి మాదిరిగా పబ్లిక్ సెక్టార్‌లో మంచి చేయడంలేదని పబ్లిక్ సెక్టార్‌లో దండుగ ఎక్కువ అవుతోందని విమర్శ వస్తున్న యీ తరుణంలో పబ్లిక్ సెక్టార్‌లో ఉన్న సంస్థలు అట్లా దుర్వినియోగం చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావటం మంచిది కాదని నేను చెబుతున్నాను గత సంవత్సరం బడ్జెట్‌తో పోల్చిచూస్తే, ఈ సంవత్సరం బడ్జెట్‌లో స్థానిక సంస్థలకు ఇంకా ఎక్కువ సహాయం ఇవ్వటం జరిగింది దీనివల్ల గ్రామీణప్రాంతాలను మనం కొంత బాగుచేసుకోవటానికి అవకాశం ఉన్నది జిల్లాపరిషత్‌లు, పంచాయితీసమితులు పంచాయితీబోర్డులకు గత సంవత్సరంలో ఇచ్చినదానికన్నా యీ సంవత్సరం అధికంగా ఇవ్వటానికి మనం బడ్జెట్‌లో పెట్టుకొన్నాము అవసరమైతే, ఇంకా ఎక్కువగా కార్యక్రమాలు చేసుకోవటానికి మనం వీలుకలుగజేసుకోవాలి ఇట్లాంటి ఇబ్బందులు ఉన్నప్పటికి మన రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు ఇంత ధనాన్ని ఇచ్చి మనగ్రామాలను బాగుచేసుకోవటానికి చేస్తున్న ప్రయత్నాన్ని మనం గ్రామాదులలోని ప్రజలముందుకువెళ్ళి చెప్పాలి ఆవిధంగా చెప్పినపుడు వారు తప్పకుండా దీనిని అంగీకరిస్తారనే విశ్వాసం నాకు ఉంది ఈ సత్యాగ్రహం విషయంలో మేము గ్రామాలకువెళ్ళి అడిగినపుడు వారే అన్నారు "ఏమిటీ, ప్రభుత్వం ఎప్పుడో 30, 40 సంవత్సరాలక్రిందట వేసిన పన్నును ఇవాళ కాస్త పెంచితే ఇంత గోల చేస్తున్నారు, మాకు పంటలకు ధరలు వస్తున్నాయి, మా గ్రామంలో 10 వేల రూపాయలు గవర్నమెంట్‌కు శిస్తు వస్తే యీ గ్రామంలో 50 వేల రూపాయలు రోడ్లకొరకు ప్రభుత్వం ఖర్చుపెడుతున్నది, పాఠశాలలకోసం ఖర్చుపెడుతున్నది నిజంగా యీ బరువు మనం మోయకపోతే ఎవరు మోస్తారనేది" ఈనాడు గ్రామాలలో చదువు రానటువంటి రైతాంగం కూడ గ్రహించి ప్రభుత్వానికి ఎంతో సహకారంగా ఉండి యీ కార్యక్రమాలు చేస్తుంటే అది నిజంగా హర్షింపతగిన విషయము, మనం రైతులదగ్గరనుండి తీసుకువస్తున్న ధనం దుర్వినియోగం చేయటంలేదు; ఒక రూపాయి కూడా

దుబారాకాకుండా మొత్తం యీ ధనాన్ని తిరిగి ప్రజాక్షేమంకోసం, రాష్ట్రం యొక్క క్షేమంకోసం, గ్రామాలయొక్క బాగుకోసం మనం ఖర్చుపెడుతున్నా మన్న విశ్వాసాన్ని మనం కలుగజేయవలసిన బాధ్యత ఎంతైనా మనపై ఉన్నదని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను సత్యాగ్రహం గురించి ఇందాక మనవిచేశాను ఈ సత్యాగ్రహం ఇప్పుడు ఎందుకు ప్రారంభమైంది? అసెంబ్లీలో శాసనం చేసుకొంటే, ఆ శాసనాన్ని ధిక్కరించటానికి సత్యాగ్రహం ఒక్కటేనా మార్గం? ఈ ప్రజాస్వామ్యం ఎందుకు? మనం ఐదు సంవత్సరములకు ఒకసారి ఎలక్షన్సుకు ఎందుకు వెళ్లి పోటీ చేస్తున్నాము? ఈ విషయాలు ఒకసారి తిరిగి సత్యాగ్రహం చేస్తున్నవారు, దానికి నాయకత్వం వహిస్తున్నటువంటివారు వారి మనస్సును వారు ప్రశ్నించుకోవాలని నేను మనవిచేస్తున్నాను ఆంధ్రప్రజానీకంగాని, కాంగ్రెస్ సంస్థగాని, యీ ప్రభుత్వంకాని యీ సత్యాగ్రహంచూసి పారిపోయేటటువంటిది కాదు అది జరిగిననాడు నిజంగా అది ప్రజాస్వామ్యానికి ఆఖరురోజు అని కూడ నేను మనవిచేస్తున్నాను ఈ అభివృద్ధి కార్యక్రమాలలో మనం ప్రజలకు నచ్చచెప్పి మనం ఖర్చు పెడుతున్న డబ్బును సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం యీ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవటానికి మనం ఇంకా ఎక్కువగా పనిచేయాలి ప్రతిపక్షాలు కూడ యీ యదార్థాన్ని గ్రహించాలి ఉన్న యదార్థాన్ని గ్రహించకుండా, నిద్ర పోతున్నట్లు నటించినవారిని నిద్ర లేపటం కష్టం అసలు నిద్రపోయిన వారిని లేపవచ్చు లేదా, నిద్రపోని వారిని లేపవచ్చు కాని నిద్రపోతున్నట్లు నటించేవాడి చెవిలో శంఖం తీసుకువచ్చి ఊదినా వినపడదు మేమంతా రైతు కుటుంబాలనుండి వచ్చినవారమే మేము యీ ఉపన్యాసాలు చెప్పేవారికన్నా ఎక్కువ శిస్తు కట్టేవారమే మాకు కూడ రైతుల యొక్క కష్టసుఖాలు తెలుసు మేము వారికి జవాబు చెప్పుకోవలసిన అవసరం ఉంది ఈ ప్రభుత్వం అట్లాంటి సత్యాగ్రహాలకు భయపడదని, దానిని ఎదిరించి తీరుతుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ సి బాలిరెడ్డి — అధ్యక్షా, మంత్రులు కొత్తగా రాబోతున్నారని చెబుతున్నారు ఇంతకుముందు మేము చెప్పినవి వారు డైరీలు పాతవాటిలో వ్రాసుకొని ఉంటారు తిరిగి వారికి రేపు మళ్లా కొత్తగా మేము విన్నవించుకోవలసి వస్తుంది అనుకొంటాను మనం గత సంవత్సరం కంటె యీ సంవత్సరం బడ్జెట్ చూసినపుడు—ఆదాయం 138 కోట్లకు వచ్చాము దీనిని బట్టి మన బడ్జెట్ చాలా అభివృద్ధి చెందిందని అనుకోవాలి చాలావాటికి డబ్బు కేటాయించారు మా రాయలసీమకు కావలసిన విషయాలలో—వారి బడ్జెట్ స్పీచ్‌లో మంత్రిగారు మేలురకం విత్తనాలు గురించి చెప్పినారు ఈ మేలురకం విత్తనాలు గురించి మా సమితులలో వ్రాస్తూ ఉంటారు సమితివారు తాము 50 ఎకరాలు పంచినామని చెబితే మేనేజర్ వంద ఎకరాలు పంచామని వ్రాస్తారు ఆ విధంగానే లెఖ్ఖల గారడీ చేశారని అనుకొంటున్నాను 100 కి 70 ఎకరాలలో మేలురకం విత్తనాలు వేశామని చెప్పారు బహుశా సమితులనుండి వచ్చిన లెఖ్ఖలను ఆధారం చేసుకొనే యీ లెఖ్ఖ చెప్పారని నేను అనుకొంటున్నాను.

ఇది వాస్తవం కాదని చెప్పటానికి నేను వెనుదీయటం లేదు మేలురకం విత్తనాలు గురించి మేము చాలా రోజులనుండి అడుగుతున్నాము అయితే కొన్ని పత్తిగింజలు, జొన్నలు సప్లయి చేస్తున్నారు అయితే వారు చెప్పినట్లు 70 పర్సెంట్ కాదు, 5 పర్సెంట్ కూడ ఇచ్చింది లేదని చెబుతున్నాను ఈ విత్తనాలు గురించి ఒక ఉదాహరణ చెబుతాను సి ఎల్ ఎస్ కాటన్ కొత్తగా వచ్చిందని చెబుతున్నారు 70 పర్సెంట్ కాదండి, ఒక్క పర్సెంట్ అయినా ఎక్కడైనా ఇచ్చారేమో చెప్పండి కొన్ని చోట్ల ఎక్కడో ఆదోనిలాంటి చోట్ల మాత్రం ప్రయత్నం చేస్తామని చెబుతున్నారు ప్రభుత్వం ఊరికే లెక్కలు చెప్పకుండా

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —సమావేశం రేపు సాయంత్రం 3 గంటల వరకు వాయిదా వేయడమైంది

1 30 P M

The House then adjourned till Three of the clock on Thursday, the 27th February, 1964